

పోలీసులు సివిల్ పంచాయితీ చేస్తే చర్యలు తప్పవు: డీజీపీ శివధర్ రెడ్డి


AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక




త్వరలో క్లీన్‌చిట్‌తో బయటికి వస్తాం: కోట వినుత


సంపుటి : 03 సంచిక : 242 ఛీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, మంగళవారం 14-10-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


## రేషన్ బియ్యాన్ని స్పాట్‌లోనే పరీక్షించే మొబైల్ కిట్లు



❖రేషన్ బియ్యం అక్రమ రవాణా అడ్డుకట్టకు పౌర సరఫరాల శాఖ సరికొత్త విధానం ప్రవేశ పెట్టినట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.

❖స్పాట్‌లోనే బియ్యాన్ని పరీక్షించేందుకు అందుబాటులోకి మొబైల్ కిట్లు తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు.

విశాఖపట్నం: రేషన్ బియ్యం అక్రమ రవాణా అడ్డుకట్టకు పౌర సరఫరాల శాఖ సరికొత్త విధానం ప్రవేశ పెట్టినట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. స్పాట్‌లోనే బియ్యాన్ని పరీక్షించేందుకు అందుబాటులోకి మొబైల్ కిట్లు మిగతా 2లో

30 ఏళ్ల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశాలు

ట్రాఫిక్ సమస్యలు రాకుండా చూడాలని సూచన

మేం ప్యాలెస్‌లు కట్టడానికి విశాఖ రాలేదు... మా లక్ష్యం అదే: మంత్రి నారా లోకేశ్

విశాఖను ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్న లోకేశ్

రాష్ట్రానికి రానున్న 10 లక్షల కోట్ల పెట్టుబడుల్లో 50 శాతం విశాఖ రీజియన్‌కే

వచ్చే ఐదేళ్లలో నగరంలో 5 లక్షల ఐటీ ఉద్యోగాల కల్పన

నవంబర్‌లో టీసీఎస్, కాగ్నిజెంట్ కార్యకలాపాల ప్రారంభం

టీసీఎస్‌కు 99 పైసలకే భూమి కేటాయింపులో తప్పేంటి అని సూటి ప్రశ్న

నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖలో సీఐఐ భాగస్వామ్య సదస్సు

### విశాఖకు పెద్దఎత్తున కంపెనీలు వస్తున్నాయి... నగరం

# రూపురేఖలు మార్చాలి

**5 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యం**


**విశాఖ రీజియన్‌కు భారీగా పెట్టుబడులు రాబోతున్నాయి**

**ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధిపై మంత్రి నారా లోకేశ్ ప్రత్యేక సమీక్ష**

**ఐటీ పార్కుల కోసం అనువైన భూములను గుర్తించాలి**

రానున్న రోజుల్లో విశాఖపట్నం రీజియన్ భారీ ఎత్తున పెట్టుబడులకు కేంద్రంగా మారనుందని, ఈ అవకాశాన్ని అందిపుచ్చుకునేందుకు మిగతా 2లో

విశాఖ అభివృద్ధి విషయంలో కూటమి ప్రభుత్వం అత్యంత వేగంగా అడుగులు వేస్తోందని లోకేశ్ తెలిపారు. ఇప్పటికే నగరంలో సిఫీ ఆధ్వర్యంలో డేటా సెంటర్‌కు శంకుస్థాపన చేశామని గుర్తుచేశారు.



## విజయవాడ ఏసీబీ కోర్టులో మిథున్ రెడ్డి పిటిషన్.. విచారణ వాయిదా



▶▶లిక్కర్ కేసులో ఎంపీ మిథున్ రెడ్డి బెయిల్‌పై జైలు నుంచి విడుదల అయిన విషయం తెలిసిందే.

▶▶అయితే ఆయన న్యూయార్క్ వెళ్లే ప్రయత్నంలో ఉన్నారు.

లిక్కర్ కేసులో ఎంపీ మిథున్ రెడ్డి బెయిల్‌పై జైలు నుంచి విడుదల అయిన విషయం తెలిసిందే. అయితే ఆయన న్యూయార్క్ వెళ్లే ప్రయత్నంలో ఉన్నారు.ఈ మేరకు కోర్టు మిగతా 2లో

## యుద్ధం ముగిసింది: ట్రంప్ ప్రకటన

రెండేళ్లుగా సాగుతున్న ఇజ్రాయెల్-హమాస్ యుద్ధానికి ముగింపు

అమెరికా మధ్యవర్తిత్వంతో అమల్లోకి వచ్చిన కాల్పుల విరమణ ఒప్పందం

బందీలు, ఖైదీల మార్పిడి ప్రక్రియ ప్రారంభం



గత రెండేళ్లుగా భీకరంగా కొనసాగుతున్న ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం ముగిసిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. ఆయన మధ్యవర్తిత్వంతో కుదిరిన చారిత్రక ఒప్పందం మేరకు ఇరుపక్షాల మధ్య కాల్పుల విరమణ అమల్లోకి వచ్చింది. ఇందులో భాగంగా మిగతా 2లో

## శాంతియుత పరిష్కారం కావాలి

పాక్ నుంచి చొరబాట్లను సహించబోం

అఫ్గాన్ విదేశాంగ మంత్రి ముత్తాఖీ వ్యాఖ్య



న్యూఢిల్లీ: పాకిస్తాన్‌తో సరిహద్దుల వెంట కొనసాగుతున్న ఉద్రిక్తత సమసిపోయేందుకు శాంతియుత పరిష్కారం కోసం ఎదురుచూస్తున్నట్లు అఫ్గానిస్తాన్ విదేశాంగ మంత్రి ఆమిర్‌ఖాన్ ముత్తాఖీ వ్యాఖ్యానించారు. పోరు సద్దుమణిగేందుకు శాంతియుత మార్గాలను అన్వేషిస్తామని, మిగతా 2లో

## నేను ఎవరి మీద ఫిర్యాదు చేయలేదు



❋సమక్క - సారలమ్మ ఆలయ అభివృద్ధిపై క్లారిటీ ఇచ్చిన మంత్రి సీతక్క

❋పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ను కలిసి మీడియాలో వచ్చిన వార్తలు చూపానని వెల్లడి

❋ఆలయ అభివృద్ధి అందరి బాధ్యత అన్న మంత్రి సీతక్క

మేడారం సమ్మక్క-సారలమ్మ ఆలయ అభివృద్ధి పనులకు సంబంధించి వస్తున్న వార్తలపై రాష్ట్ర మంత్రి సీతక్క స్పందించారు. టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌కు తాను ఎవరిపైనా మిగతా 2లో

సీనియర్ నాయకుడు, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కొండా లక్ష్మారెడ్డి మృతిపట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతాపం తెలిపారు.

ప్రజాసేవలో వారిది సుదీర్ఘ ప్రస్థానమని స్మరించుకున్నారు.

జర్నలిజంపై ఆసక్తితో ఎన్ఎస్ఎస్ వార్తా సంస్థను స్థాపించిన లక్ష్మారెడ్డి..

హైదరాబాద్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడిగా కూడా సేవలందించిన విషయాన్ని గుర్తుచేశారు.

కొండా లక్ష్మారెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులు, అభిమానులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

గతకొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న లక్ష్మారెడ్డి హైదరాబాద్ అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తెల్లవారుజామున ఉదయం 5.30 గంటల సమయంలో తుదిశ్వాస విడిచారు.

నగరంలోని మహా ప్రస్థానంలో మధ్యాహ్నం 3 గంటలకు ఆయన అంత్యక్రియలు జరగనున్నాయని కుటుంబసభ్యులు తెలిపారు.

సంక్షేమ విభాగాల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం ముగిసింది.

### ప్రజాసేవలో లక్ష్మారెడ్డిది

# సుదీర్ఘ ప్రస్థానం

**ఎస్సారెస్పీ స్టేజ్-2కు ఆర్డీఆర్ పేరు**

**నల్లగొండ జిల్లాకు గోదావరి జలాలు తెచ్చిన ఘనత ఆయనదే**

**రాంరెడ్డి దామోదర్‌రెడ్డి కుటుంబానికి అండగా గాంధీ కుటుంబం**

**ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్ పరిధిలోకి తీసుకురావాలి**



విద్యార్థులకు అందించే భోజనం క్వాలిటీ చెక్‌కు టెక్నాలజీని ఉపయోగించుకోవాలని.. విద్యార్థులకు సరైన పోషకాలతో కూడిన పౌష్టిక ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.హాస్టళ్లలో విద్యార్థులకు అందించే దుస్తులు, పుస్తకాలు వారికి చేరుతున్నాయో లేదో ధ్రువీకరించాలని తెలిపారు.

సీనియర్ నాయకుడు, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కొండా లక్ష్మారెడ్డి మృతిపట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతాపం తెలిపారు. ప్రజాసేవలో వారిది సుదీర్ఘ ప్రస్థానమని స్మరించుకున్నారు. మిగతా 2లో

### జూబ్లీహిల్స్ బీజేపీ


## అభ్యర్థి ప్రకటన అప్పుడే...

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సుపరిపాలన, వికసిత్ భారత్ లక్ష్యంగా చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఆకర్షితులై పలువురు బీజేపీలో చేరారని రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు తెలిపారు. బీజేపీలో అనేక మంది మేధావులు, విద్యావంతులు చేరడానికి ఆసక్తి చూపుతున్నారని అన్నారు పార్లమెంటరీ బోర్డు నుంచి ఆమోదం వచ్చిన తర్వాత అధికారికంగా ప్రకటిస్తామని చెప్పారు.



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సుపరిపాలన, వికసిత్ భారత్ లక్ష్యంగా చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఆకర్షితులై పలువురు బీజేపీలో చేరారని రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు తెలిపారు.వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా రాంచందర్ రావు మాట్లాడుతూ... బీజేపీలో అనేక మంది మేధావులు, విద్యావంతులు చేరడానికి ఆసక్తి చూపుతున్నారని అన్నారు. మిగతా 2లో

## 'ఆర్ఎస్ఎస్ సభ్యుల లైంగిక వేధింపుల వల్లే యువకుడి ఆత్మహత్య'



⌘చనిపోయే ముందు సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టి ఆవేదన వ్యక్తం చేసిన బాధితుడు

⌘దేశవ్యాప్తంగా ఉన్న శిబిరాల్లో ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని యువకుడి ఆరోపణ

⌘ఆర్ఎస్ఎస్ శిబిరాలపై సమగ్ర దర్యాప్తు జరపాలని ప్రియాంక గాంధీ డిమాండ్

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆరెస్సెస్) శిబిరాల్లో లైంగిక దాడులు మిగతా 2లో

### కొల్లు కాదు.. సొల్లు రవీంద్ర..

## టీడీపీ కార్యకర్తలే నిన్ను తంతారు'

**టచ్ ఫోన్ లేని వారి పరిస్థితి ఏంటి?**

మంత్రి కొల్లు రవీంద్రపై మాజీ మంత్రి పేర్ని నాని సెటైరికల్ కామెంట్స్ చేశారు.

మంత్రి రవీంద్ర ఇంటి పేరు కొల్లు కాకుండా సొల్లు అని పెట్టుకోవాలని ఎద్దేవా చేశారు.



మంత్రి కొల్లు రవీంద్రపై మాజీ మంత్రి పేర్ని నాని సెటైరికల్ కామెంట్స్ చేశారు. మిగతా 2లో

### మద్యం పాలసీపై

## మాట్లాడే అర్హత జగన్ కు లేదు

**నకిలీ, కల్తీ మద్యానికి పూర్తిగా అడ్డుకట్ట**

గత ప్రభుత్వ హయాంలో డిస్టిలరీలన్నీ జగన్ గుప్పిట్లోనే ఉన్నాయన్న నిమ్మల

జంగారెడ్డిగూడెంలో కల్తీ మద్యంతో 27 మంది మృతిని ప్రస్తావించిన మంత్రి

నకిలీ మద్యం తయారీదారులను అరెస్ట్ చేసింది తామేనని వ్యాఖ్య



రాష్ట్రంలో మద్యం విధానంపై మాట్లాడే నైతిక అర్హత వైసీపీ అధినేత జగన్ కు ఉందా? మిగతా 2లో

అఖండ భూమి

మంగళవారం 14-10-2025

# యుద్ధం ముగిసింది: ట్రంప్ ప్రకటన

అత్యంత కీలకమైన బందీలు, ఖైదీల మార్పిడి ప్రక్రియ ఈ రోజు ప్రారంభం కావడంతో ఇజ్రాయెల్, గాజా స్ట్రిప్, వెస్ట్ బ్యాంక్ ప్రాంతాల్లో ఉత్కంఠ వాతావరణం నెలకొంది. సరిగ్గా రెండేళ్ల క్రితం, 2023 అక్టోబర్ 7న హమాస్ జరిపిన దాడిలో 1,200 మంది ఇజ్రాయెల్ పౌరులు మరణించడంతో ఈ యుద్ధం మొదలైన విషయం తెలిసిందే. ఈ ఒప్పందంపై డొనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ... "యుద్ధం ముగిసింది. ఇది చాలా ప్రత్యేకమైన సమయం. అందరూ ఒకేసారి సంబరాలు చేసుకుంటున్నారు. ఈ ఒప్పందంలో భాగమైనందుకు గర్వంగా ఉంది. యూదులు, ముస్లింలు, అరబ్బులు అనే తేడా లేకుండా అందరూ సంతోషంగా ఉన్నారు. అందరూ ఏకతాటిపైకి రావడం ఇదే తొలిసారి" అని అన్నారు. కాల్పుల విరమణ వేడుకల్లో పాల్గొనేందుకు ఆయన ఇజ్రాయెల్ కు బయలుదేరారు. ఇజ్రాయెల్ పర్యటన తర్వాత ఈజిప్టుకు వెళ్లి ఇతర శక్తిమంతమైన దేశాల నేతలతో సమావేశమవుతానని ట్రంప్ తెలిపారు. ఇరుపక్షాలు పోరాడి అలసిపోయాయని, ఈ కాల్పుల విరమణ ఒప్పందం కచ్చితంగా నిలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మరోవైపు, హమాస్ చెరలో ఉన్న బందీలను స్వదేశానికి తీసుకువచ్చేందుకు ఇజ్రాయెల్ సైన్యం (ఐడీఎఫ్) 'ఆపరేషన్ రిటర్నింగ్ హోమ్' పేరుతో ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ సందర్భంగా ఐడీఎఫ్ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ ఇయల్ జమీర్ మాట్లాడుతూ, "గత రెండేళ్లుగా మేం ప్రయోగించిన సైనిక ఒత్తిడి, దౌత్యపరమైన చర్యలు హమాస్‌పై విజయానికి నిదర్శనం.

# శాంతియుత పరిష్కారం కావాలి

అది సాధ్యంకాకుంటే ఇతర 'మార్గాలను' వెతుకుతామని ఆయన అన్నారు. భారత పర్యటనలో ఉన్న ముత్తాఖీ ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. " ఐఎస్ఐఎస్ ఉగ్రవాదుల వంటి విదేశీ శక్తుల చొరబాట్లను అడ్డుకునేందుకు అఫ్గానిస్తాన్ ఐక్యంగా పోరాడుతుంది. అఫ్గాన్ సార్వభౌమత్వానికి భంగపరిచే ఎలాంటి చర్యలను మేం సహించబోం. చర్చలు, పరస్పర అవగాహన ద్వారా సమస్యల పరిష్కారానికే మా ఇస్లామిక్ ఎమిరేట్స్ ఆఫ్ అఫ్గానిస్తాన్ ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోంది. ఎలాంటి ఉద్రిక్తతలకు తావివ్వకూడదనేదే మా విదేశాంగ విధానం. అది కుదరనప్పుడు మేం వేరే దారులను వెదికి అనుకున్నది సాధిస్తాం. అయినా మాకు పాక్ ప్రభుత్వం, ప్రజలతో ఎలాంటి విబేధాలు లేవు. అక్కడ తిష్టవేసిన కొన్ని శక్తులే(ఐఎస్ఐఎస్ ఉగ్రవాదులు) అసలు సమస్య. అఫ్గాన్‌లో అంతర్గతంగా విబేధాలు ఉండి ఉండొచ్చు. కానీ బయటిశక్తుల నుంచి పెను ప్రమాదం పొంచి ఉంటే తాలిబాన్ ప్రభుత్వ, పౌరులు, మతాధికారులు అంతా ఏకమై శత్రువును తుదముట్టిస్తారు " అని ఆయన అన్నారు.

# నేను ఎవరి మీద ఫిర్యాదు చేయలేదు

ఫిర్యాదు చేయలేదని ఆమె స్పష్టం చేశారు. సమ్మక్క-సారలమ్మ ఆలయ అభివృద్ధి విషయంలో ఇద్దరు మంత్రుల మధ్య విభేదాలు ఉన్నాయన్న మీడియా కథనాలపై మంత్రి వివరణ ఇచ్చారు. ఈ మేరకు ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. మీడియాలో వచ్చిన వార్తలను పీసీసీ అధ్యక్షుడి దృష్టికి తీసుకువెళ్లి వీలైనంత త్వరగా ఆ వివాదానికి స్వస్తి పలకాలని కోరానే తప్ప తాను ఎవరిపైనా ఫిర్యాదు చేయలేదని పేర్కొన్నారు. ఆదివాసీ వీరవనితలు సమ్మక్క-సారలమ్మ ఆలయ అభివృద్ధి పనుల విషయంలో ఎలాంటి వివాదం లేదా అపార్థం ఉండకూడదనే ఉద్దేశంతో స్థానిక ఎమ్మెల్యేగా, మంత్రిగా తన బాధ్యత మేరకు మీడియాలో వచ్చిన వార్తలను పీసీసీ అధ్యక్షుడి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని ఆమె తెలిపారు. మేడారం ఆలయ అభివృద్ధి పనులు అత్యంత ప్రాధాన్యమైనవని మంత్రి సీతక్క అన్నారు. పనులు సమన్వయంతో, ప్రణాళికాబద్ధంగా, నిర్ణీత గడువులో పూర్తి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆమె స్పష్టం చేశారు. అపార్థాలు తొలగిపోయి అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా సాగాలని ఆకాంక్షించారు. మేడారం ఆలయ అభివృద్ధి మన అందరి బాధ్యత అని ఆమె పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని విభాగాల సమన్వయంతో ఆలయ అభివృద్ధి పనులను సజావుగా కొనసాగిస్తున్నదని మంత్రి వెల్లడించారు.

## 'ఆర్ఎస్ఎస్ సభ్యుల లైంగిక వేధింపుల వల్లే యువకుడి ఆత్మహత్య'

జరుగుతున్నాయంటూ వచ్చిన ఆరోపణలు దేశవ్యాప్తంగా కలకలం రేపుతున్నాయి. కేరళకు చెందిన ఓ యువకుడు ఆత్మహత్య చేసుకుంటూ చేసిన ఆరోపణల నేపథ్యంలో కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ తీవ్రంగా స్పందించారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరపాలని ఆమె డిమాండ్ చేశారు. కేరళకు చెందిన ఆనందు అజి అనే ఐటీ నిపుణుడు ఇటీవల ఆత్మహత్య చేసుకున్నాడు. చనిపోవడానికి ముందు ఆయన సోషల్ మీడియాలో పెట్టిన ఒక పోస్ట్ ఇప్పుడు వివాదానికి కేంద్ర బిందువుగా మారింది. పలువురు ఆరెస్సెస్ సభ్యులు తనపై పదేపదే లైంగిక దాడికి పాల్పడ్డారని, వారి వేధింపుల వల్లే తాను మానసికంగా తీవ్రంగా కుంగిపోయానని ఆనందు ఆ పోస్టులో ఆరోపించాడు. తాను ఒక్కడినే బాధితుడిని కాదని, దేశవ్యాప్తంగా ఉన్న ఆరెస్సెస్ శిబిరాల్లో ఇలాంటి ఘటనలు సర్వసాధారణంగా జరుగుతున్నాయని హెచ్చరించాడు. ఈ ఘటనపై ప్రియాంక గాంధీ వాద్రా సోషల్ మీడియా వేదికగా స్పందించారు. "ఆనందు అజి తన ఆత్మహత్య సందేశంలో ఆరెస్సెస్ సభ్యులు తనపై పదేపదే లైంగిక దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. ఆర్ఎస్ఎస్ శిబిరాల్లో విచ్చలవిడిగా లైంగిక దాడులు జరుగుతున్నాయని, ఇది నిజమైతే చాలా భయంకరమని" ఆమె పేర్కొన్నారు.

## రేషన్ బియ్యాన్ని స్పాట్‌లోనే పరీక్షించే మొబైల్ కిట్లు

తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. 700 మొబైల్ కిట్లు అందుబాటులో ఉంచామని చెప్పారు. మొబైల్ కిట్ పరీక్షలో బియ్యం ఎరుపు రంగులోకి మారితే అవి రేషన్ బియ్యంగా నిర్ధారించవచ్చని స్పష్టం చేశారు. గతంలో పట్టుకున్న బియ్యాన్ని ల్యాబ్‌కు పంపించి పరీక్షలు చేయించాల్సి వచ్చేదని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం అందుబాటులోకి వచ్చిన మొబైల్ కిట్స్ ద్వారా బియ్యాన్ని త్వరితగతిన పరిక్షించవచ్చని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. గత వైసీపీ ప్రభుత్వం పౌర సరఫరాల శాఖను అవినీతిలోకి నెట్టేసిందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత పౌర సరఫరాల శాఖలో మార్పులు తీసుకువచ్చామని పేర్కొన్నారు. పేదల బియ్యం పక్కదారి పట్టకుండా చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని చెప్పారు. విశాఖలో మూడు చెక్ పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చెక్ పోస్టులలో 33 మంది సిబ్బంది మూడు సిఫ్టులలో 24 గంటలు పనిచేస్తారని వివరించారు.

# విజయవాడ ఏసీబీ కోర్టులో మిథున్ రెడ్డి పిటిషన్.. విచారణ వాయిదా

అనుమతి కోసం పిటిషన్ దాఖలు చేశారు. తాను న్యూయార్క్ వెళ్లాలని.. ఇందుకోసం అనుమంతించాలని విజయవాడ ఏసీబీ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. న్యూయార్క్‌లో జరగబోయే యునైటెడ్ జనరల్ అసెంబ్లీ సమావేశాలకు తాను పీఎంవో నుంచి ఎంపికయ్యాయనని, ఈ నెల 27 నుంచి 31వ తేదీ వరకు అక్కడికి వెళ్లేందుకు అనుమతివ్వాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై తాజాగా విచారణ జరిగింది. సిట్, మిథున్ రెడ్డి తరఫున వాదనలు విన్న ధర్మాసనం విచారణను రేపటికి వాయిదా వేసింది. కాగా లిక్కర్ కేసులో ఎంపీ మిథున్ రెడ్డి ఏ4 నిందితుడిగా ఉన్న విషయం తెలిసిందే. అయితే ఆయన అరెస్ట్ సమయంలో పాస్‌పోర్టును పోలీసులు సీజ్ చేశారు. అయితే జైలు నుంచి విడుదలయిన ఆయన తన పాస్ పోర్టును రిలీజ్ చేయాలని ఇటీవల విజయవాడ ఏసీబీ ప్రత్యేక కోర్టును కోరారు. ఇందుకు ధర్మాసనం అనుమతించింది. దేశం విడిచి వెళ్లే సమయంలో కోర్టు అనుమతి తీసుకోవాలని సూచించింది. తాను ఈ నెల 27న న్యూయార్క్ వెళ్లాల్సిన నేపథ్యంలో విజయవాడ ఏసీబీ కోర్టు అనుమతి కోరుతూ తాజాగా పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై మంగళవారం ఆదేశిలిచ్చే అవకాశాలున్నాయి. చూడాలి ఏం జరుగుతుందో. మద్యం కుంభకోణం కేసులో ఈ రోజు ఏసీబీ కోర్టు కీలక నిర్ణయాలు తీసుకుంది.

## పోలీసులు సివిల్ పంచాయితీ చేస్తే చర్యలు తప్పవు: డీజీపీ శివధర్ రెడ్డి

పోలీస్ స్టేషన్‌లలో సివిల్ వివాదాలకు తావు లేదని తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి స్పష్టం చేశారు. సివిల్ వివాదాల కోసం సివిల్ కోర్టులు ఉన్నాయని వివరించారు. పోలీస్ స్టేషన్ అడ్డాగా సివిల్ పంచాయితీ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర పోలీస్ సిబ్బందికి డీజీపీ శివధర్ రెడ్డి లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలని డీజీపీ ప్రస్తావించారు. యూనిఫాం, అవినీతి ఒకే దగ్గర ఉండవని తేల్చిచెప్పారు. ఒక్క పోలీస్ అధికారి అయినా లంచం తీసుకుంటే డిపార్ట్‌మెంట్ మొత్తానికి చెడ్డ పేరు వస్తుందని చెప్పుకొచ్చారు. డిపార్ట్‌మెంట్‌లో లంచం తీసుకుంటే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రజల భద్రత పోలీసు ప్రధాన బాధ్యత అని ఉద్ఘాటించారు. పోలీస్ సిబ్బంది వెల్ఫేర్ తన వ్యక్తిగత ప్రయారిటీ అని చెప్పుకొచ్చారు. ఫెయిర్ అండ్ ఫ్రెండ్లీ, ప్రొఫెషనల్ పోలీసింగ్ తన ఫిలాసఫీ అని నొక్కిచెప్పారు డీజీపీ శివధర్ రెడ్డి.

# త్వరలో క్లీన్‌చిట్‌తో బయటికి వస్తాం: కోట వినుత

జనసేన పార్టీ శ్రీకాళహస్తి నియోజవర్గ ఇన్‌ఛార్జిగా పని చేసిన వినుత కోట, ఆమె భర్త కోట చంద్రబాబు తమ డ్రైవర్ శ్రీనివాసులు అలియాస్ రాయుడు హత్య కేసులో నిందితులుగా ఉన్న సంగతి తెలిసిందే. డ్రైవరు శ్రీనివాసులు(రాయుడు) జులై 7న హత్యకు గురయ్యాడు. అదే నెల 13న ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ హత్య కేసులో వినుత కోట, ఆమె భర్త కోట చంద్రబాబుతో పాటు వారి అనుచరులు ముగ్గురిని తమిళనాడు పోలీసులు అరెస్టు చేశారు. వినుత కోట కండిషన్ బెయిల్ పై బయటకు రాగా.. మిగిలిన నలుగురు జైలులో ఉన్నారు. ఇదిలా ఉండగా.. డ్రైవర్ రాయుడు హత్యకు గురి కాక మునుపు తీసిన సెల్ఫీ వీడియో ఆదివారం వెలుగులోకి వచ్చింది. ఈ వీడియో పలు టీవీ ఛానల్స్ లో ప్రసారం కావడంతో.. శ్రీకాళహస్తి తో పాటు ఉమ్మడి చిత్తూరు జిల్లా రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. వినుత కోట దంపతులను చంపడానికి రెండు సార్లు ప్రయత్నించి విఫలమైనట్లు అతను ఆ వీడియోలో పేర్కొన్నాడు. కాగా ఈ సెల్ఫీ వీడియో వైరల్ కావడంతో కోట వినుత స్పందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చేయని తప్పుకు జైలుకు వెళ్లిన బాధ కంటే, హత్య చేశారని చెప్పడమే బాధగా ఉందని అన్నారు. తాను ఎటువంటి తప్పు చేయలేదు కాబట్టే వెంటనే బెయిల్ వచ్చిందని, కోర్టులో కేసు ఉంది కాబట్టి ఎక్కువగా మాట్లాడలేనని, డ్రైవర్ రాయుడు హత్య కేసులో మా ప్రమేయం లేదని, త్వరలో నిజాలు బయటకు వస్తాయని, ఈ కుట్రకు సంబంధించిన అన్ని ఆధారాలను బయట పెడతానని చెప్పుకొచ్చారు. అలాగే తాను జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను కలవడానికి ప్రయత్నిస్తున్నానని, నిజానిజాలు ఆ శివయ్యకు తెలుసని, న్యాయం ఎప్పటికైనా గెలుస్తుందని ఈ సందర్భంగా కోట వినుత చెప్పుకొచ్చారు.

# ప్రజాసేవలో లక్ష్మారెడ్డిది సుదీర్ఘ ప్రస్థానం

జర్నలిజంపై ఆసక్తితో ఎన్ఎస్ఎస్ వార్తా సంస్థను స్థాపించిన లక్ష్మారెడ్డి.. హైదరాబాద్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడిగా కూడా సేవలందించిన విషయాన్ని గుర్తుచేశారు. కొండా లక్ష్మారెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులు, అభిమానులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కాగా, గతకొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న లక్ష్మారెడ్డి హైదరాబాద్ అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తెల్లవారుజామున ఉదయం 5.30 గంటల సమయంలో తుదిశ్వాస విడిచారు. నగరంలోని మహా ప్రస్థానంలో మధ్యాహ్నం 3 గంటలకు ఆయన అంత్యక్రియలు జరగను న్నాయని కుటుంబసభ్యులు తెలిపారు. సంక్షేమ విభాగాల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం ముగిసింది. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగుల సంక్షేమ విభాగాల పనితీరు, పథకాల అమలుపై ఈ సమావేశంలో చర్చించారు. రాష్ట్రంలోని సంక్షేమ హాస్టళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను సీఎం ఆదేశించారు. పూర్తిస్థాయి డేటాతో సంక్షేమ హాస్టళ్ల వ్యవస్థలో అకౌంటబిలిటీ ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. హాస్టళ్లలో విద్యార్థులు, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందిని పూర్తిగా ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్ పరిధిలోకి తీసుకురావాలన్నారు. విద్యార్థులకు అందించే భోజనం క్వాలిటీ చెక్‌కు టెక్నాలజీని ఉపయోగించుకోవాలని.. విద్యార్థులకు సరైన పోషకాలతో కూడిన పౌష్టిక ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హాస్టళ్లలో విద్యార్థులకు అందించే దుస్తులు, పుస్తకాలు వారికి చేరుతున్నాయో లేదో ధ్రువీకరించాలని తెలిపారు. మౌలిక వసతులకు సంబంధించి ప్రతీ హాస్టల్‌లో పరిస్థితులపై పూర్తిస్థాయి డేటాను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్డేట్ చేసేలా చర్యలు తీసుకోవాలని.. ఇందుకు అవసరమైన టెక్నాలజీని ఉపయోగించుకోవాలని సూచనలు చేశారు సీఎం. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని సమీక్షించేందుకు ప్రత్యేక విధానం అనుసరించాలన్నారు. ఇందుకు సంబంధించి ఏరియలవారీగా హాస్టళ్లను సమీపంలో ఉన్న మెడికల్ కళాశాలలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్‌తో లింక్ చేయాలని ఆదేశించారు. తరచూ హాస్టళ్లను సందర్శించి హెల్త్ చెకప్స్ చేసేలా చూడాలన్నారు. రాష్ట్రంలో సంక్షేమ హాస్టళ్లకు సంబంధించి.. ప్రతీ నెలా గ్రీన్ ఛానల్‌లో నిధులు అందించేందుకు యాక్షన్ ప్లాన్ రూపొందించాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. కాగా.. వివిధ సంక్షేమ విభాగాల ఉన్నతాధికారులతో కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు (సోమవారం) సమీక్ష నిర్వహించారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వివిధ సంక్షేమ విభాగాల ఉన్నతాధికారులు హాజరయ్యారు. 'ఫ్లోరోసిస్ పీడిత ప్రాంతమైన నల్లగొండ జిల్లాకు గోదావరి జలాలు తెచ్చిన ఘనత రాంరెడ్డి దామోదర్‌రెడ్డిది. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసిపడేలా చేసి ఎస్సారెస్పీ స్టేజ్-2 సాధించారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డిని ఒప్పించి ఎస్సారెస్పీ స్టేజ్-2 కాలువకు నీళ్లు తెచ్చారు. అందుకే ఎస్సారెస్పీ స్టేజ్-2 కాలువకు 'ఆర్డీఆర్ ఎస్సారెస్పీ%-%2 కాలువ'గా నామకరణం చేసున్నాం. దీనికి సంబంధించి 24 గంటల్లో జీవో విడుదల చేస్తాం'అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. రాంరెడ్డి దామోదర్‌రెడ్డి లేని లోటు తీర్చలేదని, ఎస్సారెస్పీ%-%2కు ఆర్డీఆర్ పేరు పెట్టడమే ఆయనకు మనం అర్పించే నిజమైన నివాళి అన్నారు. సూర్యాపేట జిల్లా తుంగతుర్తిలో ఆదివారం మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి సంతాప సభలో రేవంత్ మాట్లాడారు. ఈ కార్యక్రమానికి రేవంత్‌రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తదితరులతో కలిసి హాజరయ్యారు. దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ద్వారా కరీంనగర్, వరంగల్ ప్రాంతాలకు నీళ్లు ఇచ్చారని, నల్లగొండ జిల్లాకు గోదావరి జలాలు తేవడానికి దామోదర్‌రెడ్డి ఎనలేని పోరాటం చేశారని రేవంత్‌రెడ్డి చెప్పారు. అప్పటి ప్రతిపక్ష నేత వైఎస్ రాజశేఖరరెడ్డిని తీసుకొచ్చి రక్తతర్పణం చేశారని గుర్తుచేశారు. ఐదుసార్లు శాసన సభ్యుడిగా, రెండుసార్లు మంత్రిగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి, జెండా మోసిన కార్యకర్తలకు అండగా నిలిచారని కొనియాడారు. ఖమ్మం జిల్లాలో రాంరెడ్డి వెంకట్‌రెడ్డి, నల్లగొండ జిల్లాలో రాంరెడ్డి దామోదర్‌రెడ్డి జోడెద్దులలాగా పార్టీని తమ భుజాలపై మోసినట్లు పేర్కొన్నారు.

# విశాఖకు పెద్దఎత్తున కంపెనీలు వస్తున్నాయి... నగరం రూపురేఖలు మార్చాలి

అవసరమైన మౌలిక వసతుల కల్పనపై అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ ఆదేశించారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా, రాబోయే 30 ఏళ్లను దృష్టిలో ఉంచుకొని ఒక పటిష్టమైన మాస్టర్ ప్లాన్ రూపొందించాలని ఆయన స్పష్టం చేశారు. విశాఖ కలెక్టరేట్ సమావేశ మందిరంలో విశాఖపట్నం, అనకాపల్లి, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల కలెక్టర్లు, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో మంత్రి ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన వంటి కీలక అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, "విశాఖ ప్రాంతానికి పెద్ద ఎత్తున కంపెనీలు, పెట్టుబడులు తరలివస్తున్నాయి. ఈ నేపథ్యంలో నగరం యొక్క రూపురేఖలు మార్చేలా అభివృద్ధి ప్రణాళికలు ఉండాలి. బెంగళూరు, పుణె వంటి నగరాలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యలు భవిష్యత్తులో విశాఖలో తలెత్తకుండా ముందుచూపుతో వ్యవహరించాలి. దీనికోసం విశాలమైన రహదారుల నిర్మాణంతో పాటు ఇతర మౌలిక సదుపాయాలను ఉన్నత ప్రమాణాలతో అభివృద్ధి చేయాలి" అని సూచించారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ ప్రాంతంలో అభివృద్ధి పనులను చేపడుతోందని, రాబోయే అతిపెద్ద స్టీల్ ప్లాంట్‌తో పాటు ఇతర కంపెనీల ఏర్పాటు ద్వారా సుమారు 5 లక్షల ఉద్యోగాలు స్థానిక యువతకు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని లోకేష్ తెలిపారు. ఈ లక్ష్యాన్ని చేరుకోవడానికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని, మేధోపరమైన చర్చల ద్వారా నిర్దిష్ట ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆయన కోరారు. అభివృద్ధి పనులు ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా, వారి ఆమోదంతో 'మిషన్ మోడ్'లో జరగాలని స్పష్టం చేశారు. నగరంలో కొత్త ఐటీ పార్కుల ఏర్పాటుకు అనువైన ల్యాండ్ బ్యాంకులను వెంటనే గుర్తించి, సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో ఐటీ శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్, శాసనసభ విప్ గణబాబు, నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు, ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ చైర్మన్ సీతంరాజు సుధాకర్, విశాఖ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, అనకాపల్లి, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల కలెక్టర్లు, వీఎంఆర్‌డీఏ కమిషనర్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు ఆర్థిక చోదకశక్తిగా ఉన్న విశాఖపట్నాన్ని ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. రాష్ట్రానికి రానున్న రూ.10 లక్షల కోట్ల పెట్టుబడుల్లో సగం గ్రేటర్ విశాఖ ఎకనామిక్ రీజియన్‌కే వస్తున్నాయని, ఇది అభివృద్ధి పట్ల తమ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. విశాఖ కలెక్టరేట్‌లో ఉత్తరాంధ్ర జిల్లాల కలెక్టర్లు, ప్రజాప్రతినిధులతో సమీక్ష నిర్వహించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. విశాఖ అభివృద్ధి విషయంలో కూటమి ప్రభుత్వం అత్యంత వేగంగా అడుగులు వేస్తోందని లోకేశ్ తెలిపారు. ఇప్పటికే నగరంలో సిఫీ ఆధ్వర్యంలో డేటా సెంటర్‌కు శంకుస్థాపన చేశామని గుర్తుచేశారు. "రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 2.4 ట్రిలియన్ డాలర్లకు చేర్చాలంటే, అందులో విశాఖ రీజియన్ వాటా కనీసం ఒక ట్రిలియన్ డాలర్లు ఉండాలనే బృహత్తర లక్ష్యంతో పనిచేస్తున్నాం. మేము ప్యాలెస్‌లు కట్టడానికి విశాఖ రాలేదు. యువతకు ఉద్యోగాలు, ఉపాధి కల్పించే పరిశ్రమలను తీసుకురావడానికే వచ్చాం" అని ఆయన వివరించారు. రాష్ట్రానికి రానున్న రూ.10 లక్షల కోట్ల పెట్టుబడుల్లో రూ.5 లక్షల కోట్లు విశాఖ ప్రాంతానికే దక్కనున్నాయని, ఇది ఈ ప్రాంత అభివృద్ధిపై ప్రభుత్వానికి ఉన్న ప్రత్యేక దృష్టిని తెలియజేస్తోందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో విశాఖ రూపురేఖలు మార్చే అనేక కీలక ప్రాజెక్టులు ప్రారంభం కానున్నాయని లోకేశ్ వెల్లడించారు. నవంబర్‌లో టీసీఎస్ సంస్థ తన కార్యకలాపాలు ప్రారంభిస్తుందని, అదే నెలలో కాగ్నిజెంట్ సీఈవో విశాఖకు వచ్చి కొత్త ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తారని తెలిపారు. డిసెంబర్‌లో కాగ్నిజెంట్ డెవలప్‌మెంట్ సెంటర్ కూడా ప్రారంభమవుతుందని చెప్పారు.

# కొల్లు కాదు.. సొల్లు రవీంద్ర.. టీడీపీ కార్యకర్తలే నిన్ను తంతారు'

మంత్రి రవీంద్ర ఇంటి పేరు కొల్లు కాకుండా సొల్లు అని పెట్టుకోవాలని ఎద్దేవా చేశారు. టీడీపీ కార్యకర్తలు తాళ్లతో కట్టేశాడని ఆయన అనుకుంటున్నాడు.. గన్‌మెన్లు లేకపోతే కార్యకర్తలే తిరగబడి దాడి చేస్తారని అన్నారు. కల్తీ మద్యం కారణంగా కుటుంబాలు రగిలిపోతున్నాయని చెప్పుకొచ్చారు. కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో కల్తీ మద్యం కారణంగా అమాయక ప్రజలు తమ ప్రాణాలను పోగొట్టుకుంటున్నారు అని ఎక్సైజ్ కార్యాలయం వద్ద వైఎస్సార్‌సీపీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ నిరసనల్లో మాజీ మంత్రి పేర్ని నాని, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పేర్ని నాని మీడియాతో మాట్లాడుతూ..'సారా మంత్రి అంటాడు.. మేము నాణ్యమైన మందు అమ్ముతున్నాం. దాని కోసం ఒక యాప్ కూడా తీసుకొచ్చామని చెబుతాడు. కొన్న వెంటనే స్కాన్ చేసి పరిశీలించుకోండి అని అంటున్నాడు. ఆ సమయంలో పేదవారు, టచ్ ఫోన్ లేని వారి పరిస్థితి ఏంటి?. కల్తీ మద్యం తాగే వారికి కూడా కుటుంబం ఉంటుంది. మద్యం తాగకూడదు అని చెప్పాలి. ఒక వేళ మద్యం తాగకుండా ఉండలేకపోతే నాణ్యమైన మద్యం అయినా ఇవ్వాలి. రాష్ట్రంలో మంచి నీటికైనా కరువు వచ్చిందోమో కానీ మద్యానికి మాత్రం కరువు రాలేదు. ప్రతి గల్లీలో ఎటుచూసినా, ఎక్కడ చూసినా మద్యం అమ్మకాలే కనిపిస్తున్నాయి. దయచేసి కల్తీ మందు జోలికి వెళ్లొద్దు. మద్యాన్ని నిమంత్రించకుండా విచ్చలవిడిగా మద్యాన్ని అందిస్తున్న ఈ సారా మంత్రిని బర్తరఫ్ చేయాలి. మంత్రి రవీంద్ర ఇంటి పేరు కొల్లు కాకుండా సొల్లు అని మార్చుకోవాలి. టీడీపీ కార్యకర్తలను తాళ్లతో కట్టేశావు కాబట్టి ఆగారు అని నువ్వు అనుకుంటున్నావు. టీడీపీ కార్యకర్తలను తాళ్లతో కట్టేసి ఒక కత్తి ఇచ్చి చూడు.. నువ్వు కట్టిన తాళ్లను పరాపరా తెంపేసి వాళ్ళు నిన్ను తిరగబడి తన్నకపోతే చూడు. నీ గన్‌మెన్లు ఉన్నా నిన్ను టీడీపీ కార్యకర్తలు నిన్ను కొట్టకపోతే నన్ను అడుగు. కడుపు రగిలిపోయి సచ్చిపోతున్నారు.. అల్లాడి ఏడుస్తున్నారు' అని వ్యాఖ్యలు చేశారు. 960 కోట్ల నిధులతో, ఆరు సంవత్సరాలకుగాను 42 వేలకోట్ల బడ్జెట్ తో దేశంలో వున్న 100 జిల్లాలో ఈ పథకం అములులో ఉంటుందని, తెలంగాణ రాష్ట్రంలో నాలుగు జిల్లాలో ఈ పథకం ద్వారా రైతులకు మేలు జరుగుతుందని మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఆమె నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ దేశంలో వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చోహన్ కొత్త పథకానికి రూపకల్పన చేశారని, ఈ పథకం ద్వారా వ్యవసాయ రంగానికి, వ్యవసాయ అనుభంద రంగాలకు ఎంతో మేలు జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ పథకం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని నారాయణ పేట, జోగులాంబ గద్వాల, నాగర్ కర్నూల్ జిల్లా లో వెనుకబడిన ప్రాంతాలలో వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడమే కాకా వ్యవసాయ ఉత్పత్తులను పెంచి రైతులకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా ఈ పథకం రూపుదిద్దుకొన్నాదని తెలిపారు. విదేశాల నుండి దిగుమతులు తగ్గించి స్వదేశంలో ధాన్య ఉత్పత్తులు పెంచాలనే లక్ష్యంతో ప్రధాని మోడీ ఈ పథకాన్ని రూపకల్పన చేసాడని ఆమె కొనియాడారు. వ్యవసాయ అనుభంద రంగాలకు ఎంఎస్ఎంఈ ద్వారా పారిశ్రామిక రంగాలకు సబ్సిడీ ద్వారా రుణాలు ఇవ్వడానికి ఈ స్కీమ్ దోహదపడుతుందని ఆమె అన్నారు. గ్రామ అభివృద్దే దేశం అభివృద్ధికి దోహదం చేస్తుందని, ప్రపంచంలో భారత దేశం 11 వ స్థానం నుండి నాలుగవ స్థానంకు రావడానికి ప్రధాని నరేంద్ర మోడీ కృషి మరువలేనిదని ఆమె కొనియాడారు. కాంగ్రెస్ పార్టీకి విజన్ లేదని, 2047 సంవత్సరం వందేళ్ల స్వతంత్ర్య దినోత్సవాల వరకు భారత దేశాన్ని ప్రపంచ పటంలో ఒకటవ స్థానానికి తీసుకరావడానికి మోడీ విజన్ వున్న నాయకుడు అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రెసిడెంట్ రామాంజనేయులు, రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ బండల వెంకట్రాములు, పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ,స్నిగ్ధ రెడ్డి, యువజన నాయకుడు వెంకటేశ్వర్ రెడ్డి, బలిగేరా శివారెడ్డి, రామచంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మద్యం పాలసీపై మాట్లాడే అర్హత జగన్ కు లేదు

అని రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు సూటిగా ప్రశ్నించారు. తూర్పుగోదావరి జిల్లా పర్యటనలో భాగంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, గత వైసీపీ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. జగన్ తన ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలోని మద్యం డిస్టిలరీ ఫ్యాక్టరీలన్నింటినీ తన నియంత్రణలోకి తీసుకున్నారని నిమ్మల తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకుని ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతూ కల్తీ మద్యాన్ని విచ్చలవిడిగా అమ్మారని ఆయన దుయ్యబట్టారు. పశ్చిమగోదావరి జిల్లా జంగారెడ్డిగూడెంలో కల్తీ మద్యం కారణంగా 27 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. గత పాలకులు ప్రజల ఆరోగ్యాన్ని కొల్లగొట్టడమే కాకుండా, వారి జేబులను కూడా ఖాళీ చేశారని, చివరికి లిక్కర్‌పై కూడా రుణాలు తెచ్చారని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కల్తీ మద్యంపై ఉక్కుపాదం మోపిందని రామానాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రంలో వేళ్లూనుకున్న నకిలీ మద్యం దందాను వెలికితీసి, సంబంధిత వ్యక్తులను అరెస్టు చేసింది తమ ప్రభుత్వమేనని ఆయన తెలిపారు. "జగన్ ప్రభుత్వంలో నకిలీ మద్యం తయారు చేసిన ఒక్కరినైనా అరెస్ట్ చేశారా?" అని ఆయన నిలదీశారు. ఇప్పుడు రాష్ట్రంలో ఎవరైనా నకిలీ మద్యం తయారు చేయాలంటే భయపడేలా కఠిన చర్యలు తీసుకుంటున్నామని, అదే వారికి చివరి రోజు అవుతుందని హెచ్చరించారు. ఈ వ్యవహారంలో పాత నేరస్థులు కండువాలు మార్చుకుని వచ్చినా ఉపేక్షించేది లేదని, వారిపై కూడా కఠినంగా వ్యవహరించామని మంత్రి స్పష్టం చేశారు. నకిలీ, కల్తీ మద్యానికి పూర్తిగా అడ్డుకట్ట వేసే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం 'ఏపీ ఎక్సైజ్ సురక్ష' అనే ప్రత్యేక మొబైల్ యాప్‌ను కూడా అందుబాటులోకి తెచ్చినట్లు ఆయన వెల్లడించారు. వచ్చిన ఆరోపణలు దేశవ్యాప్తంగా కలకలం రేపుతున్నాయి. కేరళకు చెందిన ఓ యువకుడు ఆత్మహత్య చేసుకుంటూ చేసిన ఆరోపణల నేపథ్యంలో కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ తీవ్రంగా స్పందించారు.

# జూబ్లీహిల్స్ బీజేపీ అభ్యర్థి ప్రకటన అప్పుడే...



బీసీ రిజర్వేషన్ల జీవో 9పై హైకోర్టు స్టే విధించడంతో, ఆ అంశం సుప్రీంకోర్టుకు చేరే అవకాశమున్నట్లు తెలుస్తోందని చెప్పారు. ఇప్పుడు అందరి దృష్టి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలపై కేంద్రీకృతమైందని అన్నారు. ఇవాళ సాయంత్రం లేదా రేపు జూబ్లీహిల్స్ బీజేపీ అభ్యర్థిని ప్రకటిస్తామని స్పష్టం చేశారు. పార్లమెంటరీ బోర్డు నుంచి ఆమోదం వచ్చిన తర్వాత అధికారికంగా ప్రకటిస్తామని చెప్పారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పోటీ చేస్తుందా? లేక మజ్లిస్ పోటీ చేస్తుందా? లేక మజ్లిస్ పార్టీ అభ్యర్థి కాంగ్రెస్ సింబల్ మీద పోటీ చేస్తున్నాడా? అన్న అనుమానం కలుగుతోందని విమర్శించారు."జూబ్లీహిల్స్‌లో డ్రైనేజీ వ్యవస్థ, రోడ్లు సరిగా లేవు. ఒక్క ప్రభుత్వ కార్యాలయం కూడా లేని నియోజకవర్గం జూబ్లీహిల్స్. ఇది ప్రభుత్వ నిర్లక్ష్యానికి స్పష్టమైన ఉదాహరణ. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం హైదరాబాద్‌ను విశ్వనగరంగా చేస్తామని చెప్పి, విషాదనగరంగా మార్చింది. కాంగ్రెస్ పార్టీ గెలిచాక వంద రోజుల్లో హామీలు పూర్తి చేస్తామని చెప్పారు. ఆరు గ్యారంటీలు, 420 వాగ్దానాలు చేశారు. కానీ ఇంతవరకు నెరవేర్చలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం మాట్లాడేదంతా 420 కేసుల్లానే మిగిలింది. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో బీజేపీని గెలిపించాలి" అని రాంచందర్ రావు కోరారు. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించి 100 రోజులు పూర్తిచేసుకున్న సందర్భంగా.. రాంచందర్ రావు ఎక్స్ వేదికగా ఆసక్తికరమైన ట్వీట్ చేశారు. ఆయన తన ట్వీట్‌లో "నా ప్రయాణం - ప్రజా సేవ కోసం, తెలంగాణ భవిష్యత్తు కోసం.. బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టి 100 రోజులు పూర్తి చేసుకున్న ఈ సందర్భంలో, నా ప్రయాణాన్ని ఆశీర్వదించిన ప్రతి కార్యకర్త, నాయకుడు, మద్దతుదారులు, అభిమానులు, ప్రజా దేవుళ్లకు హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ 100 రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తూ, ప్రతి జిల్లాలో ప్రజలతో మమేకమై, కార్యకర్తల ఉత్సాహాన్ని, ప్రజల ఆశలను దిశగా మలిచే ప్రయత్నం చేశాను. పార్టీ సిద్ధాంతం - "సేవే లక్ష్యం" అనే మంత్రంతో రైతుల సమస్యల నుంచి బీసీ రిజర్వేషన్ల దాకా, మహిళలు, యువత, మధ్యతరగతి ప్రజల సంక్షేమం కోసం కట్టుబడి పనిచేశాను. రానున్న రోజుల్లో మరింత బలంగా, మరింత ప్రజా ఆధారంగా ని ప్రతి పల్లె, ప్రతి కుటుంబంలోకి తీసుకెళ్లడం నా ప్రధాన సంకల్పం. ప్రజల హక్కు కోసం, తెలంగాణ అభివృద్ధి కోసం రాష్ట్రంలో బీజేపీని అధికారంలోకి తీసుకురావడమే మనందరి లక్ష్యం. ప్రతి దశలో మీ అందరి సహకారాన్ని కోరుకుంటూ.. ధన్యవాదాలు తెలుపుతున్నాను" అంటే బీజేపీ చీఫ్ రాంచందర్ రావు తన ట్వీట్ లో రాసుకొచ్చారు. జూబ్లీహిల్స్ బీజేపీ అభ్యర్థి ప్రకటన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీ అభ్యర్థి ప్రకటన ఈరోజు సాయంత్రం కానీ.. ఉండే అవకాశం ఉందన్నారు. ఇదే సమయంలో జూబ్లీహిల్స్‌లో బీజేపీ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అలాగే, జూబ్లీహిల్స్‌లో ఎంఐఎం పార్టీ గెలవాలని వారి అభ్యర్థిని కాంగ్రెస్‌లోకి పంపించి పోటీ చేయిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు తాజాగా మీడియాతో మాట్లాడుతూ.. ఎంఐఎం అభ్యర్థి కాంగ్రెస్ గుర్తు పైన పోటీ చేస్తున్నారు. జూబ్లీహిల్స్‌లో హస్తంతోనే పతంగి ఎగిరేయాలని చూస్తున్నారు. ఇక్కడ ఎంఐఎం పార్టీ గెలవాలని.. వారి అభ్యర్థిని కాంగ్రెస్ పార్టీలోకి పంపి పోటీ చేయిస్తున్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గాన్ని కాంగ్రెస్, బీఆర్ఎస్ నిర్లక్ష్యం చేసింది. జూబ్లీహిల్స్‌లో ఒక్క ప్రభుత్వ కార్యాలయం కూడా లేదు. విశ్వ నగరం కాదు.. విషాద నగరంగా మార్చారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్‌కు ఓటు వేసినా ఫలితం లేదు. అక్కడ బీఆర్ఎస్ గెలిచినా.. మళ్లీ కాంగ్రెస్‌లోకే వెళ్తారు. తెలంగాణలో బీజేపీనే అసలైన ప్రతిపక్షం. ప్రజాసమస్యలపై బీజేపీ పోరాటం చేస్తుంది. ఉప ఎన్నికల్లో బీజేపీదే విజయం అని చెప్పుకొచ్చారు.

అఖండ భూమి
మంగళవారం 14-10-2025

## శ్రీవారి సేవలో మహిళా భక్తులు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం అక్టోబర్ 13 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల పలు గ్రామాల నుండి మహిళా భక్తులు శ్రీవారి సేవలో కి వెళ్లడం ఎంతో ఆనందదాయకంగా ఉందని శ్రీవారి సేవ చేసుకునే భాగ్యం మహిళా భక్తులుగా మాకు కలిగినందుకు మేము ఎంతో సంతోషిస్తున్నామని మన గ్రామం మన ప్రాంతం సుఖ సంతోషాలతో ఉండాలని ఆ స్వామి వారిని స్మరించుకుంటూ స్వామివారి సేవలో పాత్రులు అయ్యామని మహిళ భక్తులు వాపోయారు

## జాతీయస్థాయి వుషూ పోటీలకు ఎంపికైన జొన్నాడ విద్యార్థి



**ఆలమూరు, అక్టోబర్ 13( అఖండ భూమి న్యూస్):** జాతీయస్థాయి వుషూ పోటీలకు మండలంలోని జొన్నాడ గ్రామానికి చెందిన విద్యార్థి ఎంపికైనట్లు మాస్టర్ కే సత్తిబాబు తెలిపారు. వివరాలు ప్రకారం ఇటీవల రాజమహేంద్రవరం ఎస్ కే వి టి కాలేజీలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ గవర్నమెంట్ స్కూల్ గేమ్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి వుషూ పోటీలలో జొన్నాడ గ్రామానికి చెందిన కర్రి నాగ సంతోష్ పాల్గొని 60 కేజీల విభాగంలో గోల్డ్ మెడల్ సాధించి,అత్యంత ప్రతిభ కనపరిచారన్నారు.గ్రామంలో పదో తరగతి చదువుతున్న నాగ సంతోష్ ఈనెల 28వ తేదీన శ్రీనగర్ జమ్మూ కాశ్మీర్లో జరగబోయే జాతీయస్థాయి వుషూ పోటీలలో పాల్గొంటారన్నారు. ఈ మేరకు సోమవారం గ్రామ టీడీపీ నాయకులు తాడి శ్రీనివాస్ రెడ్డి(బట్టి శ్రీను),గొడవర్తి దుర్గాప్రసాద్ (బాబి) కలిసి గెలుపొందిన విద్యార్థిని ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి గత పది సంవత్సరాలనుంచి మార్షల్ ఆర్ట్స్ ద్వారా జాతీయస్థాయిలో పేరు ప్రఖ్యాతులు తీసుకొస్తున్న మాస్టారుకు, విద్యార్థులకు తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని, అలాగే చిన్నారులను ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ ఇన్స్ట్రక్టర్ సూర్య తేజ రెడ్డి, కోచ్ పి నాని బాబు పాల్గొని అభినందించారు.

## మోదీ సభను విజయవంతం చేయాలి




**దేవనకొండ అక్టోబర్ 13 (అఖండ భూమి న్యూస్):** దేవనకొండ మండల కేంద్రంలో కూటమి నాయకుల సమావేశం బీసీ కార్పొరేషన్ ఛైర్మన్ బుజ్జమ్మ, మాజీ ఎంపీపీ రామచంద్ర నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ 16న జరిగే ప్రధాని మోడీ సభకు మండల ప్రజలు అత్యధికంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలం కన్వీనర్ విజయభాస్కర్ గౌడ్, ఉచ్చిరప్ప, కటిక ఉచ్చిరప్ప, బోడ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్ లో పేదలకు ఉచిత అన్నదానం నిర్వహించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

### ఈవారం సాయిరాం స్టీల్స్ అధినేత గుణ్ణం వెంకటేశ్వరరావు ఆర్థిక సాయంతో అన్న క్యాంటీన్ ఏర్పాటు



**కాకినాడ జిల్లా జగ్గంపేట అక్టోబర్ 13 (అఖండ భూమి న్యూస్):** స్థానిక కాకినాడ రోడ్ లోని ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద గత నాలుగు సంవత్సరాలుగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ కు ఈ వారం జగ్గంపేటగ్రామానికి చెందిన సాయిరాం స్టీల్స్ అధినేత గుణ్ణం వెంకటేశ్వరరావు ఆర్థిక సహాయంతో పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరై పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా ఎస్ వి ఎస్ అప్పలరాజు మాట్లాడుతూ సాయిరాం స్టీల్స్అధినేత గుణ్ణం శ్రీను ఆర్థిక సాయంతో అన్న క్యాంటీన్ లో పేదలకు అన్నదానం నిర్వహించామని, తొందరలోనే జగ్గంపేటలో ప్రభుత్వఅన్న క్యాంటీన్ ఏర్పాటు అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలోఎస్వీఎస్ అప్పలరాజు,కొత్త కొండబాబు, పాలచర్ల నాగేంద్ర చౌదరి, మండపాక అప్పన్న దొర, దాపర్తి సీతారామయ్య, మారిశెట్టి రాధా, మారిశెట్టి గంగ, దేగల సత్తిబాబు, ఎండి కాజా, బద్ది సురేష్, దుర్గపు ప్రకాష్, బోండావీర సత్య ,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మోక్షిత ఎలక్ట్రికల్స్ అండ్ ప్లంబింగ్ నూతన వ్యాపార సంస్థను ప్రారంభించిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్





**కాకినాడ జిల్లా జగ్గంపేట అక్టోబర్ 13 (అఖండ భూమి న్యూస్):** స్థానిక గోకవరం రోడ్డులోని వాసుదేవా నగర్ కె.వి.ఆర్ రెసిడెన్సి వద్ద నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ మోక్షిత ఎలక్ట్రికల్ అండ్ ప్లంబింగ్ (హావెల్స్ డీలర్) నూతన వ్యాపార సంస్థను జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ చేతులమీదుగా ప్రారంభించారు. రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) మొదట కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా షాప్ యజమాని ఉప్పలపాటి సురేంద్ర మాట్లాడుతూ హావెల్స్ సంస్థకు చెందిన ఫ్యాన్లు, వాటర్ హీటర్, కూలర్స్, సోలార్ సెట్స్, టేబుల్ ఫ్యాన్లు, అన్ని రకాల ఎలక్ట్రికల్ వస్తువులు, వాటర్ పైపులు, ఫిట్టింగ్స్, పీవీసీ పైపులు, ఫిట్టింగ్స్, యూపీవీసీ పైపులు, సింటెక్స్, నందిని, సుధాకర్ వాటర్ ట్యాంకులు హోల్సేల్ ధరలకే రిటైల్ గా మావద్ద లభించును అని అన్నారు. ఈ కార్యక్రమంలోఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, కొత్త కొండబాబు, దేవరపల్లి మూర్తి, పాండ్రంగి రాంబాబు, పాలచర్ల నాగేంద్ర చౌదరి, కందుల వీరబాబు, ముండ్రు ఎర్రబాబు, భూపాలపట్నం ప్రసాద్, నీలం శ్రీను, పీలా మహేష్, రాయి సాయి, వైబోగుల శ్రీనివాస్ యాదవ్, మారిశెట్టి రాధా, నలమాటి ఆనంద్, కందుల సత్యనారాయణ, వేలిశెట్టి బుజ్జి, బద్ది సురేష్, కా రుకొండ శ్రీను, నాగిరెడ్డి సాయి కృష్ణ, డ్రిల్ మాస్టర్ శ్రీను, బాలు రెడ్డి, నగరం బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## జల దిగ్బంధంలో పల్లెలుజి పిట్టల వాని పాలెం మండలంలో లోతట్టు ప్రాంతాలు జలమయం

### అల్లూరు మండే వారి పాలెం
### బిక్కుబిక్కుమంటున్న గ్రామస్తులు
### పొంగి పొర్లుతున్న కాలవలు





**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ అక్టోబర్ 13 (అఖండ భూమి న్యూస్):** బాపట్ల జిల్లా పిట్టల వాని పాలెం మండలంలో జల దిగ్బంధంలో పల్లెల్లోని గ్రామాలు చిక్కుకున్నాయి కాలవలు నీటి ప్రవాహంతో పొంగి పొర్లుతు ఇళ్లల్లోకి చొచ్చుకుపోతు గృహాల్లో నీరు చేరుతున్నాయి కనీసం కాలు బయట పెట్టకుండా వీలు లేకుండా పోయింది అలకాపురం గ్రామపంచాయతీ పరిధిలోని చిన్న అల్లూరు మండే వారి పాలెం జల దిగ్బంధంలో చిక్కుకుంది అల్లూరు గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్టీ కాలనీ పలు కాలనీలు రహదారులు పంట పొలాలు సైతం నీట మునిగాయి పిట్టల వానిపాలెం నుండి నిజాంపట్నం వెళ్లే పెద్ద కాలువ అల్లూరు మండే వారి పాలెం గ్రామానికి ఆనుకుని ఉంది ఈ కాలవలో నీరు పొంగి పొర్లిపోతూ కట్ట పై నుండి నీరు గ్రామంలోనికి చొచ్చుకుపోవడంతో లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లల్లోకి నీరు ప్రవేశించాయి కనీసం కాలు తీసి బయట పెట్టలేని పరిస్థితి నెలకొంది గ్రామం జలదిగ్బంధంలో చిక్కుకుందని గ్రామస్తులు బిక్కుబిక్కుమంటు ఆవేదన వ్యక్తం చేస్తుజి సంబంధిత రెవిన్యూ పంచాయతీ అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి తగిని చర్యలు చేపట్టాలని గ్రామస్తుల కోరుతున్నారు పలువురు వనవాస కేంద్రం ఏర్పాటు చేయాలని కోరుతున్నారు

# సామాన్యుడు వజ్రాయుధం - సమాచార హక్కు చట్టం

### ఆర్.టి.ఐ పై అధికారులతో పాటు, ప్రజలకు ప్రభుత్వాలు అవగాహన కల్పించాలి.
### వ్యక్తిగత ప్రయోజనాలకు ఆర్టిఏ చట్టాన్ని దుర్వినియోగం చేయొద్దు.
### అనవసరమైన సమాచారాన్ని అడిగి అధికారుల సమయాన్ని వృధా చేయవద్దు.
### ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు కేవీ రమణ.



**అనకాపల్లి జిల్లా, దేవరాపల్లి, అక్టోబర్ 13 (అఖండ భూమి న్యూస్):** సమాచార హక్కు చట్టం వచ్చి 12 అక్టోబర్ 2025 తో 20 సంవత్సరాలు పూర్తి కావస్తున్న ఈ చట్టంపై అధికారులతో పాటు ప్రజలకు కూడా ప్రభుత్వాలు సరైనటువంటి అవగాహన కల్పించకపోవడం దురదృష్టకరమని, ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు కె.వి రమణ అన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా పాలనలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని అందించాలనే లక్ష్యంతో 2005లో అప్పటి కేంద్ర ప్రభుత్వం (యుపిఏ) ఈ చట్టాన్ని అమలులోకి తీసుకు వచ్చిందని,ఈ చట్టం వచ్చి 20 సంవత్సరాలు గడుస్తున్నా ప్రజలకు అవగాహన లేకపోవడం ప్రభుత్వాల నిర్లక్ష్యానికి ఒక ఉదాహరణగా చెప్పవచ్చని, విద్యార్థి దశనుంచే చట్టాలపై అవగాహన కల్పించాలని బాధ్యత ప్రభుత్వాలదేనని, ప్రతి పౌరుడు ఈ చట్టాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని, ప్రభుత్వానికి సంబంధించి సమాచారం కోరితే అది అందించాల్సినటువంటి బాధ్యత అధికారులదేనని, సమాచార హక్కు చట్టాన్ని సద్వినియోగం చేయడం వలన ప్రజాస్వామ్యం బలోపేతం అవుతుందని, త్వరలో జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తామని కె.వి.రమణ అన్నారు.

# స.హా చట్టానికి 20ఏళ్ళు!!






విద్యార్థులకు చట్టంపై అవగాహనా కార్యక్రమం.

### చట్టానికి తూట్లు పొడుస్తున్న ప్రభుత్వం, అధికారులు.
### నేటికీ ప్రచారం నోచుకోని స.హా!
### ప్రభుత్వ కార్యాలయాలో పారదర్శకత,జవాబుదారీతనం కోసం కృషి - ఆర్. లక్ష్మణ్, స.హా కార్యకర్త,నీడ్స్ సంస్థ,వ్యవస్థాపక అధ్యక్షులు.

**అల్లూరి జిల్లా,అనంతగిరి, అక్టోబర్ 13 (అఖండ భూమి న్యూస్):** సమాచార హక్కు చట్టం-2005 అనేది భారతదేశ ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాల నుండి అవసరమైన సమాచారాన్ని పొందే హక్కును కలిగి ఉండేలా చేసే చట్టమని సమాచార హక్కు చట్టం కార్యకర్త,నవీన చైతన్య సాధికరిత అభివృద్ధి సమితి(నీడ్స్)వ్యవస్థాపక అధ్యక్షులు ఆర్.లక్ష్మణ్ అన్నారు. అల్లూరి జిల్లా,అనంతగిరి మండలం,పినకోట పంచాయతీ కేంద్రంలో గల ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల (బాలురు) లో సమాచార హక్కు చట్టం(2005)వచ్చి 12అక్టోబర్25నేటికీ 20ఏళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా విద్యార్థులకు ఆదివారం విద్యార్థులకు స.హ చట్టం గురించి "నీడ్స్" సంస్థ ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స.హ కార్యకర్త,నీడ్స్,సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఆర్. లక్ష్మణ్ మాట్లాడుతూ. ఈ చట్టం అక్టోబర్ 12, 2005 నుండి భారతదేశమంతటా అమల్లోకి వచ్చిందన్నారు, స.హా చట్టం ప్రకారం ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల అధీనంలో ఉన్న సమాచారాన్ని ప్రజలు పొందవచ్చునని అన్నారు. అలాగే ప్రజాస్వామ్య వ్యవస్థలో పారదర్శకత, బాధ్యతను పెంపొందించ డానికి,అవినీతిని నియంత్రించ డానికి ఈ చట్టం తీసుకువచ్చారని తెలిపారు, ఈ సమాచార హక్కు చట్టం ద్వారా ప్రతి ఒక్క పౌరుడు ప్రభుత్వం, ప్రభుత్వ నిర్వహణలో ఉన్న/ఆధారపడి ఉన్న సంస్థల నుండి సమాచారాన్ని అడగవచ్చునని,దీనికోసం ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో "పౌర సమాచార అధికారి"ని నియమిస్తారని అన్నారు. స.హ చట్టంలో మరి ప్రాముఖ్యంగా ప్రభుత్వ వ్యవస్థలు, కొన్ని భద్రతా/గూఢచార సంస్థలు తప్పించి, ప్రజలకు సమాచారాన్ని ఇవ్వాల్సిన బాధ్యత ఉందన్నారు, దింతో ప్రజలు సులభంగా ప్రభుత్వం పని తీరును తెలుసుకోగలరని తెలిపారు, ఇతర దేశాలలో లేని విధంగా భారతదేశంలో ప్రతి పౌరుడికి తమ అవసరమైన సమాచారాన్ని పొందే హక్కు భారతదేశంలో ఉందని కొనియాడారు, ఈ చట్టం విరి,వీరిగా ప్రచారం, అమలు చేయడంతో ప్రభుత్వ పారదర్శకత పెరిగి, అధికారులు ప్రజలకు జవాబుదారీతనం పెరుగుతుందని అన్నారు, స.హ చట్టం-2005ప్రకారం కావలసిన సమాచారాన్ని పెద్దగా ఫీజు లేకుండా సమర్పించవచ్చునని అన్నారు, నమూనా దరఖాస్తు లేదా తెల్ల కాగితంలో వివరాలు వ్రాసి సంబంధిత సమాచార అధికారికి పంపాలని అన్నారు, దరఖాస్తుకు నిర్ణీత కాలానికి లోగా అధికారులే తగిన సమాచారాన్ని ఇవ్వాలి, లేదంటే పై స్థాయి అధికారులకు అప్పీల్ చేసుకోవచ్చుని తెలిపారు, ఈ చట్టం క్రింద మినహాయింపులు కొన్ని కలవు సమాచారాన్ని ద్రవ్య వ్యవహారాలు, భద్రత, వ్యక్తిగత గోప్యత కారణంగా ఇవ్వరని తెలిపారు, అలాగే మినహాయింపు సంబందించిన దాంట్లో అవినీతి, మానవ హక్కుల ఉల్లంఘనలకు సంబంధించి అయినా సమాచారాన్ని ఇవ్వాల్సిందే నని తెలియజేసారు, ఈ చట్టం వల్ల భారత ప్రజాస్వామ్య వ్యవస్థ మరింత బలపడిందని ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీతనాన్ని పెంచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నీడ్స్ సంస్థ ప్రతినిధులు,పి.మురళి, ఆర్.ప్రసాద్,డి.మహేష్ విద్యార్థులు,డిప్యూటీ వార్డెన్,కె.అచ్చిబాబు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఇర్రి పాకలో దేశం కోసం ధర్మం కోసం స్వయం సహాయక సంఘం (ఆర్ఎస్ఎస్) శతాబ్ది ఉత్సవాలు




ముఖ్యఅతిథిగా హాజరై ఉత్తేజ భరిత ప్రసంగా అందించిన పాలచర్ల నాగేంద్ర చౌదరి





**కాకినాడ జిల్లా జగ్గంపేట అక్టోబర్ 13 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రీయ స్వయంసేవక సంఘం (ఆర్ఎస్ఎస్) శతాబ్ది ఉత్సవాలు జగ్గంపేట మండలం ఇర్రిపాకలో ఘనంగా జరిగాయి. నియోజవర్గ స్థాయిలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా, భారతీయ ధర్మ పరిషత్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు, పాలచర్ల నాగేంద్ర చౌదరి ముఖ్య అతిథిగా హాజరై స్వయం సేవకులకు ఉత్సాహాన్ని నింపే దేశం కోసం ధర్మం కోసం ఆర్ఎస్ఎస్ అంటూ ఉత్తేజ భరిత మాటలతో ప్రసంగం చేశారు, నాగేంద్ర చౌదరి మాట్లాడుతూ రానున్న రోజుల్లో జగ్గంపేట పరిసర ప్రాంతాల్లో స్వయం సేవకులును, కుల బేధం లేకుండా ఒకటే కులం హిందూ కులం అన్న భావంతో ప్రతి ఊరు నుంచి కూడా అధిక సంఖ్యలో దేశానికి ధర్మానికి సేవ చేసే వారిని తీసుకువచ్చి ఆర్ఎస్ఎస్ లో జాయిన్ చేస్తామని ఆర్ఎస్ఎస్ సేవలు ప్రతి పల్లెటూర్లు కూడా ఇంటింటికి ప్రచారం చేస్తామని తెలియజేశారు. ఆర్ఎస్ఎస్ దేశంలోనే అతిపెద్ద సంస్థని ఎంతోమంది మహనీయులు కుటుంబాలను కూడా వదులుకొని ఆర్ఎస్ఎస్ కి సేవలందించారని నాగేంద్ర చౌదరి కొనియాడారు, గల్లీ నుంచి ఢిల్లీ దాకా కూడా ఆర్ఎస్ఎస్ హిందూ మతాన్ని ప్రోత్సహిస్తూ హిందూ ధర్మాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్తూ గో సంరక్షణ, రైతులకు, విద్యార్థులకు, డాక్టర్లకు, వ్యాపారస్తులకు, బడుగు బలహీన వర్గాలకు, ఎన్నో అనుబంధ సంస్థల ద్వారా ఆర్ఎస్ఎస్ సేవలందిస్తుందని తెలియజేశారు, అయోధ్యలో రామ్ మందిర్ నిర్మాణానికి ఆర్ఎస్ఎస్ ఎంతో శ్రమించి విజయం సాధించారని అలాగే మన ఆంధ్రప్రదేశ్లో జరిగిన హైందవ శంఖారావం కార్యక్రమం ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జరిగిందని మహా కుంభమేళా కొన్ని కోట్ల మంది ప్రజలు వస్తున్న సరే అక్కడ స్వయం సేవకులు ప్రత్యేక సేవలు అందించాలని విపత్తుల సమయంలో కూడా ఆర్ఎస్ఎస్ ఎన్నో సేవలు అందిస్తుందని తెలియజేశారు, ఎన్నో ఆధ్యాత్మిక హిందూ కార్యక్రమాలు చేస్తున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు, ఆర్ఎస్ఎస్ చాలా నిబద్ధంతో క్రమశిక్షణతో కూడిందని ఎంతోమంది ఈరోజు దేశ నాయకులుగా, దేశాన్ని పరిపాలిస్తున్నారంటే వారందరూ కూడా ఆర్ఎస్ఎస్ నుంచి వచ్చిన వారే అని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో, ఏనుగు సుబ్రహ్మణ్యం, కోరుమిల్లి నాగేశ్వరరావు, నాగం శ్రీనివాస్, వి, రాఘవరావు, బండారు అనిల్ కుమార్, గంగ శివ నారాయణ, అధిక సంఖ్యలో ఆర్ఎస్ఎస్ సేవకులు పరిసర ప్రాంత గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మంత్రి నిమ్మల రామానాయుడు కు మంగళ హారతులతో స్వాగతం పలికిన శ్రీరామ్ నగర్ మహిళా మణులు





**కాకినాడ జిల్లా జగ్గంపేట అక్టోబర్ 13 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు జగ్గంపేట నియోజకవర్గం లో స్వర్గీయ శ్రీ జ్యోతుల పాపారావు నీటిపారుదల పథకం ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఆయనకు జగ్గంపేట శ్రీరామ్ నగర్ కు చెందిన తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు, జగ్గంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ పీలా వెంకటలక్ష్మి మహేష్ దంపతులు ఆధ్వర్యంలో శ్రీరామ్ నగర్ ముఖ ద్వారం వద్ద మంగళ హారతులతో విజయ మాల వేసి వీర తిలకం దిద్ది ఘన స్వాగతం పలికారులు. ఈ సందర్భంగా పీలా మహేష్ మాట్లాడుతూ జగ్గంపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ నాలుగోసారి ఎమ్మెల్యేగా గెలిచిన మొదటి రోజు నుంచి నియోజకవర్గం లోని ప్రతి ఎకరాకు నీరు అందించాలని ఆయన పడుతున్న తపన కు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఇరిగేషన్ శాఖ మంత్రిగా మీరు సహకరించి ఈరోజు జ్యోతుల పాపారావు నీటిపారుదల పథకం, మరికొద్దురు రోజుల్లోనే తాళ్లూరు లిఫ్ట్ పైపులైను పనులు, అనంతరం మల్లవరం ఎత్తిపోతల పథకాన్ని కి నిధులు ఇచ్చి మా నాయకుడి కి సహకరించాలని కోరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, దేవరపల్లి మూర్తి, పాండ్రంగి రాంబాబు, శ్రీరామ్ నగర్ మహిళలు పీలా లక్ష్మి, పీలా నాగలక్ష్మి, పోసూరి జ్యోతి, అడ్డూరి లక్ష్మి, అడ్డూరి చినలక్ష్మి, అడ్డూరి భవాని, ద్వారపూడి చక్రమ్మ, కోట వరలక్ష్మి, కోటా కృష్ణవేణి, పీలా జగదీష్, ముక్కా పాలు బాబు, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు దుప్పట్లు, మిత్రుని కుమార్తెకు ఆర్థిక సాయం చేసిన గాది కొండబాబు



**శంఖవరం, అక్టోబర్ 13 (అఖండ భూమి న్యూస్):** ప్రతి వ్యక్తిలో మానవత్వం ఎదుటవారికి సహాయం చెయ్యాల నే సంకల్పం ఉంటే దానిని మించిన సేవ లేదని మాటల ప్రేరణతో శంఖవరం జడ్పీ హైస్కూల్ పూర్వ విద్యార్థి గాది కొండబాబు తన తనయుడు సాయి వెంకటశ్రీ అభినవ్ జన్మదినం పురస్కరించు కుని సోమవారం శంకవరం గ్రామంలో 80 మంది నిరుపేద వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం తన తోటి సహ విద్యార్థి కీర్తిశేషులు మైనం రామకృష్ణ కుమార్తె విద్యాభ్యాసం నిమిత్తం రూ.10,000 ఆర్థిక సహాయం అందించారు. గాది కొండబాబు వ్యాపార రీత్యా హైదరాబాదులో స్థిరపడ్డారు. కొండబాబు అందించిన సాయం శంఖవరం లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు బోండా జగదీష్, సీనియర్ పాత్రికేయుడు రేలంగి దొరబాబు చేతుల మీదగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జగదీష్,దొరబాబు మాట్లాడుతూ గాది కొండబాబు ప్రతి సంవత్సరం తన తనయుడు జన్మదినం పురస్కరించుకుని చదువుకు ఆర్థిక సాయం, పేదలకు దుప్పట్లు అందించడం అభినందనీయమని, కొండబాబును ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ సాయం చేసే మనసు అలవర్చుకోవాలన్నారు.

# బీసీ రిజర్వేషన్లపై రాజకీయ పార్టీలన్నీ డ్రామాలాడుతున్నాయి..!

బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ధర్నా , నిరసన..

చట్టసభలతో పాటు విద్యా,ఉద్యోగ రంగాలలో బీసీలకు 42% శాతం రిజర్వేషన్లే మా ధ్యేయం...

అబ్రబోయిన రాజేందర్

బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు..





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 13 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో సోమవారం భారీ ధర్నా , నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు విధించిన స్టే ను నిరసిస్తూ మండల కేంద్రంలో ఆందోళన నిర్వహించి ధర్నా చేయడం జరిగింది. బీసీ రిజర్వేషన్ల చట్టానికి గవర్నర్ ఆమోదం తెలిపి ఉంటే హైకోర్టులో స్టే వచ్చేది కాదన్నారు. కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్లో బీసీ రిజర్వేషన్లు చేరిస్తే న్యాయపరమైన అవరోధాలు ఉండేవి కావు అని అన్నారు. బీసీ రిజర్వేషన్లపై రాజకీయ పార్టీలన్నీ డ్రామాలాడుతున్నాయి. ఒక పార్టీ మీద ఇంకొక పార్టీ నెపం నెట్టడమే తప్ప బీసీలకు నిజమైన మద్దతు ఇవ్వడం లేదన్నారు. స్వాతంత్రం వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు కింది నుంచి పై కోర్టుల వరకు బీసీ రిజర్వేషన్లు పెంచిన ప్రతిసారి కోర్టులను వేదికగా చేసుకుని రిజర్వేషన్ వ్యతిరేకులు అడ్డుకుంటున్నారని, కోర్టులు కూడా బీసీలకు న్యాయం చేయడం ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని రాష్ట్ర గవర్నర్ ఆమోదించి ఉంటే రాష్ట్ర హైకోర్టులో బీసీ రిజర్వేషన్లపై స్టే వచ్చే అవకాశం లేదని ఇదే విషయం హైకోర్టులో జరిగిన వాదన సందర్భంగా అసెంబ్లీలో చేసిన చట్టానికి గవర్నర్ ఆమోదం ఉందా అని రాష్ట్ర హైకోర్టు పదేపదే ప్రశ్నించింది అని ఒకవేళ గవర్నర్ గారి ఆమోదం కనుక ఉంటే ఈరోజు రాష్ట్ర హైకోర్టులో స్టే వచ్చేది కాదని అన్నారు. బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ పద్ధతి దక్కడానికి మొదటి నుండి బీసీ సమాజమంతా తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని కేంద్ర ప్రభుత్వం ఎందుకు బాధ్యత తీసుకోవాలని తాము డిమాండ్ చేస్తున్నప్పటికీ బిజెపి నేతలు బీసీ రిజర్వేషన్లు పెంచుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికే ఉందని పదేపదే బీసీ సమాజాన్ని తప్పుదోవ పట్టించారాని, బిజెపి నేతలు రాష్ట్ర గవర్నర్ను కలిసి ఉంటే గవర్నర్ సానుకూల నిర్ణయం తీసుకునే వారనీ, బిజెపి ఇదేమి చేయకుండా బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని అనడం సిగ్గుచేటు అన్నారు బీసీ రిజర్వేషన్ల విషయంలో అన్ని రాజకీయ పార్టీలు డ్రామాలాడుతున్నాయని ఒక పార్టీపై ఇంకొక పార్టీ నెట్టు వేసుకుంటూ బీసీలను బలి పశువులు చేశారని వారు మండిపడ్డారు. అగ్రవర్ణాలు ఎలాంటి పోరాటాలు చేయకున్న ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు కల్పించిన కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను 9వ షెడ్యూల్ లో చేర్చడానికి ఎందుకు నిరాకరిస్తున్నారని మండి పడ్డారు.రాబోవు రోజుల్లో బీసీ రిజర్వేషన్లే ధ్యేయంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ తిరుమల గౌడ్, అబ్రబోయిన స్వామి, ఐరేని నరసయ్య, ఉన్న లక్ష్మణ్ ,సీతారాం మధు,శీను, మర్రి శేఖర్, నాగారపు ఎల్లయ్య, బోడపుంటి తిరుపతి, ఎండి షమ్మీ తదితరులు పాల్గొన్నారు.

# స్వర్గీయ కామ్రేడ్ గుండా మల్లేష్ 5వ వర్ధంతి వేడుకలు



**బెల్లంపల్లి అక్టోబర్ 13( అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా తాండూర్ మండల కేంద్రంలోని భగత్ సింగ్ భవన్ ముందు సోమవారం స్వర్గీయ కామ్రేడ్ గుండా మల్లేష్ 5వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ తాండూర్ మండల కార్యదర్శి కొండు బానేష్ మాట్లాడుతూ. నల్ల నేలపై విప్లవాల రాగాలు పలికించిన గుండా మల్లేష్.బెల్లంపల్లి నియోజకవర్గ తొలి ఎమ్మెల్యేగా,మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం రేచిని గ్రామంలో జులై 14/1947/లో గుండ మల్లేష్ జన్మించారన్నారు.తల్లి బాయమ్మ-తండ్రి పోషమల్లు.గుండ మల్లేష్ ఎస్ ఎస్ సీ వరకు చదువుకున్నారు.లారీ క్లీనర్ నుంచి ఎమ్మెల్యే వరకు ఆయన రాజకీయ అరం గేట్రం పోరాటంతోనే ప్రారంభమైంది. 1967-1968లో బెల్లంపల్లిలో ప్రకాష్ లారీ ట్రాన్స్ పోర్టులో క్లీనర్%ః%డ్రైవర్ గా పని చేసేవారు.వేతనాల విషయంలో జరిగిన ఉద్యమానికి నాయకత్వం వహించారు. అనంతరం కొద్ది రోజులు సింగరేణిలో కార్మికుడిగా పనిచేశారు. ఆ సమయంలోనే భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐలో చేరి పూర్తిస్థాయిలో పనిచేయడం ప్రారంబించారు. పేదల పక్షాన భూ పోరాటాలు చేశారు 1972లో పార్టీలో చేరిన గుండా మల్లేష్ వేను దిరిగి చూడలేదు.ఉద్యమాలే ఊపిరిగా అయన పనిచేశారు.ఫలితంగా తొలిసారి 1978లో ఆసిఫాబాద్ నియోజక వర్గం నుంచి ఎమ్మెల్యే గా పోటీ చేసే అవకాశం వచ్చింది.ఆ ఎన్నికల్లో ఆయన ఓడిపోయారు.అనంతరం 1983-1985-1994 ఎన్నికల్లో విజయం సాధించారు.తిరిగి కొత్తగా ఏర్పడిన బెల్లంపల్లి నియోజకవర్గ నుంచి 2009లో పోటీ చేసి గెలుపొందారు.2004అలాగే 2018లో ఓడిపోయారు.మొత్తం ఎనిమిది సార్లు పోటీ చేసి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు.

**తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర.**

తెలంగాణ రాష్ట్ర సాధనలోను ఆయన చెరగని ముద్ర వేశారు.శాసనసభ పక్ష నేతగా తెలంగాణ వాణిని ఢిల్లీలో బలంగా వినిపించారు.కేంద్ర ప్రభుత్వంలో జరిగిన చర్చల్లోనూ సిపిఐ శాసనసభ పక్ష నేత హోదాలో టిఆర్ఎస్ అధినేత కేసిఆర్ తో కలిసి పలుమార్లు హాజరయ్యారు.శ్రీకృష్ణ కమిటీ ముందు తెలంగాణ వాదనను బలంగా వినిపించగలరు.

**పోరాటాల్లో ఆయనది ప్రత్యేక స్థానం.**

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్). అఖిలాభారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్)లో చురుకుగా పనిచేసిన గుండా మల్లేష్ అంచలంచలుగా జాతీయ స్థాయిలో రాణించారు.4సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన గుండా మల్లేష్ బికేఎంయు జాతీయ ఉపాధ్యక్షుడిగా రాష్ట్ర అధ్యక్షుడిగా పని చేశారు.1983లో టిడిపి సంక్షోభ సమయంలో కీలకంగా నిలిచారు.బెల్లంపల్లిలో జరిగిన అనేక ఉద్యమాల్లో కూడా ఆయన తిరుగులేని నాయకునిగా కొనసాగారు.1981లో బెల్లంపల్లిలో యువతిని ఒక అధికారి కుమారుడు అత్యాచారం చేసిన కేసులో జరిగిన పోరాటంలో గుండా మల్లేష్ పాత్ర మరువలేనిది అసంఘటిత.సంఘటిత రంగా పోరాటాలు తనదైన పాత్రను పోషించారు.రైతాంగ సమస్యల సాధనలోనూ ఆయన రాష్ట్రంలో అనేక జిల్లాల్లో జరిగిన పోరాటాల్లో పాల్గొన్నారు.

**పార్టీల కతీతంగా స్పందించే నైజాం.**

గుండా మల్లేష్ పార్టీలకతీతంగా వ్యవహరించేవారు. ఇంటికి వచ్చిన ప్రతి ఒక్కరి కష్టాలు తెలుసుకొని అక్కడికక్కడే పరిష్కరించే వారు.ఎన్నికలు అయ్యాక పార్టీల గురించి ఆలోచించే వద్దని ప్రజల సంక్షేమమే ద్వేయం కావాలని చెబుతుండేవారు.అందుకే ఏ పార్టీ వారైనా గుండా మల్లేష్ అంటే అభిమానిస్తారు.

**నిరాడంబర జీవనం.**

4సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన గుండా మల్లేష్ ఏనాడు అంగు ఆర్భాటాల జోలికి పోలేదు అవినీతికి ఆమడ దూరంలో ఉన్నారు.ఆయన సాదాసీదా జీవనం గడిపారు.కార్మిక.కర్షక,గిరిజన,మహిళల సమస్యలపై అలుపెరుగని పోరాట యోధుడు గుండా మల్లేష్ గారు అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో నరాల ప్రహ్లాద్ సిపిఐ తాండూర్ మండల సహాయ కార్యదర్శి.వాసాల నాగరాజు సిపిఐ తాండూర్ మండల ఆర్గనైజ్ సెక్రటరీ.పట్టి శంకర్ సిపిఐ తాండూర్ మండల కోశాధికారి.ఎడ్ల గోపాల్ నీలాయపల్లి సిపిఐ గ్రామ కార్యదర్శి. కొండు సాయికుమార్ చంద్ర పల్లి సిపిఐ గ్రామ కార్యదర్శి ఎలిగేటి భీమేష్ బోయపల్లి సిపిఐ గ్రామ కార్యదర్శి మీసాల సన్యాసి కిష్టంపేట సిపిఐ గ్రామ సహాయ కార్యదర్శికరవేన కళావతి తాండూర్ సిపిఐ గ్రామ కోశాధికారి, ఇందారపు పోషం,ముత్తె శంకర్,ఎడ్ల బాపు. కాలువ రాగులయ్య,నామని లక్ష్మయ్య. కమ్మరి చంద్రయ్య,బొంతల భూమయ్య,ఎడ్ల రాజేష్,ఎండి సలీం, పొట్ట భీమక్క,ధర్మరాజుల కృష్ణవేణి, విష్వాలా సుశీల,కాంపల్లి లక్ష్మి, కాంపల్లి సరిత,ఉప్పుట్ల రాజమ్మ,కాంపల్లి ప్రవళిక. ఉప్పుట్ల భారతి,పెద్ద బోయిన బాలక్క. పెద్ద బోయిన లక్ష్మి,సత్తయ్య తదితరులు పాల్గొన్నారు...

# త్రిబుల్ ఆర్ రైతులతో సామూహిక నిరాహార దీక్ష, వంటావార్పు కార్యక్రమానికి అన్ని వర్గాల ప్రజలు హాజరవ్వాలి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జహంగీర్ పిలుపు...




**భువనగిరి అక్టోబర్ 13. (అఖండభూమి న్యూస్):** గత రెండు సంవత్సరాలుగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 8 మండలాల రైతులు త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ మార్చాలని నిరసిస్తూ, పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జహంగీర్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవన్లో జరిగిన సిపిఎం ముఖ్య నాయకుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రైతులు తమ సారవంతమైన భూములను కోల్పోతున్నామని జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు, మంత్రుల దృష్టికి తీసుకెళ్లిన ఎలాంటి ప్రయోజనం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ సంపన్న వర్గాల కొమ్ముకాస్తూ అలైన్మెంట్ మార్చడం లేదని ఈ సందర్భంగా ఆయన ఆరోపించారు. త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ మార్చాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 18న బాధిత రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సామూహిక నిరాహార దీక్ష, వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. త్రిబుల్ ఆర్ భూషకరణ ప్రాంతంలో ఓ ఆర్ ఆర్ నుండి 40 కిలోమీటర్ల దూరంలో రోడ్డు నిర్మాణం చేపడతామని ప్రకటించిన ప్రభుత్వం, పారిశ్రామికవేత్తలు, రాజకీయ నాయకులు, భూస్వాముల భూములను కాపాడడం కోసం నూతన అలైన్మెంట్ను 25 నుండి 30 కిలోమీటర్లకు కుదించారని ఆరోపించారు. నూతన అలైన్మెంట్ వలన జిల్లాలోని చౌటుప్పల్, భువనగిరి మున్సిపాలిటీలు మూడు ముక్కలుగా విడిపోతుందని అన్నారు. కోట్ల రూపాయల విలువచేసే తమ వ్యవసాయ భూములు కోల్పోయి, రైతులు దిక్కుతోచని స్థితిలో మదన పడుతున్నారని చెప్పారు. తమ ఇష్టానుసారంగా గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఆ లైన్ మెంట్ రూపొందిస్తే, గత శాసనసభ ఎన్నికలకు ముందు నూతన అలైన్మెంట్ రూపొందించి, రైతులకు న్యాయం చేస్తామని ఎన్నికల సందర్భంగా వాగ్దానం చేసిన కాంగ్రెస్, ఎన్నికల అనంతరం తమ ప్రభుత్వం ఏర్పాటు అయినా గత ప్రభుత్వ అలైన్మెంట్తోనే పనులు ప్రారంభించేందుకు సిద్ధపడటం సిగ్గుచేటని అన్నారు. రైతులకు నష్టం కలిగించే అలైన్మెంట్ను అనుమతి ఇవ్వమని చెప్పిన బిజెపి ఉత్తర, దక్షిణ భాగాలలో అనుమతి ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు పరస్పర ఆరోపణలు చేసుకుంటూ రైతాంగానికి తీరని నష్టం చేస్తున్నారని మండిపడ్డారు. రైతుల న్యాయమైన డిమాండ్ లను పరిష్కరించేందుకు ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేయాలని డిమాండ్ చేశారు. నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన ప్రభుత్వాలు రైతులపై కక్షపూరితంగా వ్యవహరించడానికి సిపిఎం తప్పు పడుతుందని అన్నారు. వెంటనే బాధిత రైతులతో రాష్ట్ర ముఖ్యమంత్రి బహిరంగ చర్చలు జరిపి తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోసం అక్టోబర్ 18 జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న సామూహిక నిరసన దీక్ష, వంటావార్పు కార్యక్రమానికి రైతులు, వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున హాజరై, విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అక్టోబర్ 24, 25న చౌటుప్పల్, భువనగిరి ఆర్డీవో కార్యాలయం ముందు నిర్వహించే దీక్షల విజయవంతం కోసం విస్తృత ప్రచారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు కొండమడుగు నరసింహ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజ్, జిల్లా నాయకులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, గడ్డం వెంకటేష్, ఈర్లపల్లి ముత్యాలు, లావుడియా రాజు, తదితరులు పాల్గొన్నారు....

# రైతులు పండించిన వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోడు చేయాలి



సిపిఎం మండల కార్యదర్శి వేముల డిమాండ్....



**ఆత్మకూర్ ఎం అక్టోబర్ 13.(అఖండభూమి న్యూస్):** మండలంలోని రైతాంగం పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం డిమాండ్ చేశారు.సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా, ఆత్మకూరు ఎం మండలంలోని కూరెళ్ళ గ్రామంలోని ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సిపిఎం పార్టీ ప్రతినిధి బృందంతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐకెపి కేంద్రంలోని ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో రకాల వర్షంతో దాన్యం తడవడానికి పరిశీలించిన ఆయన కేంద్రంలో వరి ధాన్యాన్ని నేర్పమని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న గత ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని ఆరోపించారు. రైతుల పండించిన పంటలను ఐకెపి కేంద్రాలలో విక్రయించేందుకు రైతాంగం వస్తే, కొనుగోలు చేయడంలో నిర్లక్ష్యం వహించడానికి తప్పుపట్టారు. అకాల వర్షాలతో రైతులు హారుగాలం పండించిన పంట నీటి పాలు కావడంతో రైతుల బాధలు వర్ణాచితం అని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నామని చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలు చేయకపోగా, రైతులు పండించిన పంట సకాలంలో కొనుగోలు చేయకపోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అకాల వర్షంతో తమ పంటలు నీటిలో మునిగిన పంటలకు ప్రభుత్వం వెంటనే మెరుగైన నష్టపరిహారం చెల్లించాలని కోరారు. రైతాంగ సంస్థల పరిష్కారం కోసం ప్రభుత్వం కృషి చేయకుంటే, సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అందర్నీ కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ కార్యదర్శి తుమ్మలగూడెం యాదయ్య, నాయకులు మరిపెల్లి మల్లయ్య, బండ వీరయ్య, మరిపెల్లి రాములు, జోగు సాయిలు, కూరెళ్ల బిక్షం, మారబోయిన ఎల్లయ్య, సంతోష, మారుపాక లక్ష్మి, ఎం మౌనిక, తదితరులు పాల్గొన్నారు....

# ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సర్టిఫైడ్ ట్రైనర్ సర్టిఫికెట్ సాధించిన సంస్థాన్ నారాయణపురం జిషాన్ పటేల్..!!



**సంస్థాన్ నారాయణపురం అక్టోబర్ 13 (అఖండ భూమి న్యూస్):** హైదరాబాద్లోని క్షత్రియా హోటల్లో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్,ఆధ్వర్యంలో నిర్వహించిన టి టి టి డబ్ల్యూ ఎస్ 247వ బ్యాచ్ ట్రైనింగ్ ప్రోగ్రాం విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిషాన్ పటేల్,కి ప్రఖ్యాత మోటివేషనల్ స్పీకర్ శ్రీ గంపా నాగేశ్వర్ రావు,కె. మాధవి,రామచంద్రుడు,ఎల్. రమేశ్,ఇన్చార్జ్ రమేశ్ పర్వతం,చేతులమీదుగా ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సర్టిఫైడ్ ట్రైనర్ సర్టిఫికేట్ ప్రదానం చేశారు.ఈ సందర్భంగా మోటార్ తులసి కృష్ణ,మెంటార్ ఫ్రెండ్ శ్రీ ఉమర్,జిషాన్,ప్రతిభను అభినందించారు.ట్రైనింగ్ సమయంలో జిషాన్ పటేల్ చూపిన నాయకత్వ నైపుణ్యం,కమ్యూనికేషన్ స్కిల్స్,సానుకూల దృక్పథం అందరికీ ప్రేరణగా నిలిచాయని చెప్పారు.ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సంస్థ తరపున జిశాన్ కి భవిష్యత్తు కార్యక్రమాలలో మరిన్ని విజయాలు సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజావాణి సమస్యల దరఖాస్తుల సత్వరమే పరిష్కరించాలి జిల్లా కలెక్టర్...





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 13 (అఖండ భూమి న్యూస్):** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ చందర్ నాయక్ అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం ద్వారా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తమ సమస్యల జిల్లా అదనపు కలెక్టర్ చందర్ నాయక్ వినతులను స్వీకరించారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..**

ప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మకంతో ప్రజావాణి కార్యక్రమానికి వచ్చేసి అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో పరిష్కారం కోసం వచ్చేసిన ప్రజల నుండి మొత్తం 90 దరఖాస్తులు తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వార్తసింహారెడ్డి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రవితేజ, కలెక్టరేట్ ఏవో, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 42% బీసీ ల రిజర్వేషన్ ల సాధాన కై మరో ఉద్యమం ..!

ఉస్మానియా యూనివర్సిటీ బిసి జేఏసీ నాయకుడు డాక్టర్ నిర్జన రమేష్..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 13 (అఖండ భూమి న్యూస్):** ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంలో అన్ని బీసీ కులాల సంఘాల నాయకులు సోమవారం అత్యవసర సమావేశం కావడం జరిగింది. ఈ సమావేశం లో బీసీ రిజర్వేషన్ ల సాధనకై తెలంగాణ ఉద్యమం తరహాలో ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా అన్ని యూనివర్సిటీ ల బీసీ విద్యార్థి సంఘాల నాయకులతో కలుపు కొని రిజర్వేషన్ ల సాధన కోసం ఉద్యమాన్ని బలోపేతం చేస్తాం అని నిర్ణయించడం జరిగింది. తెలంగాణ ఉద్యమం లో వంట వార్పు, సకల జనులు సమ్మె, సాగరహారం, రహదారుల దిగ్బ%ూ% ధనం, వంటి కార్యక్రమాల లు జరిగాయి. అదే స్థాయిలో రాష్ట్ర వ్యాప్తంగా బీసీ ఉద్యమంను నిర్మిస్తామని దీని కోసం త్వరలో అన్ని బీసీ విద్యార్థి, యువజన, కుల, సంఘాలతో కలుపుకొని బీసీ జేఏసీ ఏర్పాటు జరుతుందని అన్నారు. ఈ సమావేశం లో డా: వట్టి కూటి రామారావు గౌడ్, డా :బొమ్మ హన్మంత్ రావ్ నేత, డా :సాంబ శివ గౌడ్, డా :వీరు యాదవ్, జగన్ ముదిరాజ్, డా:%= చీ% శంకర్ యాదవ్, డా:ఏలేందర్ యాదవ్, మాసంపల్లి అరుణ్ కుమార్, పూసల రమేష్,రామ్ గౌడ్, బొమ్మ కిషోర్ లు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షంతో ధాన్యం కొనుగోలు కేంద్రం జలమయం

తడిసి ముద్దయిన ధాన్యం....



**వలిగొండ అక్టోబర్ 13. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, వలిగొండ మండలంలోని గోపరాజు పల్లి గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి ధాన్యం కొనుగోలు కేంద్రం పూర్తిగా జలమయంగా మారి ధాన్యం తడిసి ముద్దయింది. రైతులు మార్కెట్లో పోసిన ధాన్యం పూర్తిగా జలమయం కావడంతో సోమవారం ఉదయం రైతులు కొనుగోలు కేంద్రానికి వచ్చి, తమ ధాన్యాన్ని చూసి లబోదిబోమంటూ కన్నీరు కార్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరుగాలం కష్టించిన పంట వర్షానికి తడిసి ముద్దయి, కొట్టుకుపోవడాన్ని జీర్ణించుకోలేకపోయారు. వెంటనే ఉన్నత అధికారులు తడిసిన ధాన్యాన్ని పరిశీలించి, తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు......


# మద్యం వ్యాపారులకు ఎమ్మెల్యే వార్నింగ్....

**మునుగోడు అక్టోబర్ 13. (అఖండభూమి న్యూస్):** మునుగోడు నియోజకవర్గం లో మద్యం వ్యాపారులకు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తనదైన శైలిలో వార్నింగ్ ఇచ్చారు. లిక్కర్ వ్యాపారులకు సవాల్గా మారిన ఎమ్మెల్యే నిబంధనలు. మునుగోడు నియోజకవర్గం లో మద్యం టెండర్లకు ప్రస్తుతం కొత్త విధానాలు ప్రకటించిన రాజగోపాల్ రెడ్డి. ప్రభుత్వ నిబంధనలు తన నియోజకవర్గంలో పాటించవద్దంటూ లిక్కర్ వ్యాపారులకు, అధికారులకు హెచ్చరికలు జారీ చేశారు. మునుగోడు నియోజకవర్గం లో తన నిబంధనలు మాత్రమే పాటించాలని సూచించారు. రాజగోపాల్ రెడ్డి నూతన నిబంధనలతో మద్యం నిర్వాహకులు ప్రతిరోజు సాయంత్రం నాలుగు గంటల నుండి 8 గంటల వరకు మాత్రమే మద్యం విక్రయాలు చేపట్టాలని ఆదేశించారు. మండలానికి చెందిన స్థానికులు మాత్రమే మద్యం టెండర్లలో పాల్గొనాలని, ఇతర మండలాలకు చెందినవారు అనరువులుగా ఆయన ప్రకటించారు. మద్యం విక్రయ కేంద్రాలు ఊరి బయట మాత్రమే ఏర్పాటు చేయాలని, ఇళ్ల మధ్యలో ఏర్పాటు చేయడం విరుద్ధం అని స్పష్టం చేశారు. మద్యం విక్రయ కేంద్రాలలో నిబంధనలకు విరుద్ధంగా (సెట్టింగ్) రూములు ఉండకూడదని స్పష్టం చేశారు. బెల్ట్ షాపులలో మద్యం అమ్మకూడదని ఆదేశించారు. లాటరీ విధానంలో మద్యం విక్రయ కేంద్రాలు దక్కించుకున్న యజమానులు సిండికేట్ కాకూడదని ఆదేశించారు. మునుగోడు నియోజకవర్గం లో రాష్ట్ర ప్రభుత్వ మద్యం పాలసీతో సంబంధం లేకుండా, తనదైన శైలిలో నిబంధనలను ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి రూపొందించడం విశేషం. ప్రజల జీవన ప్రమాణాలు పెంచడం, బెల్టు షాపుల నిర్మూలన, మహిళ సాధికారతే తమ ప్రధాన ఉద్దేశం అని ఈ సందర్భంగా చెప్పారు. తమ నిబంధనలను పాటించని వారు మద్యం విక్రయ టెండర్లలో పాల్గొనవద్దని ఆదేశించారు.....

# రక్తదానం చేసి చిన్నారుల ప్రాణాలను కాపాడుదాం

## ప్రతి రక్తదాతకు హెల్మెట్

## జీడిమెట్ల పోలీస్ స్టేషన్లో మెగా రక్తదాన శిబిరం




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 13 (అఖండ భూమి న్యూస్):** తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు కావలసిన రక్త నిల్వలు లేకపోవడంతో ప్రాణాలను అరచేత పట్టుకుని జీవిస్తున్నారని వారి ప్రాణాలను కాపాడాలనే ఉద్దేశంతో జీడిమెట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ గడ్డం మల్లేష్ సహకారంతో మెగా రక్తదాన శిబిరాన్ని ఈ నెల 18వ తేదీ శనివారం రోజున జీడిమెట్ల పోలీస్ స్టేషన్ ఉదయం 10 గంటల నుండి ఈ శిబిరం ప్రారంభమవుతుందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు,కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్ విజ్ఞప్తి చేశాను. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదానం చేస్తున్న ప్రతి రక్తదాతకు హెల్మెట్ ను దాతల సహకారంతో అందజేయడం జరుగుతుందని అన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది చిన్నారులు తలసేమియా వ్యాధితో బాధపడుతున్నారని వారి ప్రాణాలను కాపాడాలంటే ప్రతి 15 రోజులకు ఒక యూనిట్ రక్తం వారి జీవితాంతం అవసరం ఉంటుందని దానికోసమే ఈ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని, దీనికి సహకరిస్తున్న గడ్డం మల్లేష్ కు,పోలీస్ శాఖకు,దాతలకు కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ శిబిరంలో ఎక్కువ సంఖ్యలో రక్తదాతలు పాల్గొని చిన్నారుల ప్రాణాలను కాపాడాలని అన్నారు. స్వచ్ఛంద సంస్థలు,యువజన సంఘాలు రక్తదాన శిబిరాల ఏర్పాటు చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కామారెడ్డి రక్తదాతల సమూహ గౌరవ అధ్యక్షులు డాక్టర్ వేదప్రకాష్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ పుట్ల అనిల్ కుమార్,ఉపాధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్,గంప ప్రసాద్,పర్ష వెంకటరమణలు పాల్గొనడం జరిగింది.

# తంటికొండ వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్‌గా బదిరెడ్డి అచ్చన్న దొర నియామకం ౹ దేవస్థానం అభివృద్ధికి కృషి చేస్తానని సంకల్పం




**గోకవరం, అక్టోబర్ 13 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలంలోని పవిత్రమైన తంటికొండ వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్‌గా బదిరెడ్డి అచ్చన్న దొరను ప్రభుత్వం నియమిస్తూ జీవో విడుదల చేసింది. ఈ నియామకంతో స్థానికంగా భక్తులు, ప్రజల్లో ఆనందం వ్యక్తమవుతోంది. సోమవారం జగ్గంపేటలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో అచ్చన్న దొర, జగ్గంపేట శాసనసభ్యులు మరియు తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యుడు జ్యోతుల నెహ్రూను, అలాగే జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ మరియు జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్‌ను మర్యాదపూర్వకంగా కలసి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ అచ్చన్న దొర మాట్లాడుతూ ౹ తంటికొండ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని అభివృద్ధి చేయడం తన ప్రథమ కర్తవ్యమని తెలిపారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సహకారంతో దేవస్థానం పునర్నిర్మాణం చేపడతామని, ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి శనివారం ఆలయానికి వచ్చే భక్తులకు అన్న ప్రసాదం అందజేస్తున్నామని, రాబోయే కార్తీకమాసం నెల రోజుల పాటు ప్రతిరోజు అన్నదానం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ప్రకటించారు. అలాగే ఆలయం చుట్టుపక్కల పరిశుభ్రత, రహదారి సదుపాయాలు, భక్తుల విశ్రాంతి కోసం అవసరమైన సదుపాయాల ఏర్పాటు వంటి అంశాలను ప్రాధాన్యతగా తీసుకుంటానని తెలిపారు. తంటికొండ దేవస్థానాన్ని ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా కృషి చేస్తానని సంకల్పబద్ధంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో దాసరి సీతారామకృష్ణ, మలిరెడ్డి సిరి, గోకవరం టౌన్ టీడీపీ అధ్యక్షుడు పైలా శ్రీను, దేవస్థానం బోర్డు సభ్యులు బొట్టా రామకృష్ణ, చప్పిడి పెంటరాజు, చింతల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీసేందుకు వ్యాసరచన,క్విజ్ పోటీలు



**యర్రగొండపాలెం అక్టోబర్ 13 (అఖండ భూమి న్యూస్):** విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు వ్యాచరచన, క్విజ్ పోటీలను నిర్వహించామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం కోటేశ్వరరావు అన్నారు. సోమవారం పెద్దారవీడు మండలంలో ఓబులక్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6 తర్వాత నుంచి పదవ తరగతి విద్యార్థులకు వ్యాచరచన,క్విజ్ పోటీలు నిర్వహించారు.సీనియర్ విభాగంలో విజేతలగా ప్రథమ స్థానం షేక్ మహబూబ్ బి, రెండవ స్థానంలో పి శ్వేత, మూడో స్థానంలో వి నిక్షిత పోటీలలో పాల్గొని విజేతలుగా నిలిచారు.జూనియర్ విభాగంలో మొదటి స్థానంలో కే వైష్ణవి, రెండవ స్థానంలో వి హేమ, మూడో స్థానంలో జి గోపి లక్ష్మి పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచారు. వీరిని ప్రోత్సహిస్తూ గోల్డ్ మెడల్,సిల్వర్ మెడల్,బ్రాస్ మెడల్ తోపాటు ప్రశంస పత్రాలు అందజేసి అభినందించారు.బహుమతులు అందజేసిన వారు టిసిఎస్ కంపెనీ తరపున సమన్వయకర్తలుగా టి శ్యామ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం కోటేశ్వరరావు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైపాలెంలో ఎక్సైజ్ అధికారుల విస్తృత తనిఖీలు



**యర్రగొండపాలెం అక్టోబర్ 13 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం పట్టణంలోని నవత, క్రాంతి ట్రాన్స్పోర్టులతో పాటు ఆర్టిసి కొరియర్ పాయింట్లో సోమవారం ఎక్సైజ్ సీఐ సిహెచ్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. రికార్డులను పరిశీలించారు. గోదాములను తనిఖీ చేశారు. అక్కడ ఉన్న స్టాకును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ మాట్లాడుతూ మద్యం,గంజాయి, మత్తు పదార్థాలు ఎవరైనా ట్రాన్స్పోర్టులలో వేసినా వాటిని ట్రాన్స్పోర్ట్ చేయకూడదన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా ట్రాన్స్పోర్టు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే ఎక్కడ నుంచయినా యర్రగొండపాలెంకు ట్రాన్స్పోర్టుల ద్వారా వచ్చినా వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని, వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం ఆర్టిసి హమాలీలను పిలిచి వారికి కూడా మాదకద్రవ్యాలు, మద్యం తదితర వాటి పట్ల అవగాహన కల్పించి జాగ్రత్తలు వివరించారు. ఏదైనా సమాచారం తెలిస్తే తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు అడబాల వెంకటేశ్వరరావుకు జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ పరామర్శ




**కాకినాడ జిల్లా జగ్గంపేట అక్టోబర్ 13 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు అడబాల వెంకటేశ్వరరావు తండ్రి రామవరం గ్రామ సీనియర్ టిడిపి నాయకులు అడబాల ముసలయ్య (చంటి) అనారోగ్యంతో కాకినాడ ట్రస్ట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ అక్టోబర్ 7వ తేదీ మృతి చెందారు. అడబాల వెంకటేశ్వరరావును పరామర్శించేందుకు కూటమి నాయకులు, అధికారులు ప్రజలు జగ్గంపేట మండలం రామవరం గ్రామంలోని ఆయన స్వగృహానికి వస్తున్నారు. సోమవారం జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్, జగ్గంపేట మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జీను మణిబాబు, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జనపరెడ్డి బాబు, దేవరపల్లి మూర్తి, భూపాలపట్నం ప్రసాద్, ముసిరెడ్డి నాగేశ్వరరావు, గండేపల్లి ఎంపీపీ చల గళ్ళ దొరబాబు, జగ్గంపేట ఎమ్మార్వో రమేష్, పాఠం శెట్టి మురళీకృష్ణ, మంచి కంటి శ్రీను, గంగిరెడ్ల దొరబాబు, కొప్పుల వీర్రాజు, తదితరులు అడబాల చంటి చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు అర్పించి వెంకటేశ్వర రావు కి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# గిరిజన విలేకరుల సంఘం ఆధ్వర్యంలో “మెగా రక్తదాన శిబిరం”



**హుకుంపేట, అక్టోబర్ 13 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ గిరిజన విలేకరుల సేవా సంఘం ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటీ సౌజన్యంతో హుకుంపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మెగా బ్లడ్ డొనేషన్ కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా అసిస్టెంట్ కలెక్టర్ నాగ వెంకట్ సాహిత్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సన్యాసి నాయుడు జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మాజీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పాల్గొన్న అధికారులకు గిరిజన విలేకరులు ఆధ్వర్యంలో దుస్సాల్వతో సన్మానించి మెమొంట్లను సత్కరించారు.అసిస్టెంట్ కలెక్టర్ చేతుల మీదుగా రిబ్బన్ కటింగ్ చేసి బ్లడ్ డొనేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ముందుగా క్షయ వ్యాధిగ్రస్తులకు ఆహార బుట్టలు పంపి కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కలెక్టర్ మాట్లాడుతూ అపోహలను వీడండి రక్తదానం చేయండి రక్తం దానం చేయడం వల్ల మరొక ప్రాణాన్ని కాపాడిన వారు అవుతారని ఆయన అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో రక్తం కొరత ఎక్కువ ఉండటంతో దాతలు స్వచ్ఛందంగా పాల్గొని రక్త దానం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. గర్భిణీ స్త్రీలకు, సికిల్ సెల్స్ ఎనీమియా క్షయ వ్యాధిగ్రస్తులకు, ప్రమాదాలు గురైన రోగులకు సకాలంలో రక్తం లేక ఉమ్మడి జిల్లా నుంచి తెప్పించేయాల్సిన పరిస్థితి ఉందని దీని దృష్టిలో పెట్టుకొని అందరూ సహకరించాలని ఆయన కోరారు. హుకుంపేట గిరిజన విలేకరుల ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరం విశేష స్పందన రావడం జరిగిందని మరిన్ని ఇలాంటి సేవ కార్యక్రమాలు ఎన్నో భవిష్యత్తులో చేయాలని ఆయన ఆకాంక్షించారు. సేవ కార్యక్రమం నిర్వహించిన మీడియా మిత్రులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మాజీ మాట్లాడుతూ క్షయ వ్యాధిగ్రస్తులను పౌష్టికాహారాలను పంపించడం వారిని ప్రోత్సహించడం అని ఆయన అన్నారు. క్షయ వ్యాధిగ్రస్తులు భరోసా కల్పించి మేమున్నామని హుకుంపేట గిరిజన విలేకరుల ఆధ్వర్యంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం అందులో నన్ను కూడా భాగస్వామ్యం చేయడం ఎంతో సంతోషంగా ఉన్నారు. సీఐ సన్యాసినాయుడు మాట్లాడుతూ 11 మంది దాతలు స్వచ్ఛందంగా పాల్గొని రక్తం దానం చేయడం శుభ పరిమాణం అన్నారు. రక్తం దానం చేసి ప్రాణదాతలు కందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో శ్రీధర్, డిప్యూటీవో మండల విద్యాశాఖ అధికారి. ఎస్ చెల్లయ్య, విద్యాశాఖ అధికారి,కె.ఈశ్వరరావు, ఇన్చార్జి ఎంపీడీవో సన్యాసిరావు,పి.ఆర్. జె. ఇ. సంజీవరావు, మండల శాఖ అధికారులు టిడిపి నాయకులు, గిరిజన విలేకరుల సేవా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మెడికల్ కాలేజీల పరిరక్షణకు విశాల పోరాట వేదిక




## ప్రైవేటీకరణ కంటే ప్రమాదకరమైనది పి పి పి విధానం

## గోదావరి పుష్కరాలకు ఖర్చు చేసే నిధులు రాజమండ్రి నగరం తో పాటు గోదావరి తీర గ్రామాల్లో మౌలిక సదుపాయాల పై ఖర్చు చేయాలి

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు

**రాజమండ్రి అక్టోబర్ 13 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రంలో మెడికల్ కాలేజీలు నిర్వహణకు ప్రభుత్వ అనుసరిస్తున్న పిపిపి విధానం ప్రైవేటీకరణ కంటే ప్రమాదకరమైందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు హెచ్చరించారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల పరిరక్షణకు విశాల పోరాట వేదిక ఏర్పాటు కానుందని తెలిపారు. మోడీ అనుసరిస్తున్న మానిటైజేషన్ విధానానికి పి పి విధానం మరో రూపమని వివరించారు. మానిటైజేషన్ ఫలితంగా ఇప్పటికే రైల్వే రంగంలో వచ్చిన మార్పులను ఉదాహరణగా చెప్పారు. ఎటువంటి పెట్టుబడి లేకుండా ప్రజల సొమ్ము పై ప్రైవేట్ పెత్తనం, ఆర్థిక దోపిడీ జరగనుందని తెలిపారు. సిపిఎం తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని ప్రెస్ క్లబ్ లో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రైవేట్ మెడికల్ కాలేజీలలో 2023 లో జరిగిన అవకతవకలను బహిర్గతం చేసిన సిబిఐ రిపోర్టును ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోనూ కొన్ని ప్రైవేట్ మెడికల్ కాలేజీలలో మాల్ ప్రాక్టీస్ జరిగినట్లు, అనుమతి లేకుండానే సీట్లు ఇచ్చినట్లు బట్టబయలైందని గుర్తు చేశారు. 2024 తర్వాత రాష్ట్రంలో మెడికల్ కాలేజీల నిర్మాణాలను ఎందుకు నిలిపివేశారని ప్రశ్నించారు. గత ప్రభుత్వం మూడేళ్ల కాలంలో ఆరు కాలేజీలు నిర్మించిందని, తాజా ప్రభుత్వం రాబోయే మూడేళ్లలో 12 కాలేజీలు పూర్తి చేసి తన సమర్థతను నిరూపించుకోవాలని అన్నారు. ప్రజల సంపదపై ప్రైవేటు వారికి పెత్తనం కట్టబెట్టే తీరు సరైంది కాదన్నారు. కన్వీనర్ కోటాలో రూ 15000 ఉండే మెడికల్ సీటు 8 నుంచి 12 లక్షలకు చేరునుందని ఇది సామాన్యులకు పెను భారం అని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రులకు ఈ మెడికల్ కాలేజీలో అనుసంధానంగా ఉన్నాయని ఒకసారి పి పి పి విధానం అమలయితే ఆసుపత్రిలో బెడ్లు సైతం ప్రైవేట్ వారి నిర్వహణలోకి వెళ్లిపోతాయని హెచ్చరించారు. ఫలితంగా పేదలకు బెడ్లు సైతం దొరకని పరిస్థితి రానుందని వివరించారు. రాష్ట్రంలో ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని ప్రభుత్వం ఇప్పటికైనా ఈ విషయాన్ని గుర్తించి పునరాలోచించుకోవాలని హితవు పలికారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 4.75 లక్షల ఉద్యోగాలు ఇచ్చామంటూ ప్రకటనలతో ప్రజలను మభ్య పెట్టడం సరైనది కాదన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమలో 5000 మంది కాంట్రాక్ట్ కార్మికులు ఉపాధికి దూరమయ్యారని తెలిపారు. ప్రభుత్వ భూములను కారు చౌకగా చేజిక్కించుకున్న టిసిఎస్ సైతం 20 వేలమంది ఉద్యోగులను తొలగించిందని గుర్తు చేశారు. గ్రామీణ ఉపాధి హామీ పథకంలోనూ 12 శాతం పని దినాలు చేరుకోలేదని రాష్ట్రస్థాయి గణంకాలు చెబుతున్నాయన్నారు. కేవలం డీఎస్సీ పోస్టులు తీసి చేతులు దులుపుతున్నారని, ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న రెండున్నర లక్షల ఉద్యోగాలు తక్షణమే భర్తను చేసి నిరుద్యోగ యువతకు భరోసా కల్పించాలన్నారు. 2027 పుష్కరాల నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా సజావుగా జరిగేలా కార్యచరణ రూపొందించాలని అన్నారు. రాజమహేంద్రవరం నగరంలో డ్రైనేజీ, ట్రాఫిక్ తాగునీటి సరఫరా వంటి సమస్యలను పరిష్కరించాలని కోరారు. కలెక్టర్ అధ్యక్షతన అఖిలపక్ష పార్టీలతో సమావేశం అయి ప్రజల భాగస్వామ్యంతో పుష్కరాలకు సిద్ధం కావాలని సూచించారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి టి అరుణ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి పవన్, జువ్వల రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు బి పూర్ణిమ రాజు, ఐ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో ఏరులై పారుతున్న కల్తీ మద్యం

## నారావారి నకిలీ మద్యంతో పేద ప్రజల ప్రాణాలతో చెలగాటం

## కల్తీ మద్యంపై కదం తొక్కిన తాటిపర్తి




**యర్రగొండపాలెం అక్టోబర్ 13 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నకిలీ మద్యాన్ని సరఫరా చేస్తూ పేద ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నాడని యర్రగొండపాలెం నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు.కల్తీ మద్యానికి వ్యతిరేకంగా ఎమ్మెల్యే చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సోమవారం నల్ల రిబ్బనులు ధరించి,ప్లే కార్డులు ప్రదర్శిస్తూ పట్టణంలోని స్థానిక వైసీపీ కార్యాలయం నుండి ప్రధాన రహదారిపై నాయకులు,కార్యకర్తలతో కలిసి ఎక్సైజ్ శాఖ కార్యాలయం వరకు భారీ ర్యాలీ చేపట్టారు.నారా వారి కల్తీ మద్యం అరికట్టాలని,రాష్ట్రంలో కుటీర పరిశ్రమలను నివారించాలని,అక్రమ దోపిడీ ఆపాలని నినాదాలు చేశారు.అనంతరం ఎక్సైజ్ సిఐ సిహెచ్ శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంద్రశేఖర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో కుటీర పరిశ్రమలు స్థాపించి తన పార్టీ ఎమ్మెల్యేలను,టిడిపి నేతలను దళారులగా ఏర్పాటు చేసుకొని వారికి దోచిపెట్టేందుకు ప్రాంతాల వారిగా విభజించి కల్తీ మద్యం సరఫరా చేస్తున్నారని ఆరోపించారు.మద్యానికి బానిసలైన అమాయక ప్రజలు కల్తీ మద్యం తాగి ప్రాణాలను బలి చేసుకుంటున్నారని అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మద్యం, ఎరువులు,నిత్యావసర వస్తువులు ఇలా ప్రతిదీ కల్తీ అయిందన్నారు.ఏ ప్రభుత్వమైన,ఏ రాష్ట్రంలోనైన నాణ్యమైన మద్యం అందిస్తానని ఇచ్చిన హామీలు దేశంలో ఎక్కడా కూడా లేవని,కానీ చంద్రబాబు నాయుడు మాత్రం తన రాజకీయ స్వార్ధ ప్రయోజనాల కోసం ఎంతటికైనా దిగజారుతాడని ఎద్దేవా చేశారు.16 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబు కనీసం ప్రజలకు నాణ్యమైన మంచి నీరు కూడా ఇవ్వలేదని విమర్శలు గుప్పించారు.మద్యం ప్రియులను దోచుకునేందుకు ప్రతి గ్రామంలో విచ్చలవిడిగా బెల్టు షాపులు,పర్మెంట్ రూములకు అనుమతులు ఇచ్చి అడ్డగోలుగా దండుకుంటున్నారని మండిపడ్డారు.కల్తీ,అక్రమ మద్యం విక్రయాలు దోపిడీ అపాకపోతే మాజీ ముఖ్యమంత్రి,వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపి దొంత కిరణ్ గౌడ్,జట్పిటిసి చేదురి విజయ్ బాస్కర్,వాగ్యా నాయక్,మండల కన్వీనర్లు ఏకుల ముసలారెడ్డి,దోమకాల వెంకటేశ్వర్లు,పోలిరెడ్డి,కృష్ణారెడ్డి,ఘంటా రమణరెడ్డి,సర్పంచులు అరుణ బాయి,సుబ్బారెడ్డి,ఫిలిప్, నాయకులు ఆళ్ల ఆంజనేయరెడ్డి,కోటి రెడ్డి,ఓబుల్ రెడ్డి,గుమ్మా ఎల్లేష్,కందూరి కాశీ విశ్వనాద్, వైసిపి రాష్ట్ర సోషల్ మీడియా సెక్రటరీ జెబిల్, సత్తిరెడ్డి,లింగంగుంట్ల రాములు,రఘు,రాములు నాయక్,గురు ప్రసాద్,రాష్ట్ర మహిళా విభాగం జనరల్ సెక్రటరీ ఉడుముల అరుణ,మహిళ నాయకురాలు పల్లె సరళ కుమారి,వైసీపీ అనుబంధ సంఘాల కమిటీ సభ్యులు,నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కల్తీ మద్యం అమ్మకాలు అరికట్టాలి





## ఆంధ్రప్రదేశ్ ను మధ్యా ఆంధ్ర ప్రదేశంగా మార్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

## పెదబాబు, చినబాబు, మామూళ్ల కోసం ఎమ్మార్పీ రేట్లు కంటే ఎక్కువ ధరలకు అమ్ముతున్న సిండికేట్లు

## నకిలీ మద్యం అరికట్టాలని డిమాండ్ చేస్తూ

## రాజమండ్రి మాజీ పార్లమెంట్ సభ్యులు మార్గాని భరత్ రామ్ ఆధ్వర్యంలో ఆందోళన

## కల్తీ మద్యం స్కాం పై సిబిఐ ఎంక్వయిరీ వెయ్యాలి

**రాజమహేంద్రవరం అక్టోబర్ 13 (అఖండ భూమి న్యూస్):** కల్తీ మద్యం తయారీ అమ్మకాలపై సీబీఐ ఎంక్వయిరీ వెయ్యాలని రాజమండ్రి మాజీ పార్లమెంట్ సభ్యులు మార్గాని భరత్ రామ్ డిమాండ్ చేశారు. సోమవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు కల్తీ మద్యం అరికట్టాలని కోరుతూ రాజమండ్రి మాజీ పార్లమెంట్ సభ్యులు మార్గాని భరత్ రామ్ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీగా బయలుదేరి కటారి నగర్ రామాలయం సెంటర్ కు చేరుకుని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మానవహారం నిర్వహించి,రాస్తారోకో చేశారు.చంద్రబాబు దాహానికి నకిలీ మద్యంతో ప్రజలు ప్రాణాలు బలి, మా కొద్దు బాబు మాకొద్దు ఎన్ బ్రాండ్ మాకొద్దు బాబు, నాణ్యమైన మద్యం అంటే నకిలీ మద్యమా, రాష్ట్రంలో కుటీర పరిశ్రమలాగా నకిలీ మద్యం తయారీ కేంద్రాలు .. అంటూ నినాదాలు చేశారు. చంద్రబాబు చిత్రపటానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు మద్యాభిషేకం చేసి తమ నిరసన వ్యక్తం చేశారు. రాజమండ్రి ప్రకాష్ నగర్ లో ఉన్న ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయం వద్ద ఆందోళన చేసి ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ సూపర్డెంట్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ మార్గాన్ని భరత్ రామ్ మాట్లాడుతూ రాష్ట్రంలో నకిలీ మద్యం తయారుచేసి అమ్మకాలు నిర్వహిస్తున్న నకిలీ మద్యం స్కామ్ పై సిబిఐ తో దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు . ప్రజల ప్రాణాలను హరిస్తున్న కల్తీ మద్యం అమ్మకాలను అరికట్టాలని కోరారు. కల్తీ మద్యం తయారుచేసి అమ్మకాలు చేస్తు పట్టుబడిన వ్యక్తికి 2024 అసెంబ్లీ ఎన్నికలలో తంబాలపల్లి నియోజకవర్గం పోటీ చేసే విధంగా టిడిపి పార్టీ బి ఫారం ఇచ్చిందని తెలిపారు. టిడిపి నాయకులు కోవర్ట్ లకు బి ఫారం ఇస్తారా అని ప్రశ్నించారు. అతనికి బి ఫోరం ఇవ్వడమే కాకుండా అతని గెలుపు కోసం కోట్లాది రూపాయలు నిధులు కేటాయించారని విమర్శించారు. సిగ్గు లేకుండా వైసిపి పార్టీ కోవర్ట్ లు అని అంటారా ? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ పార్టీలో ఎంపీలుగా గెలిచిన మాగుంట శ్రీనివాస్ రెడ్డి, వేమూరి ప్రభాకర్ రెడ్డి, లావు శ్రీకృష్ణ దేవరాయలు అనేకమంది తెలుగుదేశం పార్టీలో చేరారని, ఎంపీలుగా, ఎమ్మెల్యేలుగా, మంత్రులుగా పనిచేస్తున్నారని వారంతా వైసిపి కోర్టులా అని ప్రశ్నించారు. నకిలీ మద్యంపై రాష్ట్ర ప్రభుత్వం సిట్ వేసారని, సీట్ ఎందుకు వేశారు, గాడిదలు కాయడానికా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో నకిలీ మద్యం తయారీ అమ్మకాలపై సిబిఐ చేత నిజాయితీగా విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. దీని వెనక ఉన్న సూత్రధారులు పాత్రధారులు ఎవరు నిగ్గు తేల్చాలని కోరారు. ఎమ్మార్పీ రేట్లు కంటే లోకేష్, బాబు చంద్రబాబు మామూళ్ళ ను షాపులు వద్ద నుంచే వసూళ్లు చేస్తున్నారని విమర్శించారు. బాటిల్ పై అదనపు ధరలు వసూలు చేసి పేదల నడ్డి విరుస్తున్నారని పేర్కొన్నారు. నకిలీ మద్యం త్రాగడం వలన మృతి చెందిన, అనారోగ్యం పాలైన వారికి నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.నకిలీ మద్యం వ్యవహారంపై సిబిఐ ఎంక్వయిరీ వెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళన కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఆందోళన కార్యక్రమం నిర్వహించారు.

# నకిలీ మద్యం రాజ్యం ప్రజల ప్రాణాలతో టీడీపీ నేతల వ్యాపారం! ు రంపచోడవరం వైసీపీ నేతల ఆగ్రహ ర్యాలీ

**రంపచోడవరం, అక్టోబర్ 13 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొత్తం నకిలీ లిక్కర్‌తో మునిగిపోతోందని, టీడీపీ పాలనలో మద్యం వ్యాపారం ప్రజల ప్రాణాలను పణంగా పెడుతోందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు మండిపడ్డారు. రంపచోడవరం నియోజకవర్గంలో ఎక్సైజ్ కార్యాలయం ఎదుట ఎమ్మెల్సీ అనంత బాబు, మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి ఆధ్వర్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించి, రాష్ట్రవ్యాప్తంగా పెరుగుతున్న కల్తీ మద్యం విక్రయాలను నిరసించారు. అనంతరం ఎక్సైజ్ అధికారులకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అనంత బాబు, ధనలక్ష్మి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం హయాంలో రాష్ట్రం నకిలీ మద్యం ఉత్పత్తి కేంద్రంగా మారిందని తీవ్రంగా విమర్శించారు. టీడీపీ నేతలు కల్తీ మద్యం తయారీని పరిశ్రమ స్థాయికి తీసుకెళ్లారని, కొత్త మద్యం పాలసీ ముసుగులో ప్రైవేట్ షాపులు కేటాయించి, గ్రామగ్రామాన బెల్ట్ షాపులు ఏర్పాటు చేసి, వాటి ద్వారా నకిలీ మద్యం విక్రయిస్తున్నారని ధ్వజమెత్తారు. "నాణ్యమైన మద్యం సరఫరా చేస్తానని చెబుతూ అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఇప్పుడు ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్నాడు. తెలుగుదేశం నేతలు తమ జేబులు నింపుకోవడమే ధ్యేయంగా కల్తీ లిక్కర్ తయారీకి ప్రోత్సాహం అందిస్తున్నారు," అని అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్






ప్రభుత్వం కాలంలో ప్రభుత్వమే మద్యం అమ్మకాలు నిర్వహించిందని, అప్పట్లో విషప్రచారం చేసిన చంద్రబాబు ఇప్పుడు ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో మద్యం వ్యాపారం పెట్టి, వారిని రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో తాగడానికి తాగునీరు లేని గ్రామాలున్నా, మద్యం సరఫరా జరగని ఊరు లేదని ఎద్దేవా చేశారు. ఇప్పుడు 24 గంటలు డోర్ డెలివరీ ద్వారా మద్యం అందుబాటులో ఉందని, గ్రామీణ ప్రాంతాల్లో చిల్లర దుకాణాల ద్వారా కూడా మద్యం విక్రయాలు జరుగుతున్నాయని వివరించారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 3,396 ప్రైవేట్ మద్యం దుకాణాలు ఉన్నాయని, వాటికి అనుబంధంగా 75 వేల బెల్ట్ షాపులు నడుస్తున్నాయని పేర్కొన్నారు. మొత్తం మద్యం నెట్‌వర్క్ టీడీపీ నేతల సిండికేట్ ఆధీనంలో ఉందని, అందుకే ఈ దందాకు అడ్డూ అదుపు లేకుండా సాగుతోందని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి కల్తీ మద్యం సరఫరా రాకెట్‌కి అడ్డుకట్ట వేయాలని, విచ్చలవిడిగా నడుస్తున్న బెల్ట్ షాపులను తక్షణమే మూసివేయాలని డిమాండ్ చేశారు. ప్రజల ప్రాణాలను కాపాడటమే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం కావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం నియోజకవర్గంలోని 11 మండలాల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, వైస్ సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామక చట్టం తక్షణమే ప్రకటించాలి రంపచోడవరం ఐటీడీఏ ముందు ఆదివాసీల ఆందోళన



ప్రత్యేక ఆదివాసీ డి.ఎస్.సి నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలంటూ 4 గంటలపాటు ట్రాఫిక్ జామ్

**రంపచోడవరం, అక్టోబర్ 13 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయం వద్ద ఆదివాసీ నిరుద్యోగులు, ఆదివాసీ సంఘాలు ఉధృతంగా ఆందోళన చేపట్టాయి. షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామక చట్టాన్ని తక్షణమే ప్రకటించి, ప్రత్యేక ఆదివాసీ డి.ఎస్.సి నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఐటీడీఏ ముందు నాలుగు గంటలపాటు ట్రాఫిక్ జామ్ చేసి ముట్టడి ఆందోళన నిర్వహించారు. ఆదివాసీ హక్కులు %-% ఉద్యోగాల సాధన కమిటీ మరియు వివిధ ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో ఈ ఆందోళన జరిగింది. అనంతరం నేతలు కలిసి ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.స్మరణ్ రాజ్ కి తమ వినతిపత్రం



అందజేశారు. ఈ సందర్భంగా ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్, డిఎల్ఓ రాష్ట్ర నాయకులు వంతు బాలకృష్ణ, మడి మురళి మాట్లాడుతూ ఎన్నికల ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదివాసీ ప్రాంతాల్లో ఉన్న అన్ని ఉద్యోగాలను స్థానిక ఆదివాసీ నిరుద్యోగులతో భర్తీ చేస్తామని ప్రకటించారు. ఇప్పుడు ఆ హామీని నిలబెట్టే సమయం వచ్చింది. వెంటనే షెడ్యూల్డ్ ఏరియాస్ రిక్రూట్‌మెంట్ యాక్ట్‌ను ప్రకటించి, ప్రత్యేక ఆదివాసీ %ఱుజ% నోటిఫికేషన్ ఇవ్వాలి," అని డిమాండ్ చేశారు. ఆదివాసీ నాయకులు కంగాల శ్రీనివాస్, మడకం బంగారుబాబు, లోతా రామారావు, రాజ్ కుమార్, టి.పద్మ, మద్దేటి అంజిరెడ్డి, సిరిమల్లి రెడ్డి మాట్లాడుతూ %- %1/59, 1/70 చట్టాలు, పెసా చట్టం, అటవీ హక్కుల చట్టం, 2013 పోలవరం భూసేకరణ చట్టం వంటి నిబంధనలు కాగితం మీదే మిగిలిపోవడం దురదృష్టకరం. వీటిని కఠినంగా అమలు చేయకపోతే ఆదివాసీల హక్కులు క్షీణిస్తాయి," అని ఆవేదన వ్యక్తం చేశారు.

**నాయకులు ఇంకా తెలిపారు**

ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ (టి ఏ సి) ద్వారా తీర్మానం చేయించి, షెడ్యూల్డ్ ప్రాంత నియామకాల చట్టం అమలు చేయాలని, ఆదివాసీ ప్రాంతాల్లో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని" ప్రభుత్వాన్ని కోరుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సెంటర్ నుంచి ప్రారంభమైన ర్యాలీ, నినాదాలతో ఊరేగుతూ ఐటీడీఏ కార్యాలయానికి చేరుకుంది. ఆ తర్వాత ముట్టడి కార్యక్రమం, ట్రాఫిక్ నిలిచిపోయేంత తీవ్రంగా సాగింది. కార్యక్రమంలో జి.లోవ ప్రసాద్, రాజ్ కుమార్, రత్నాకర్, ఎం.సూర్యకుమారి, సిహెచ్.శశి ప్రీతం, కారం రామన్న దొర, యలగాడ నాగేశ్వరరావు, కోసు లచ్చన్నదొర, కత్రం దాసు, ఎస్.బాబురావు, సిహెచ్.సన్యాసిరెడ్డి, సిహెచ్.విద్యాసాగర్తో పాటు ఆదివాసీ నిరుద్యోగులు, మహిళలు, యువతీ యువకులు, పీసా కమిటీ అధ్యక్షులు, కార్యదర్శులు, ఉపాధ్యక్షులు, తెల్లం శేఖర్ %-% రాష్ట్ర వైస్ చైర్మన్, ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జేఏసి వంతు బాలకృష్ణ %-% డిఎల్ఓ రాష్ట్ర నాయకుడు మడి మురళి %-% డిఎల్ఓ రాష్ట్ర నాయకుడు తదితరులు పాల్గొన్నారు.

# చింతూరు ఏజెన్సీలో అటవీ భూముల్లో అక్రమ కట్టడాలు అధికారులు చేతులు ముడుచుకొని చూడరా?

ఆదివాసి చట్టాల ఉల్లంఘనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ఆదివాసి సంక్షేమ పరిషత్

**రంపచోడవరంనియోజకవర్గం, అక్టోబర్ 13:(అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు ఏజెన్సీ పరిధిలో అటవీ శాఖ భూములు, ప్రభుత్వ స్థలాల్లో పెరుగుతున్న అక్రమ కట్టడాలు పై ఆదివాసి సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. చింతూరు సెంటర్‌లోని జూబ్లీ పార్క్ అటల్ శాఖ భూమిలో నాన్ ట్రైబల్స్ చేత నిర్మించిన బహుళ అంతస్తు భవనాలు, వ్యాపార కట్టడాలు తక్షణమే కూల్చివేయాలని ఐటీడీఏ ఏపీఓకి ఆదివాసి సంక్షేమ పరిషత్ వినతి పత్రం అందజేసింది. ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను మాట్లాడుతూ ఏజెన్సీ చట్టాలకు వ్యతిరేకంగా చింతూరు పట్టణంలో నాన్ ట్రైబల్స్ భూములు ఆక్రమించి కట్టడాలు కడుతున్నారు. అటవీ శాఖ, రెవెన్యూ, పంచాయతీ అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. ముడుపులు, రాజకీయ ఆశ్రయంతో చట్టాలు నిర్లక్ష్యానికి గురవుతున్నాయి," అని మండిపడ్డారు. ఎర్రంపేట పాత పోస్ట్ ఆఫీస్ సమీపంలోని లైన్ ప్రాంతంలో కూడా 1/70 చట్టాన్ని ఉల్లంఘించి బహుళ అంతస్తు భవనాలు నిర్మిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ అక్రమాలపై డిఎఫ్ఓ, ఫారెస్ట్ అధికారులు గత ఆరు నెలలుగా ఫిర్యాదులు స్వీకరించినా ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

**కుంజ శ్రీను తీవ్రంగా ప్రశ్నిస్తూ**

ఇలాంటి అక్రమ కట్టడాలు ఆదివాసులు కట్టివుంటే ఇప్పటికీ బుల్డోజర్లు వెళ్లేవి! కానీ నాన్ ట్రైబల్స్ కట్టితే అధికారులు మౌనం ఎందుకు? చట్టం అందరికీ సమానమని మర్చిపోతున్నారా?" అని వ్యాఖ్యానించారు. ఆయన ప్రభుత్వాన్ని ఉద్దేశించి అటవీ శాఖ, ఆర్



అండ్ బి, పంచాయతీ, రెవెన్యూ భూముల్లో అక్రమ కట్టడాలు కట్టిన నాన్ ట్రైబల్స్ పై కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే చట్టాలను అమలు చేయని అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏవీఎస్పీ డివిజన్ అధ్యక్షులు కూరా చిట్టిబాబు, కారం సిరామయ్య, ఉయిక రత్తయ్య, కారన్ సీతయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాడి రైతుల 8 బిల్లులను తక్షణమే చెల్లించాలి....

మదర్ డైరీ రక్షణ కోసం అఖిలపక్ష రాజకీయ, రైతు సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్....

అవినీతిపరులు కుర్చీలో ఉంటే రైతుల పాల బిల్లులు కాదు, మదర్ డైరిని కూడా నిట్ట నిలువునా అమ్ముతారు....

**ఆలేరు అక్టోబర్ 13. (అఖండభూమి న్యూస్):** గతంలో లాభాల్లో ఉండి, అధిక ఆదాయాన్ని కలిగిన మదర్ డైరీ నేడు పాల రైతులకు క్రమం తప్పకుండా పాల బిల్లులు ఇవ్వలేని దుస్థితికి చేరిందని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి అన్నారు. సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు పట్టణ కేంద్రంలోని పాలశీతలికరణ కేంద్రంలో వివిధ రాజకీయ పార్టీలు, రైతు సంఘాలతో కలిసి ఉమ్మడిగా రైతులకు రావలసిన ఎనిమిది పాల బిల్లులను వెంటనే చెల్లించాలని, మదర్ డైరీ ని రక్షించాలనే డిమాండ్తో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్ష వర్గంగా బోళ్ల కొండల్ రెడ్డి, కళ్లెపు అడివయ్య, మాటూరు బాలరాజులు అధ్యక్షత వర్గంగా వ్యవహరించారు. ఈ




సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ పాడి రైతులకు మదర్ డైరీ ని లేకుండా చేయడానికి, వేలకోట్ల రూపాయల ఆస్తులను అమ్మడానికి గత, నేటి పాలకవర్గాలలోని కొంతమంది అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. దాని ఫలితమే నేడు రైతులకు పాల బిల్లులను చెల్లించలేని దుస్థితికి మదర్ డైరీ దిగజారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి అవినీతి, అక్రమాలను చూస్తూ ఊరుకోకుండా రైతులు, వివిధ రాజకీయ పార్టీలు ఐక్యంగా బలమైన రైతాంగ, ప్రజా ఉద్యమాలను నిర్మించాలని పిలుపునిచ్చారు. పాటి రైతులకు చెల్లించాల్సిన 8 పాల బిల్లులను సాధించేవరకు ఈ పోరాటాన్ని విశ్రమించేది లేదని స్పష్టం చేశారు. పాడి రైతుల ఆందోళనకు మద్దతుగా నిలిచిన రాజకీయ పార్టీలను అభినందించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం గోడలకు అంటించారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ మాజీ చైర్మన్ లింగాల శ్రీకర్ రెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్లు సందిల భాస్కర్ గౌడ్, కస్తూరి పాండు, చింతలపూడి వెంకట్రాంరెడ్డి, మంగ నరసింహులు, రాచకొండ జనార్ధన్, మామిడాల సోమయ్య, చీరబోయిన రాజయ్య, ఇక్కిరి సహదేవ్, పుట్ట మల్లేష్, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, రైతు సంఘాల నేతలు, పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం చైర్మన్లు, రైతులు, తదితరులు పాల్గొన్నారు....

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోని మధ్యాహ్న భోజన ప్రక్రియను జిల్లా కలెక్టర్ కె హైమావతి ఆకస్మికంగా పరిశీలించారు.

**అక్టోబర్ 13 (అఖండ భూమి న్యూస్):** నంగునూర్ మండలం బద్దిపడగ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోని మధ్యాహ్న భోజన ప్రక్రియను జిల్లా కలెక్టర్ కె హైమావతి ఆకస్మికంగా పరిశీలించారు. పప్పు బెండకాయ తో సాంబారు , గుడ్డు మాత్రమే వండారని కామన్ డైట్ మెనూ లో భాగంగా ఇంకో కూర వండలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించడానికి ప్రభుత్వం మధ్యాహ్న భోజన ఉద్దేశం అని తెలిపారు. వంట సరుకులు, చేసిన కూర పర్యవేక్షణ మరియు భవనం పైనుండి నీరు కారుతున్నా పట్టించుకోవట్లేదని ప్రిన్సిపల్ పద్మ పైన ఆగ్రహం వ్యక్తం చేస్తూ విధుల్లో ఇంత నిర్లక్ష్యంగా ఉన్నందుకు గాను కఠిన చర్యలు తీసుకోవాలని డిఈఓ కి ఫోన్ ద్వారా ఆదేశించారు. విద్యార్థుల తో రోజు ఆహారం మంచిగా పెడుతున్నారనీ ఆరా తీశారు. విద్యార్థులకు వడ్డించే ప్రక్రియను పరిశీలిస్తూ అన్నం సాంబారు సరిపడినంత





పెట్టుకోవాలని విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులకు స్వయంగా వడ్డించారు. ఆహారం సరిపడినంత తినాలని పారవేయకూడదని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. తింటూ విద్యార్థులతో ఆప్యాయంగా పలకరించారు. బాగా తినాలని తింటేనే చదువుకోడానికి శక్తి వస్తుందని జీవితం లో ఒక లక్ష్యం పెట్టుకోని చదవాలని మంచి క్రమశిక్షణ అలవాట్లతో ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. నాణ్యమైన ఆహార పదార్థాలను మాత్రమే వాడాలని కూరల్లో రుచి మెరుగుపరచాలని వంట సిబ్బందిని హెచ్చరించారు. విధులు సక్రమంగా నిర్వహించాలని లేనిహెడల కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయం సిద్దిపేట జిల్లా వారిచే జారీ చేయడమైనది.

# కూనవరం మండలం పైడిగూడెం అంగన్వాడి సమస్యపై కలెక్టర్ దృష్టిు కొత్త భవనం మంజూరు హామీ



**రంపచోడవరంనియోజకవర్గం, అక్టోబర్ 13 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా: కూనవరం మండలంలోని పైడిగూడెం గ్రామ అంగన్వాడి భవనం శిధిలావస్థకు చేరి 15 సంవత్సరాలు గడిచినా, ఇంకా పిల్లలు అద్దె భవనంలోనే విద్యను కొనసాగిస్తున్న పరిస్థితి కలెక్టర్ దృష్టికి వెళ్లింది. ఈరోజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ (ఐ.ఏ.ఎస్) ను కూనవరం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువనేత మర్యాదపూర్వకంగా కలసి, మండలంలో ఉన్న పలు ప్రజా సమస్యలను వివరిస్తూ, ముఖ్యంగా అంగన్వాడి సెంటర్ల పరిస్థితిని వివరించారు. పైడిగూడెం గ్రామంలోని అంగన్వాడి భవనం 15 ఏళ్లుగా పాడైపోయి వాడుకోలేని స్థితిలో ఉందని, ఈ కారణంగా అక్కడి పిల్లలు అద్దె భవనాల్లో తరగతులు కొనసాగిస్తున్నారని తెలిపారు. ఇటీవల అద్దె భవనాలు కూడా దొరకక పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తల్లిదండ్రులు మరియు గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని వివరించారు. ఈ పరిస్థితిని వివరంగా విన్న కలెక్టర్ దినేష్ కుమార్, పైడిగూడెం గ్రామానికి కొత్త అంగన్వాడి భవనం మంజూరు చేస్తానని స్పష్టమైన హామీ ఇచ్చారు. అలాగే మండల పరిధిలో మొత్తం 85 అంగన్వాడి సెంటర్లు ఉన్నప్పటికీ, వాటిలో ప్రభుత్వ భవనాలు కేవలం 39 మాత్రమే ఉన్నాయని, మిగతా 38 సెంటర్లు అద్దె భవనాల్లో మరియు 8 సెంటర్లు ఉచితంగా ఇచ్చిన గృహాల్లో కొనసాగుతున్నాయని యువనేత వివరించారు. ఈ అన్ని సెంటర్లకు మరమ్మతులు, అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కోరగా, కలెక్టర్ దినేష్ కుమార్ అంగన్వాడి కేంద్రాల సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ భేటీ సందర్భంగా మండలంలోని ప్రజా సమస్యలపై కూడా కలెక్టర్ దృష్టికి పలు అంశాలు తీసుకెళ్లడం జరిగింది. స్థానిక ప్రజలు ఈ ప్రయత్నాన్ని అభినందించారు.

# అన్నిహంగులున్న వినోదాత్మక చిత్రం 'కె - రాంప్'

–కుటుంబాలతో థియేటర్ కి రప్పిస్తుంది : కిరణ్ అబ్బవరం

–ఘటోత్కచుడు లాంటి పాత్రలు చేయాలని ఉంది




**రాజమహేంద్రవరం, అక్టోబర్ 13 (అఖండ భూమి న్యూస్):** అన్ని హంగులతో కూడిన వినోదాత్మక చిత్రంగా 'కె - రాంప్' చిత్రం రూపొందిందని చిత్ర హీరో కిరణ్ అబ్బవరం చెప్పారు. సినిమా ఆద్యంతం స్పీడుగా నడుస్తుందని అందుకే రాంప్ అని పెట్టినట్లు తెలిపారు. హాస్య మూవీస్ పతాకంపై జైన్స్ నాని దర్శకత్వంలో రాజేష్ దండా నిర్మించిన 'కె – రాంప్' సినిమా ఈనెల 18వ తేదీన దీపావళి కానుకగా ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో సినిమా ప్రమోషన్ లో భాగంగా రాజమండ్రి వచ్చిన కిరణ్ అబ్బవరం స్థానిక హెూటల్ షెల్టాన్ లో మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సినిమా టీజర్, ట్రైలర్ కి మంచి స్పందన వచ్చిందన్నారు. యుక్తి తరేజా, నరేష్, సాయికుమార్, అలీ, వెన్నెల కిషోర్, అజయ్ అనన్య, తదితరులు నటించిన ఈ సినిమా మాస్ కామెడీ ఎంటర్ టైనర్ గా అన్ని వర్గాలను ఆకట్టుకుంటుందని కిరణ్ అబ్బవరం చెప్పారు. బాలయ్య సాంగ్ తో ఎంట్రీ ఉంటుందని ఆయన తెలిపారు. పండగ సీజన్ కావడంతో కుటుంబ సమేతంగా వీక్షించాలనుకునేవాళ్లంతా ఖచ్చితంగా ఈ సినిమాకు వస్తారన్న నమ్మకం ఉందని ఆయన ధీమా వ్యక్తంచేసారు. సినిమాటోగ్రఫీ సతీష్ రెడ్డి, ఎడిటర్ చోటా కె ప్రసాద్, సంగీతం చైతన్ భరద్వాజ్ సినిమాకు మంచి రెస్పాన్స్ తెచ్చారని తెలిపారు. ఘటోత్కచుడు వంటి పాత్రలతో కూడిన సినిమా చేయాలని ఉందని ఒక ప్రశ్నకు సమాధానంగా కిరణ్ అబ్బవరం తెలిపారు. చెన్నై లవ్, ఉగాది రోజు టైటిల్స్ తో సినిమాలు చేస్తున్నానని మరో మూడు సినిమాలు కూడా చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఎంత ప్రమోషన్ చేసినా ఈరోజుల్లో ప్రేక్షకులను థియేటర్ కి రప్పించడానికి ఎంత ప్రయత్నించినా రావడం చాల కష్టంగా మారిందని మరో ప్రశ్నకు సమాధానంగా తెలిపారు. ఓటిటి ఫ్లాట్ ఫారం బాగానే ఉందని చెప్పారు.

# ప్రతి జాబ్ కార్డు దారుడికి ఖచ్చితంగా పని కల్పించాలి

–వంతల దేవదాసు,ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు

అరకు వెలీ మండలంలో ప్రత్యేక గ్రామసభ ఏర్పాటు.





**అరకువాలీ, అక్టోబర్ 13 (అఖండ భూమి న్యూస్):** అరకు మండలంలోని చొంపి పంచాయతీలో సోమవారంవంతల దేవదాసు,ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు గ్రామస్థులతో ముఖాముఖి భేటీ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఆయన ఉపాధి హామీ (నరేగా) లబ్ధిదారులు, గ్రామ పెద్దలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ప్రధాన ఉద్దేశ్యం ప్రతి జాబ్ కార్డు కలిగిన కుటుంబానికి పని హక్కు కల్పించాల్సిన అవసరం పై దృష్టి సారించాలని అన్నారు,అలాగే గతంలో చొంపి గ్రామస్థులు ఇచ్చిన వినతిపత్రాన్ని పరిగణనలోకి తీసుకొని, వాటి ఆధారంగా ఉపాధి హామీ పనుల అమలు పద్ధతులు, పనుల లబ్ధిదారులకు జరిగిన వ్యవహారాలను పరిశీలించడం జరిగిందన్నారు,ఈ పరిశీలనలో, పనులు ప్రారంభించడంలో జాప్యం, పని రికార్డులు, వేతన చెల్లింపులు, ఎంపిక విధానం వంటి అంశాలపై గ్రామస్థుల నుంచి ప్రశ్నలు రాబట్టి, తగిన సమాధానాలు ఇవ్వబడ్డాయని తెలిపారు,ఈ గ్రామసభలో దృష్టికి వచ్చిన ప్రధాన సమస్యలుపనుల పంపిణీలో అసమతుల్యత,వేతన చెల్లింపుల్లో ఆలస్యం,కొన్ని పనులు లబ్ధిదారుల ఆమోదం లేకుండానే నమోదు కావడం,గతంలో వేసిన పనులపై స్పందన లేకపోవడం,ఈ సమస్యలపై అధికారుల తక్షణ చర్యలు తీసుకొని, వాస్తవ సమస్యలను వారి సమక్షంలోనే పరిష్కరించడం జరిగిందన్నారు,అలాగే, గ్రామస్థుల ప్రతినిధులతో కలసి గ్రామాభివృద్ధి కోసం మరిన్ని పనులను ప్రణాళికా బద్ధంగా చేపట్టేందుకు చొరవ తీసుకోవాలని ఆదేశించారు.

# తెర్నేకల్‌లో తెలుగుదేశం సభ్యత్వ కార్డులు పంపిణీ కార్యక్రమం ఘనంగా



**దేవనకొండ, అక్టోబర్ 13 (అఖండ భూమి న్యూస్):** ఆలూరు నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ శ్రీమతి వైకుంఠం జ్యోతి గారు, టిడిపి సీనియర్ నాయకులు వైకుంఠం శివ ప్రసాద్ గారి ఆదేశాల మేరకు, దేవనకొండ మండలంలోని తెర్నేకల్ గ్రామంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్డుల పంపిణీ కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ ు తెలుగుదేశం పార్టీ ప్రజల మనసుల్లో నాటుకుపోయిన పార్టీ అని, రాష్ట్ర అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి చంద్రబాబు నాయుడు గారు చేసిన కృషి మరవలేనిదని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్న పార్టీగా టిడిపి కొనసాగుతుందని, పునరాగమనమే లక్ష్యమని తెలిపారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని వెనక్కి నెట్టిందని, రైతులు, యువత, మహిళలు, చిన్న వ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారని వారు ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ప్రజాస్వామ్య పునరుద్ధరణ జరుగుతుందని, ప్రతి ఇంటికి పార్టీ సందేశాన్ని చేరవేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెర్నేకల్ గ్రామానికి చెందిన టిడిపి నాయకులు లతీఫ్, చిన్న రాముడు, నాగేష్, చిన్న తిమ్మప్ప, ఎరుకల రవి, సతీష్, పరమాల సురేష్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు కూడా ఉత్సాహంగా సభ్యత్వ కార్యక్రమంలో పాల్గొని టిడిపి పతాకం ఎగురవేశారు ఈ సందర్భంగా వైకుంఠం జ్యోతి గారు మాట్లాడుతూ ు "టిడిపి ప్రభుత్వం ప్రజల కోసం చేసిన అభివృద్ధి పనులను మళ్లీ గుర్తు చేయాల్సిన సమయం వచ్చింది. ఆదోని, ఆలూరు, దేవనకొండ ప్రాంతాల ప్రజలు అభివృద్ధి కోసం చంద్రబాబు నాయుడు గారిని మళ్లీ అధికారంలోకి తేవాలి" అన్నారు. ప్రజలతో సన్నిహితంగా మెలిగి, గ్రామస్థాయిలో పార్టీ బలాన్ని పెంచే కార్యక్రమాలను నిరంతరంగా కొనసాగిస్తామని ఆమె స్పష్టం చేశారు. పార్టీ ఆధ్వర్యంలో మరిన్ని వార్డులు, గ్రామాల్లో సభ్యత్వ డ్రైవ్‌ను విస్తృతంగా నిర్వహించనున్నట్లు వైకుంఠం జ్యోతి గారు తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్లు కు ఇసుక కొరత లేకుండా చూడాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**అక్టోబర్ 13 (అఖండ భూమి న్యూస్):** ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు టీజీఎండీసీ ఆధ్వర్యంలో నర్సాపూర్ మండలం మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇసుక బజార్ను సోమవారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తానికి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులకు ఉచితంగా ఇసుకను అందించడం జరుగుతుందన్నారు. లబ్ధిదారులు కేవలం నల్గొండ నుంచి వస్తున్న ఇసుకకు ఒక్క మెట్రిక్ టన్నుకు రవాణా చార్జి కింద 1200 చెల్లించి గ్రామ కార్యదర్శి ద్వారా టోకెన్ తీసుకొని వస్తే ఇసుకను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇసుక మాఫియాను తొలగించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని ఆయన తెలిపారు. మెదక్ జిల్లాకు 9వేల పైచిలుకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని ప్రస్తుతం వివిధ దశలలో ఇండ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, తాసిల్దార్ శ్రీనివాస్, టి ఎస్ ఎం డి సి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

## దోమలు వృద్ధి చెందకుండా అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలలో ఈనెల 14వ తేదీ మంగళవారం ప్రత్యేక డ్రైడే నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె హైమావతి అధికారులను ఆదేశించారు







**అక్టోబర్ 13 (అఖండ భూమి న్యూస్):** సోమవారం కలెక్టరేట్లో జిల్లా అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాల ప్రభావంతో దోమలు అధికంగా వృద్ధిచెంది విద్యార్థులపై ప్రభావం చూపకుండా అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలలో పంచాయతీ మరియు మున్సిపల్, వైద్యానికి శాఖ సహకారంతో మంగళవారం డ్రై డే నిర్వహించి నిలవనీటిని పారబోయాలని, ఫాగింగ్ చేయాలని అన్నారు. జిల్లాలోని చాలా పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనంలో సాంబారుకు బదులు పచ్చిపులుసు పెడుతున్నారని, కచ్చితంగా మెనూ ప్రకారం ఆహారం అందించాలని ఆదేశించారు. వరి, మొక్కజొన్న, పత్తి తదితర పంటలు కోతకు వచ్చాయని రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని వసతులను సమకూర్చి కొనుగోలు సరిగా జరిగేలా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని అన్నారు. మండల ప్రత్యేక అధికారులు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. అదేవిధంగా పంటల వారీగా ఫార్మర్స్ రిజిస్ట్రేషన్ కూడా త్వరగా పూర్తిచేయాలని అన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయంలో ఆర్టిఐ వారోత్సవాల నిర్వహించాలని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ వేగం పెంచాలని, నిర్మాణాలు పూర్తయిన సబ్ సెంటర్లు, పీహెచ్సీల ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు గరీమా అగ్రవాల్, అబ్దుల్ హమీద్, డిఆర్ఓ నాగరాజమ్మ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయం సిద్దిపేట జిల్లా వారిచే జారిచేయనైనది.

## కోహెడ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా సందర్శించి రోగులకు అందించే వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.



**అక్టోబర్ 13 (అఖండ భూమి న్యూస్):** కోహెడ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా సందర్శించి రోగులకు అందించే వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మలేరియా డెంగ్యూ కేసులపైన ఆరా తీశారు. అటెండెన్స్ ఓ పి రిజిస్టర్ వెరిఫై చేశారు. అటెండర్ విధులకు రాలేదని కలెక్టర్ ప్రశ్నించగా మెడిసిన్ కోసం సిద్దిపేట లోగల స్టోర్ వెళ్ళాడని తెలిపారు మెడిసిన్ సప్లై పిఎచ్ సి కి అందేలా చర్యలు తీసుకోవాలని డిఎంఅండ్ఎచ్ఓనీ ఫోన్ ద్వారా ఆదేశించారు. అలాగే కావలసిన మెడిసిన్ ఒక నెల ముందే ఇండెంట్ పెట్టాలని మెడికల్ ఆఫీసర్ ను ఆదేశించారు. రోగులతో మాట్లాడుతూ జ్వరం, జలుబు దగ్గు లాంటి వ్యాధులు మన చుట్టూ ఉన్న పరిసరాలు శుబ్రంగా లేక నీటి నిల్వ వలన దోమలు పెరిగి కుట్టడం వలన డెంగ్యూ బారిన గురి అవుతారని ముందు మన పరిసరాలు పరి శుభ్రంగా ఉంచుకుని ఆహారం వేడిగా ఉన్నపుడే తినాలని కాచి చాలార్చిన నీటినే తాగాలని రోగులకు సూచిస్తూ ఆసుపత్రికి వచ్చిన రోగులకు అవగాహన కల్పించాలని మెడికల్ ఆఫీసర్ ను ఆదేశించారు. అనంతరం మండలం లోని శనిగరం గ్రామంలో గల పరిధాన్య కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సెంటర్ లో అన్ని సౌకర్యాలు ఉండేలా చూడాలని సెంటర్ అధికారులకి తెలిపారు. తేమశాతం రాగానే గన్ని బ్యాగులు అందజేయాలని లోడ్ చేసిన వెంటనే లారీ లలో ఎక్కించాలని చూసుకోవాలని సెంటర్ సిబ్బంది కి తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అధికారులు తరుచు పర్యవేక్షణ చెయ్యాలని ఆదేశించారు. జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయం సిద్దిపేట జిల్లా వారిచే జారీ చేయడమైనది.

## జూబ్లీహిల్స్ లో బిఆర్ఎస్ అభ్యర్థి విజయం ఖాయం....



**ఆలేరు అక్టోబర్ 13. (అఖండభూమి న్యూస్):** జూబ్లీహిల్స్ లో జరగనున్న ఉపఎన్నికలో బిఆర్ఎస్ అభ్యర్థి విజయం ద్వారా ప్రజా వ్యతిరేక కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు పెట్టాలని ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ ప్రజలను కోరారు. సోమవారం నాడు జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలోని బోరబండ డివిజన్లో ఆయన ఉమ్మడి నల్లగొండ జిల్లా నాయకులు, ఇంచార్జిలతో కలిసి క్లస్టర్ ఇంచార్జీలు, బూత్ స్థాయి మెంబర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాజీమంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి, గాదరి కిషోర్ కుమార్, పైళ్ళ శేఖర్ రెడ్డి, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, నోముల భగత్ యాదవ్, నాయకులు కోటి రెడ్డి, చింతల వెంకటేశ్వర్ రెడ్డిలతో కలిసి మాట్లాడుతూ గత శాసనసభ ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేక, ప్రజలలో కాంగ్రెస్ ప్రభుత్వం పలచన అయ్యిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించి, బిఆర్ఎస్ అభ్యర్థి విజయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడికి నిరసనగా ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ర్యాలీ.




**హైదరాబాద్ అక్టోబర్ 13. (అఖండభూమి న్యూస్):** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ పై మతోన్మాది, మనువాద న్యాయవాది బూటు విసరడంపై ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో సోమవారం నాడు నిరసన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీకి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ దేశ హత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టుపై దాడి జరగడాన్ని తప్పుపట్టారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, ప్రజాస్వామికవాదులు, తదితరులు పాల్గొన్నారు....

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజావాణి

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**అక్టోబర్ 13 (అఖండ భూమి న్యూస్):** ప్రజల అర్జీలు, వినతులు, సమస్యలు నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కల్పించే కార్యక్రమమే" ప్రజావాణి "అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. ఈ రోజు 58 ప్రజావాణిలో వినతులు స్వీకరించారు. భూ సమస్యల కోసం 24, పెన్షన్ కోసం 10, ఇందిరమ్మ ఇండ్లు కోసం 6, ఇతర 18 మొత్తం 58 వచ్చాయన్నారు. ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు తమ అర్జీలు సమర్పించరూ. ప్రజా సమస్యలకు తక్షణ స్పందన, వేగవంతమైన పరిష్కారం అందించడం ఈ వేదిక యొక్క ప్రధాన లక్ష్యం అని జిల్లా కలెక్టర్ అన్నారు. , అధికారులు ప్రజావాణి ద్వారా అందిన ప్రతి అర్జీపై సమగ్ర పరిశీలన చేసి, తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించరూ. ప్రజల అభ్యర్థనలను గౌరవిస్తూ, పారదర్శకతతో, సమయపాలనతో సేవలందించాలని తెలిపారు. ప్రజావాణి వేదిక ద్వారా ఇప్పటివరకు చాలా సమస్యలు పరిష్కారమయ్యాయనీ ,ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య సమన్వయాన్ని బలపరచడంలో ఈ కార్యక్రమం ముఖ్యపాత్ర పోషిస్తోందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ శ్రీనివాస్ రావు, ట్రైనీ ఆర్ డి ఓ.మొహమ్మద్.అహ్మద్ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బాకీ కార్డులపై ప్రజలు ప్రశ్నించాలి

- 420 హామీలు ఆరు గ్యారెంటీలతో ప్రజలను దగా చేసిన కాంగ్రెస్

- బాకీలు వసూలు చేసే వరకు బిఆర్ఎస్ పోరాటం ఆగదు

- 46వ వార్డులో ఆంగోతు బావ్ సింగ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ బాకీ కార్డులు పంపిణీ చేసిన మాజీ రాజ్యసభ సభ్యులు బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్

**సూర్యాపేట, అక్టోబర్ 13 (అఖండ బూమి న్యూస్):** 420 హామీలు, ఆరు గ్యారెంటీలతో అధికారంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల ప్రజలను నిలువున దగా చేసిందని మాజీ రాజ్యసభ సభ్యులు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీమంత్రి జగదీష్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు బాకీ పడ్డ కాంగ్రెస్ బాకీ కార్డులను సోమవారం పట్టణంలోని 46వ వార్డులో బిఆర్ఎస్ నాయకులు ఆంగోతు బావ్ సింగ్ ఆధ్వర్యంలో ఇంటింటికి పంపిణీ చేసి మాట్లాడారు. 22 నెలల కాంగ్రెస్ పాలన లో ఏ ఒక్క రంగంలో ప్రజలు బాగుపడలేదని అన్నారు. నాడు ముఖ్యమంత్రిగా కేసీఆర్ ప్రజా రంజక పాలనను అందిస్తే నేడు రైతులు, రైతు కూలీలు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల ను హామీల పేరుతో కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగా కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయించాల్సిన బాధ్యత బిఆర్ఎస్ పార్టీ తీసుకున్నదనీ అందులో భాగంగా ప్రజలకు బాకీ పడ్డ కాంగ్రెస్ బాకీ కార్డులను ఇంటింటికి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కార్డుల్లో కొన్ని హామీల బాకీ లు మాత్రమే చేర్చామని ఇంకా ఎన్నో అమలు కానివి ఉన్నాయని అన్నారు. రైతులకు రుణమాఫీ, మహిళలకు నెలకు 2500, విద్యార్థినిలకు స్కూటీలు, వికలాంగులు వృద్ధులకు పెన్షన్లు పెంచుతామని పెంచకుండా బాకి పడ్డారని అన్నారు. దగాకోరు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు ప్రశ్నించాలని కాంగ్రెస్ బాకీలు అమలు చేసే వరకు బిఆర్ఎస్ ప్రజల వెంట ఉంటుందని హామీల అమలుకు పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్టా కిషోర్, మాజీ జెడ్పిటిసి జిడి బిక్షం, బిఆర్ఎస్ నాయకులు బండారు రాజా, ఆంగోతు బావ్ సింగ్, మద్దూరి సుధాకర్, చిట్టిపాక రాములు, మేడే సాగర్, దాసోజు దేవేంద్రాచారి, కృష్ణారెడ్డి, రజిని, అనూష, ఉపేంద్ర తదితరులు ఉన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలి.....

బీసీల నోటి కాడ ముద్దను లాగేసిన బిజెపి....

బీసీ రిజర్వేషన్ల ను తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చకుండా మోసం చేసింది బిజెపి నే....

రాష్ట్ర గవర్నర్, కేంద్ర మంత్రులు సమన్వయంతో పనిచేస్తే గంటలోనే బీసీలకు రిజర్వేషన్ల ఆమోదం....

నేడు జరిగిన బీసీల ఆందోళన ఆరంభం మాత్రమే....

బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర నాయకులు రాయబండి పాండురంగ చారి....






**భువనగిరి అక్టోబర్ 13.(అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం అన్ని వర్గాల ప్రజలు సహకరించి, ముందుకు సాగాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర నాయకులు రాయబండి రంగాచారి పిలుపునిచ్చారు. సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఐ, బీసీ హక్కుల సాధన సమితి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఆందోళన కార్యక్రమానికి బీసీ హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షులు కళ్లెం కృష్ణ అధ్యక్షత వహించగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణ కల్పించాలని గత 20 నెలలుగా బీసీ సమాజం ముక్తకంఠంతో కోరుతుంటే బిజెపి ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదని ఆరోపించారు. బిజెపి నిర్లక్ష్య వైఖరితో రిజర్వేషన్ వ్యతిరేకులు న్యాయస్థానాలను వేదికగా చేసుకొని, బిసి రిజర్వేషన్లకు గండి కొట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. బీసీ రిజర్వేషన్లు ఒక్క శాతం తగ్గిన రాష్ట్రం అగ్నిగుండంగా మారుతుందని హెచ్చరించారు. బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవాలని నాటి నుండి నేటి వరకు బిజెపి చేస్తున్న కుట్రల ద్వారా బీసీ వ్యతిరేక పార్టీ బిజెపి అని నిరూపితం అయ్యిందని అన్నారు. బిజెపి రెండు నాలుకల విధానాల వలన బిసి రిజర్వేషన్లపై తమకున్న వ్యతిరేక భావనతోనే ఢిల్లీలో రాష్ట్రపతి, గల్లీలో గవర్నర్ బీసీ రిజర్వేషన్ల బిల్లుకు ఆమోదం తెలపకుండా తాత్సారం చేస్తున్నారని ఆరోపించారు. బీసీ బిల్లుకు రాష్ట్రపతి, గవర్నర్ లు ఆమోదించకుండ రాష్ట్రపతి భవన్, గవర్నర్ భవన్ లను అదృశ్య శక్తిగా బిజెపి పని చేస్తుందని ఆరోపించారు. బిజెపికి చిత్తశుద్ధి ఉంటే కనీసం గవర్నర్ ను కలిసి బీసీ రిజర్వేషన్ల చట్టానికి ఆమోద ముద్ర వేయించేవారని అన్నారు. బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా బిజెపి పని చేయడం వల్లనే బీసీలకు అన్యాయం జరుగుతుందని తెలిపారు. సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణ లేదని రెడ్డి జాగృతికి చెందిన రిజర్వేషన్ వ్యతిరేకులు న్యాయస్థానాలను వేదికగా చేసుకొని బీసీలను రాజకీయంగా అణిచివేయాలని కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. బీసీ వ్యతిరేకుల కుట్రాలను ఎండగట్టి, బీసీ రిజర్వేషన్లను రక్షించుకుంటామని అన్నారు. నేడు జరుగుతున్న ఉద్యమం ప్రారంభం మాత్రమేనని, రాష్ట్రంలో ఒక్క శాతం తగ్గిన రాష్ట్రాన్ని అగ్నిగుండంగా మారుస్తామని హెచ్చరించారు. బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర సమావేశంలో అక్టోబర్ 15న రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాలలో రాస్తారోకో కార్యక్రమాలు జయప్రదం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. బిసి ఉద్యమ సాధనలో ప్రతి బీసీ బిడ్డ పాల్గొని 42 శాతం రిజర్వేషన్లు సాధించుకునేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు గోదా శ్రీరాములు, జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ, జిల్లా నాయకులు కొల్లూరి రాజయ్య, బండి జంగమ్మ, ఎండి ఇమ్రాన్, చెక్క వెంకటేష్, ఉప్పల ముత్యాలు, ఏశాల అశోక్, పల్లె శేఖర్ రెడ్డి, చిగుర్ల లింగం, పేరబోయిన మహేందర్, మండల కార్యదర్శులు అన్నపు వెంకటేష్, గాదెగానీ మాణిక్యం, కల్లేపల్లి మహేందర్, అన్నమైన వెంకటేష్, మారుపాక వెంకటేష్, గోడల్ల భూషణ్, రేఖల శ్రీనివాస్, కాశపాక దయాకర్, దాసరి లక్ష్మయ్య, జిల్లా సమితి సభ్యులు సోమన సబిత, బబ్బూరి శ్రీధర్, జల్లీ రాములు, గుర్రం రాజమణి, ఆలేటి బాలరాజు, మూల పోశయ్య, నాయకులు పుట్ట రమేష్, సామల శోభన్ బాబు, చింతల మల్లేష్, ఎండి నయీమ్, చొప్పరి సత్తయ్య, గుంటిపల్లి సత్తయ్య, గౌరవంతుల శ్రీనివాస్, అప్పుడు నరసింహ, మడుగుల స్వామి, జహంగీర్, కృష్ణ, ఆరె పుష్ప, తదితరులు పాల్గొన్నారు....

# వర్షాలకు దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులకు తక్షణ చర్యలు ప్రారంభించండి పి ప్రావీణ్య జిల్లా కలెక్టర్.

టెండర్ ప్రక్రియలను వేగవంతం చేయండి

ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, గిరిజన సంక్షేమ శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారులతో కలెక్టర్ సమీక్ష.




**అక్టోబర్ 13 (అఖండ భూమి న్యూస్):** ఇటీవల వర్షాలకు దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులకు తక్షణ చర్యలు చేపట్టాలని, జిల్లాలో రోడ్డు రవాణా సౌకర్యాలు లేని గిరిజన తండాలకు వెంటనే రోడ్డు రవాణా సౌకర్యాలు కల్పించాలని ప్రధాన రోడ్లతో ఆ గిరిజన తండాలు అనుసంధానమయ్యేలా వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య ,ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి లతో కలిసి గిరిజన సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్,ఆర్ అండ్ బి, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ం జిల్లాలో కురిసిన వర్షాల కారణంగా దెబ్బతిన్న రహదారులు, కల్వర్టులు, మట్టి రోడ్లను త్వరితగతిన మరమ్మతు చేసి, రవాణా సౌకర్యాలకు ఇబ్బందులు కలుగ కుండా పునరుద్ధరించాలని కలెక్టర్ సూచించారు. ఎస్టీ%- %ఎస్డిఎఫ్ నిధులు సమర్థవంతంగా వినియోగించి, రహదారి కనెక్టివిటీ కల్పించాలని అన్నారు . గిరిజన సంక్షేమ శాఖ ద్వారా పంచాయతీరాజ్ విభాగం నుండి మంజూరైన రహదారుల పనులకు టెండర్ ప్రక్రియలను వేగంగా పూర్తి చేసి పనులు ప్రారంభించాలని ఆదేశించారు. పాడైపోయిన రోడ్లు ,కల్వర్ట్ లకు ఉపాధి హామీ పథకం కింద ప్రతిపాదనలు తీసుకుని తక్షణమే పనులు ప్రారంభించాలని సూచించారు. గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న రహదారి నిర్మాణ పనులను కూడా సమీక్షించారు. గిరిజన తండాలకు రహదారి కనెక్టివిటీ, అన్ని ప్రధాన తండాలలో రహదారులు అందుబాటులోకి వచ్చేలా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. ఇప్పటివరకు పూర్తయిన పనులు, కొనసాగుతున్న రోడ్ పనులపై వివరాలను అధికారులు సమర్పించారు. ఈ సమీక్షలో పంచాయతీరాజ్ సూపరింటెండింగ్ ఇంజనీర్, ఆర్ అండ్ బి డివిజనల్ ఇంజనీర్, గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ విభాగాధిపతులు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణి లో ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ అండగా ఉంటాము



**సూర్యాపేట, అక్టోబర్ 13,(అఖండ బూమి న్యూస్):** శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కరిస్తూ బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదుల పై వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ కె నరసింహ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం లో ప్రజావాణి సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పిర్యాదు దారులతో మాట్లాడి వారి అర్జిలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పిర్యాదుదారులకు బరోసా కల్పించాలని, ప్రతి అంశాన్ని చట్ట పరిదిలో పరిష్కరించడంలో, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు. అత్యవసర సమయంలో డయల్ 100, పోలీస్ కంట్రోల్ రూం 8712686057 నెంబర్ కు ఫోన్ చేసి పోలీసు సేవలు పొందాలని అన్నారు.

## వలిగొండ మండలంలో భారీ వర్షం...





**వలిగొండ అక్టోబర్ 13 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం లో సోమవారం రోజున వివిధ గ్రామాలలో భారీ వర్షం పడటంతో ఆరూర్ లో పంట పొలాలు నీట మునిగాయి, ఆరబోసిన ధాన్యం చల్లాచెదురుగా కొట్టుకపోవడం తో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు, అరూర్ వేములకొండ వెంకటాపురం గుర్నాథ్ పల్లి నర్సాయిగూడెం వెలువర్తి గ్రామాల రోడ్లు జలమయంగా మారాయి ఆయా గ్రామా ప్రజలు ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు

## నిర్దేశిత వైద్య సేవలు ప్రజలకు సకాలంలో అందించాలి కలెక్టర్

కొల్చారం రంగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ



**అక్టోబర్ 13 (అఖండ భూమి న్యూస్):** కలెక్టర్ రాహుల్ రాజ్ నిర్దేశిత వైద్య సేవలు సకాలంలో ప్రజలకు అందించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ వైద్యాధికారులను ఆదేశించారు. కొల్చారం మండలం రంగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆదివారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపి రిజిస్టర్, సిబ్బంది హాజర పట్టిక , మందుల స్టాక్ రిజిస్టర్ ఆసుపత్రి పరిసరాలు పరిశీలించి వైద్యాధికారులు సిబ్బందికి పలు సూచనలు చేశారు. సీజనల్ వ్యాధుల కేసులు, వాటికి సంబంధించిన మందులు అన్ని అందుబాటులో ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. దవాఖానలో ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా. సీజనల్ వ్యాధుల నియంత్రణ, పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్ లో అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలి సాధారణ ప్రసవాలను ప్రోత్సహించేలా అవసరమైన చర్యలు చేపట్టారన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎల్లవేళలా వైద్యులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజారోగ్య పరిరక్షణకు విశేష కృషి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## సమాచార హక్కు చట్టంలో పారదర్శకత, జవాబుదారీతనం ఆవశ్యకం ౦ పి .ప్రావీణ్య ,జిల్లా కలెక్టర్

కలెక్టరేట్ లో సమాచార హక్కు చట్టం వారోత్సవాల సందర్భంగా అవగాహన సదస్సు.






**అక్టోబర్ 13 (అఖండ భూమి న్యూస్):** సమాచార హక్కు చట్టం వారోత్సవాలలో భాగంగా ౦- జిల్లా కలెక్టరేట్ సమావేశమందిరంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, అప్పిలేట్ అధికారులు, ప్రజా సమాచార, సహాయ ప్రజా సమాచార అధికారులతో సమాచార హక్కు చట్టం - 2005పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడారు ... ప్రతి సమాచార హక్కు చట్టంలో పారదర్శకత, జవాబుదారీతనం ఆవశ్యకమని, సమాచార హక్కు చట్టం నిర్వహణలో పారదర్శకత ప్రామాణికమని, అభ్యర్థులు దరఖాస్తు ద్వారా కోరిన సమాచారాన్ని చట్టం నిబంధనలకు లోబడి అధికారులు వ్యవహరించాలని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలలో సమాచార హక్కు చట్టం, అప్పిలేట్ అధికారులు, ప్రజా సమాచార, సహాయ ప్రజా సమాచార అధికారుల వివరాలతో బోర్డులు తప్పనిసరిగా ఏర్పాటుచేయాలని అన్నారు. ఈ చట్టం అమలు ద్వారా పని సామర్థ్యం పెరుగుతుందని, దరఖాస్తుదారుడు కోరిన సమాచారాన్ని నిబంధనలకు లోబడి నిర్ణీత గడువులోగా తప్పనిసరిగా అందించాలని తెలిపారు. ఈ చట్టంలో పొందుపర్చిన మినహాయింపులు తప్ప మిగతా అన్ని విషయాల్లో ప్రజలు కోరిన సమాచారాన్ని చట్టం ప్రకారం అందించాలి. సమాచార హక్కు చట్టం 2005 ద్వారా సామాన్య ప్రజలకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో సమాచారం తెలుసుకునే వెసులుబాటు కలిగిందన్నారు. ఈ చట్టం కింద వచ్చినా ఈ చట్టం కింద వచ్చిన దరఖాస్తులను నిర్మిత గడువు లోగా సమాచారం అర్జీదారులకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్ ,మాధురి ,నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి ,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి ప్రజావాణి 38 దరఖాస్తులు



**అక్టోబర్ 13 (అఖండ భూమి న్యూస్):** జిల్లాలో ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సూచించారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 38 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్,మాధురి , నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ప్రతి అర్జీ పై తక్షణ చర్యలు తీసుకుని సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు . అలాగే ప్రజల ప్రధాన సమస్యలపై పూర్తి దృష్టి సారించాలని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అఖండ భూమి

మంగళవారం 14-10-2025

## మత్తుకు బానిసై జీవితాలు నాశనం చేసుకోవద్దు

కొయ్యూరు సీఐ శ్రీనివాసరావు






**కొయ్యూరు అల్లూరు జిల్లా అక్టోబర్ 13 (అఖండ భూమి న్యూస్):** యువత మత్తు మాదకద్రవ్యాలకు బానిసై బంగారు జీవితాన్ని నాశనం చేసుకోవద్దని కొయ్యూరు సీఐ శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. కొయ్యూరు ఏపీ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాల -2 లో చింతపల్లి ఈగల్ టీం ఆధ్వర్యంలో "డ్రగ్స్ వద్దు బ్రో" అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీఐ శ్రీనివాసరావు, ఈగల్ టీం ఎస్సై ఎస్ నారాయణరావు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే క్రమశిక్షణతో మెలగాలని సూచించారు. విద్యార్థులు చదువుపైనే దృష్టి సారించాలని చెడు వ్యసనాలకు చెడు అలవాట్లకు బానిస కారాదన్నారు. దేశ పురోభివృద్ధికి పాటుపడాల్సిన యువత విద్యార్థులు గంజాయి డ్రగ్స్ మహమ్మారికి బానిసై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. ఎన్డిపిఎస్ చట్టాల గురించి వివరించారు. గంజాయి సాగు చేసిన రవాణా చేసినా అటువంటి వారికి సహకరించిన ఎన్డీపీఎస్ చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి శిక్షించడం జరుగుతుందన్నారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం ఈగల్ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలు ఆపరేషన్ సేఫ్ క్యాంపస్, ఆపరేషన్ గరుడ, ఆపరేషన్ ఈగల్ యొక్క ముఖ్య ఉద్దేశాలు తెలియజేశారు. డ్రగ్స్ రహిత సమాజానికి పోలీసులకు ప్రజలంతా సహకరించాలని కోరారు. గంజాయి మాదకద్రవ్యాలకు సంబంధించి ఎటువంటి సమాచారం ఉన్న 1972 టోల్ ఫ్రీ నెంబర్ లేదా 8977781972 వాట్సాప్ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని కోరారు. అనంతరం విద్యార్థులచే డ్రగ్స్ ప్రతిజ్ఞ చేయించి, డ్రగ్స్ వద్దు బ్రో నినాదం చేయించారు. ఈ కార్యక్రమంలో మంప ఎస్ఐ శంకర్రావు స్థానిక హెచ్ఎం సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ మానవ హక్కుల కమిషన్ చైర్మన్ వి రామ సుబ్రహ్మణియన్ ను కలసిన కలిసిన వైసిపి బృందం



**కొయ్యూరు అల్లూరు జిల్లా అక్టోబర్ 13 (అఖండ భూమి న్యూస్):** పార్వతిపురం మన్యం జిల్లా కురుపాం నియోజవర్గంలో గురుకుల పాఠశాలలో గిరిజన విద్యార్థులకు జరిగిన కలుషిత సంఘటనపై జాతీయ మానవ హక్కుల కమిషన్ చైర్మన్ రిటైర్డ్ జస్టిస్ వి రామ సుబ్రహ్మణియన్ ను అరకు మాజీ పార్లమెంటు సభ్యురాలు గొట్టేటి మాధవి వైసిపి నాయకులు బృందంతో మర్యాదపూర్వకంగా కలిశారు. కురుపాం గురుకుల కళాశాలలో జరిగిన విద్యార్థుల కలుషిత నీటి సంఘటనపై కోలం కోసం వివరించారు ఈ కార్యక్రమంలో అరకు ఎంపీ డాక్టర్ తనుజారాణి తిరుపతి ఎంపీ మద్దెల గురుమూర్తి అరకు ఎమ్మెల్యే వేగం మధ్య లింగం ఉమ్మడి విశాఖపట్నం జిల్లా జడ్పీ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర మాజీ డిప్యూటీ సీఎంలు రాజన్న దొర పుష్పవాణి పాడేరు మాజీ ఎమ్మెల్యే కే భాగ్యలక్ష్మి జిసిసి మాజీ చైర్పర్సన్ స్వాతిరాణి పార్వతిపురం మన్యం జిల్లా వైసీపీ పార్టీ అధ్యక్షుల శత్రు చర్ల పరి క్షిత్ రాజు తదితరులు పాల్గొన్నారు

## ఇన్‌సర్వీస్ కోటా పెంపునకు మద్దతుగా నల్ల బ్యాడ్జీలతో విధుల్లో గోకవరం జి.కొత్తపల్లి పిహెచ్‌సి సిబ్బంది ు సేవతోనే సంఘీభావం



**గోకవరం, అక్టోబర్ 13 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం, జి.కొత్తపల్లి ఇన్‌సర్వీస్ కోటా పెంపు కోసం రాష్ట్రవ్యాప్తంగా పిహెచ్‌సి వైద్యులు చేస్తున్న ఆందోళనకు సంఘీభావంగా గోకవరం మండలం జి.కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పిహెచ్‌సి) సిబ్బంది నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరయ్యారు. వైద్యులు తమ న్యాయమైన డిమాండ్లకు ప్రభుత్వ స్పందన కోరుతూ, సేవలను నిలిపివేయకుండా ప్రతీకాత్మక నిరసనగా నల్ల బ్యాడ్జీలు ధరించి విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా పిహెచ్‌సిలో నిర్వహించిన ఆషా డే కార్యక్రమాన్ని డాక్టర్ విఘ్నేశ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సిబ్బంది అందరూ సి.పి.ఆర్ అవేర్‌నెస్ వీక్ ప్రారంభోత్సవంలో పాల్గొని, ప్రాణాలను రక్షించే విధానాలపై ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ రాజేశ్వరి, ఎమ్.ఎల్.హెచ్.పీలు, ఏ.ఎన్.ఎమ్‌లు, హెల్త్ అసిస్టెంట్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. నల్ల బ్యాడ్జీలు ధరించి, రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తున్న పిహెచ్‌సి వైద్యులకు తమ మద్దతు ప్రకటించారు. సేవలతో పాటు పోరాటానికి ఏకమై ఉన్న ఆరోగ్య సిబ్బంది ు "రోగులకు సేవ అడ్డుకాలేదు, కానీ వైద్యుల న్యాయమైన హక్కులకు మేము అండగా ఉన్నాం" అని పేర్కొన్నారు.

## మా కుటుంబ సభ్యులను ఉల్లాస పరిచేందుకే ఈ క్రికెట్ టోర్నమెంట్

- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్
- ఉల్లాసంగా రాజమండ్రి సిటీ తెలుగుదేశం పార్టీ క్రికెట్ టోర్నమెంట్
- క్రీడాకారుల్లో ఉత్సాహం ఉరకలు...
- అభిమానుల కేరింతల మధ్య బ్యాట్ పట్టిన ఎమ్మెల్యే వాసు




**రాజమహేంద్రవరం అక్టోబర్ 13 (అఖండ భూమి న్యూస్):** తమ కుటుంబ సభ్యులైన తెలుగుదేశం పార్టీ నాయకులు, యువకులను ఉత్సాహ పరిచేందుకే తాము క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నామని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. క్రికెట్ అభిమానులు, స్థానిక నాయకులు, కార్యకర్తల కేరింతల మధ్య ఆయన బ్యాట్ పట్టి బంతిని బాది, క్రీడాకారులకు ఆల్ ది బెస్ట్ చెప్పారు. సుమారు 10 రోజుల పాటు పేపరు మిల్లు సమీపంలోని లూథరగిరి మైదానంలో జరగనున్న రాజమండ్రి సిటీ తెలుగుదేశం పార్టీ క్రికెట్ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. జట్ల ఎంపిక, మ్యాచ్‌ల డ్రా అనంతరం ఆయన మాట్లాడారు. పార్టీ కోసం పని చేస్తూ, ప్రజా క్షేత్రంలో ఉంటూ ఒత్తిడికి గురయ్యే తమ పార్టీ నాయకులను ఉత్సాహ పరచడం కోసం, వారిలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు ఈ టోర్నమెంట్‌ను నిర్వహిచడం జరుగుతోందన్నారు. క్రీడలు సమాజ అభివృద్ధిలో, ఆరోగ్య సంరక్షణలో, యువతకి స్ఫూర్తి కల్పించడంలో ప్రధాన పాత్ర పోషిస్తాయన్నారు. క్రీడల ద్వారా నాయకత్వ లక్షణాలు, సామాజిక విలువలు, సహనం, జీవన నైపుణ్యాలు అలవడతాయన్నారు. ప్రతి ఒక్కరూ క్రీడల్లో ప్రవేశించి తన ఆరోగ్యం, నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం కూడా క్రీడాకారులకు ప్రోత్సాహం కల్పించేందుకు ఎన్నో చర్యలు తీసుకుంటోందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరులో అత్తా కోడళ్ళ ఆత్మీయ సమ్మేళనం....



**ఆత్మకూర్ ఎం అక్టోబర్ 13. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా మండల కేంద్రంలోని కోరే వారి అత్తా కోడళ్ళ ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. దూర ప్రాంతాలకు చెందిన బంధువులందరినీ ఒకే చోట చేర్చి, కుటుంబ బంధాలను కోరే వారు బలోపేతం చేశారు. ఈ సందర్భంగా పాత తరానికి చెందిన అత్తలు తమ అనుభవాలను, కష్ట సుఖాలను కొత్త తరానికి చెందిన కోడళ్ళకు వివరించారు. అత్త కోడళ్ళ ఆత్మీయ సమ్మేళనం పేరుతో దూర ప్రాంతాలకు చెందిన వారందరూ ఒకే చోట చేరి, సంతోషంగా గడపడం ఆనందంగా ఉందని ఈ సందర్భంగా చెప్పారు..

## బస్సుల కోసం ప్రధాన రోడ్డుపై కేటాయించిన విద్యార్థులు అంబాజీపేట ప్రధాన రోడ్డుపై విద్యార్థుల రస్తారోకో

బస్సుల కోసం రోడ్ ఎక్కిన విద్యార్థులు

అంబాజీపేట ప్రధాన రోడ్డుపై విద్యార్థుల రస్తారోకో దిశ,



**చిన్నశంకరంపేట అక్టోబర్ 13 (అఖండ భూమి న్యూస్):** సమయానికి బస్సులు రాకపోవడంతో విద్యార్థులు పాఠశాలకు వెళ్లలేకపోతున్నామని నిరసిస్తూ విద్యార్థులు చేగుంట-మెదక్ అంబాజీపేట ప్రధాన రహదారిపై రాస్తారోకో చేపట్టారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విద్యార్థులను సముదాయించారు. దీంతో విద్యార్థులు మాట్లాడుతూ పాఠశాలకు కళాశాలకు వెళ్లాలంటే బస్సులు సమయానికి రావడం లేదు. సాయంత్రం పూట రాత్రి అవుతుందని పాఠశాలకు వెళ్లి ఎలా చదువుకోవాలని ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్సై నారాయణఖేడ్ మెదక్ డిపో మేనేజర్ కు ఫోన్లో మాట్లాడారు. దీంతో విద్యార్థులు శాంతించారు

## విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయలుదే

వైసీపీ అధికార ప్రతినిధి సుంకర రాంబాబు





**శంకవరం అక్టోబర్ 13 (అఖండ భూమి న్యూస్):** విద్యార్థులు భవిష్యత్తు,వారిని తీర్చి బాధ్యత ఉపాధ్యాయులే తీసుకోవాలని జిల్లా వైసీపీ అధికార ప్రతినిధి సుంకర రాంబాబు అన్నారు. ఏలేశ్వరం లో జడ్పీ ఉన్నత పాఠశాలలో నూతనంగా నియమితులైన ఉపాధ్యాయులను రాంబాబు అభినందించారు. రాంబాబు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే అని అన్నారు. నూతనంగా నియమితులైన 17 మంది ఉపాధ్యాయులను అభినందిస్తూ పాఠశాలలో విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని రాంబాబు తెలిపారు. ఈ పాఠశాలలో నా భార్య, నేను, నా కుమార్తెలు చదువుకున్నామని ఈ పాఠశాలలో చదువుకున్న వారు చాలామంది ఉన్నత శిఖరాలకు చేరుకున్నారన్నారు. తన చదువుకున్న పాఠశాలకు విద్యార్థులకు అవసరాలకు ఉపయోగపడే సౌండ్ సిస్టం కొనుగోలుకు 25 వేల రూపాయలు చెక్కును రాంబాబు అందజేశారు. రాంబాబును తోటి ఉపాధ్యాయులు అభినందించారు.

## ఎస్ తేమ్-5 క్లీన్ అండ్ గ్రీన్

ఎంపీడీవో షేక్ మెహబూబ్ సుభాని



**చెరుకుపల్లి అక్టోబర్ 13 (అఖండ భూమి న్యూస్):** మండల పరిషత్ కార్యాలయంలో నేడు నిర్వహిస్తున్న ఎల్ ఎస్ డి జి ఎస్ తేమ్-5 క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో విధిగా పాల్గొనాలని ఎంపీడీవో షేక్ మెహబూబ్ సుభాని సోమవారం తెలిపారు. ఉదయం 10 గంటలకు శిక్షణ కార్యక్రమం ప్రారంభమవుతుందని ఈ శిక్షణ కార్యక్రమంలో మండలంలోని గ్రామపంచాయతీ సర్పంచులు, ఉప సర్పంచ్లు, పంచాయతీ కార్యదర్శులు తప్పనిసరిగా హాజరు కావాలని ఎంపీడీవో తెలిపారు. ఉదయం 10 గంటలనుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ శిక్షణ కార్యక్రమం ఉంటుందని ఎంపీడీవో తెలిపారు.

## బస్సులను ఆర్‌టీసీ బస్టాండ్‌లోకి అనుమతించాలంటూ నిరాహార దీక్ష మూడో రోజు కొనసాగింపు

మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి చీకురుమెల్లి రవికుమార్ కు బిఎస్పీ నాయకుల సంఘీభావం




**ముమ్మిడివరం, అక్టోబర్ 13 (అఖండ భూమి న్యూస్):** డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం ఆర్‌టీసీ బస్టాండ్‌లోకి బస్సులను అనుమతించాలన్న డిమాండ్‌తో మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి చీకురుమెల్లి రవికుమార్ చేపట్టిన నిరాహార దీక్ష మూడవ రోజుకు చేరుకుంది. ప్రజా సమస్య పరిష్కారానికి అధికార యంత్రాంగం స్పందించాలంటూ ఆయన ముమ్మిడివరం యం.ఆర్.ఓ. కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన జేఏసీ షెడ్ వద్ద దీక్షను కొనసాగిస్తున్నారు.

దీక్ష ప్రాంగణానికి ఈ రోజు బహుజన సమాజ్ పార్టీ (డి.ఎస్.పి) నాయకులు పెద్ద ఎత్తున విచ్చేశారు. సంఘీభావం తెలిపిన వ్యక్తులు

1. వాకపల్లి భీమారావ్, బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఇన్‌చార్జ్ మరియు ముమ్మిడివరం నియోజకవర్గ ఇన్‌చార్జ్,
2. బదుగు భీమేశ్వరరావు, బీఎస్పీ ముమ్మిడివరం నియోజకవర్గ అధ్యక్షుడు,
3. దాసరి శ్రీనివాస్, బీఎస్పీ నియోజకవర్గ ట్రెజరర్,
4. పందిరి శ్రీనివాస్, బీఎస్పీ ముమ్మిడివరం నగర పంచాయతీ కన్వీనర్ ు

దీక్షా స్థలాన్ని సందర్శించి చీకురుమెల్లి రవికుమార్‌కు సంఘీభావం తెలిపారు. వారు మాట్లాడుతూ, "ప్రజా రవాణా సౌకర్యం అందరికీ అందుబాటులో ఉండాలి. బస్సులను ఆర్‌టీసీ బస్టాండ్‌లోకి అనుమతించకపోవడం ప్రజలతోపాటు చిన్న వ్యాపారులకు కూడా నష్టం కలిగిస్తోంది. ప్రభుత్వం వెంటనే స్పందించి బస్సుల ప్రవేశాన్ని అనుమతించాలి" అని డిమాండ్ చేశారు. దీక్షా ప్రాంగణంలో స్థానిక ప్రజలు, యువత, మాలమహానాడు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నినాదాలు చేశారు. అధికార యంత్రాంగం సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## అంధకారంలో జి.మాడుగుల పాత రెవెన్యూ కాలనీ.



**జి.మాడుగుల, అక్టోబర్ 13 (అఖండ భూమి న్యూస్):** మండలంలో విద్యుత్ వెలుగులు ఉన్నా పాత రెవిన్యూ కాలనీ లో మాత్రం వీధి దీపాలు వెలుగులోకి రావడం లేదు. సోమవారం రాత్రి ఎక్కడ వెలుగులు లేక ఇక్కడ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇంటి ముందర ఉండే వీధి లైట్లు వెలుగులు సుమారు సంవత్సరం నుండి వెలగక పోవడంతో ఇక్కడ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఇప్పటి నుండి ఇనా ఈ ప్రాంతంలో వెలుగులు విరజిమ్మలని ఈ ప్రాంతవాసులు కోరుతున్నారు

## వెల్దుర్తి పట్టణంలో డెంగ్యూ విష జ్వరాలు..

పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడంతోనే రోగాల బారిన..

ఫాగింగ్ లేకపోవడంతో వైరల్ జ్వరాల విజృంభణ...

మేజర్ గ్రామపంచాయతీ అధికారుల నిర్లక్ష్యంపై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తాం.. మండల ప్రజలు





**వెల్దుర్తి, అక్టోబర్ 13 (అఖండ భూమి న్యూస్):** వెల్దుర్తి మండల పరిధిలో డెంగ్యూ, మలేరియా, వైరల్ ఫీవర్లు వేగంగా వ్యాపిస్తున్నాయి. ప్రజా ఆరోగ్యం ప్రమాదంలో పడుతున్నా మండల అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. 15వ వార్డుకు చెందిన గిద్దయ్య గురుకుల పాఠశాల విద్యార్థిని అమల, నరసాపురం గ్రామానికి చెందిన మహబూబ్ బీ, సిద్దు నగర్‌కు చెందిన రేణుక, చెరుకులపాడు గ్రామానికి చెందిన సువర్ణ ప్రభుత్వ వైద్యశాలలో డెంగ్యూ, వైరల్ ఫీవర్లతో చికిత్స పొందుతున్నారు. అదేవిధంగా రత్నపల్లె గ్రామానికి చెందిన సుమిత్ర, ఎల్‌పట్టాల గ్రామానికి చెందిన 10 ఏళ్ల బాలుడు ఈశ్వర్ వెల్దుర్తి సిహెచ్‌సీ వైద్యశాలలో చేరి చికిత్స పొందుతున్నారు.

**పంచాయతీ అధికారులపై ప్రజలు ఆవేదన...**

"పాలకులు, స్థానిక పంచాయతీ అధికారులు ఫాగింగ్, బ్లీచింగ్ పౌడర్ వంటి ముందస్తు చర్యలు తీసుకోకపోవడంతో జ్వరాలు గ్రామాలన్నీ చుట్టుముట్టాయి. చిన్న పిల్లల నుండి పెద్దల వరకు బాధపడుతున్నారు" అని పేర్కొన్నారు.

**జిల్లా కలెక్టర్ దృష్టికి చర్యలు తీసుకోవాలి..**

ప్రజల ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకున్న జిల్లా కలెక్టర్ వెంటనే హెల్త్, పంచాయతీ, మరియు మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులను వెల్దుర్తి మండలంలో ప్రత్యేక పర్యవేక్షణకు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. ప్రతీ గ్రామంలో ఫాగింగ్ నిర్వహణ, మలిన నీటి తొలగింపు, బ్లీచింగ్ పౌడర్ చల్లడం వంటి చర్యలను తక్షణమే ప్రారంభించకపోవడంతో డెంగ్యూ నియంత్రణలో అలసత్వం కనబరిచిన మండల అధికారులు, మేజర్ గ్రామపంచాయతీ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. మండలాధికారులపై జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని స్థానికులు తెలుపుతున్నారు.

ప్రజల విజ్ఞప్తి...

వెల్దుర్తి పరిసర గ్రామాల్లో జ్వరాల ఉధృతి తగ్గకపోవడంతో ప్రజలు జిల్లా అధికారులను కోరుతూ ... "మా పిల్లల ప్రాణాలు రక్షించండి, వైద్య సిబ్బందిని పెంచండి, ప్రతి కాలనీ, గ్రామంలో ఫాగింగ్ తక్షణం చేపట్టండి" అని విజ్ఞప్తి చేస్తున్నారు.

## శ్రీశైలం దేవస్థానంలోసాంస్కృతిక కార్యక్రమాలు



**శ్రీశైలం అక్టోబర్ 13 (అఖండ భూమి న్యూస్):** దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా శ్రీదత్తకూచిపూడి నృత్యకళాక్షేత్రం, హైదరాబాద్ వారిచే సంప్రదాయనృత్యప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్యకార్యక్రమం ఏర్పాటు చేయబడింది.ఈ కార్యక్రమములో మహాగణపతిం, తాండవనృత్యం, జతిస్వరం, హర హర శంభో, శివశివశంకరా, శంభో శంకరా, అయిగిరినందిని, లింగాష్టకం, శివోహం తదితర గీతాలకు ప్రణిక, పల్లవి, మన్విత, రాగ, ప్రశస్వి, తనూశ్రీ, కీర్తిక తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. కార్యనిర్వహణాధికారి ఉత్తర్వుల మేరకు శ్రీశైలదేవస్థానం వారి ద్వారా జారీ.

## డాక్టరేట్ ప్రదానం ...

ఎస్వీయూ ఆంత్రోపాలజీ విభాగానికి గౌరవం..



**కర్నూలు ప్రత్యేక ప్రతినిధి అక్టోబర్ 13 (అఖండ భూమి న్యూస్):** ఎస్వీయూ (శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం తిరుపతి) ఆంత్రోపాలజీ విభాగానికి చెందిన పరిశోధకుడు నాయకంటి రాంబాబు డాక్టరేట్ (పిహెచ్డి) పట్టా అందుకున్నారు.అనే అంశంపై ప్రొఫెసర్ చంద్రశేఖర్ రెడ్డి పర్యవేక్షణలో రాంబాబు తన పరిశోధన పూర్తి చేశారు. ఈ పరిశోధనలో కర్నూలు జిల్లా వెల్దుర్తి పట్టణానికి చెందిన నాయకంటి నాగమద్దమ్మ, నాయకంటి వెంకటేశ్వర్లు హరిజన గిరిజన నిమనజాతుల సామాజిక వర్గంలో ఆరోగ్య స్థితిగతులపై విశ్లేషణాత్మక అధ్యయనం చేయడం విశేషం. గిరిజనుల జీవన విధానం, ఆరోగ్యపు అలవాట్లు, ప్రభుత్వ వైద్య సేవల వినియోగం వంటి అంశాలను లోతుగా పరిశీలించి సమగ్రమైన నివేదికను సమర్పించారు. విద్యారంగంలో రాంబాబు సాధించిన ఈ డాక్టరేట్ పట్టా ఎస్వీయూ ఆంత్రోపాలజీ విభాగానికి ప్రతిష్ఠతను తెచ్చింది. విద్యా ప్రగతిలో కొత్త దిశగా అడుగులు వేస్తున్న ఈ సాధన విద్యార్థులకు స్ఫూర్తిదాయకం అవుతోంది. విశ్వవిద్యాలయ వర్గాలు, సహచర అధ్యాపకులు, స్నేహితులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో నిన్న జాతులకు ఆరోగ్యాభివృద్ధి రంగంలో రాంబాబు పరిశోధనలు మరింత విలువైన మార్గదర్శకంగా నిలుస్తాయని విద్యావర్గాలు అభిప్రాయపడ్డాయి. డాక్టరేట్ సాధన విద్యార్థులకు ఆదర్శం నాయకంటి రాంబాబు వంటి యువ పరిశోధకులు సామాజిక సమస్యలపై శాస్త్రీయ దృష్టితో పరిశోధన చేయడం విద్యారంగానికి గర్వకారణం. ఇలాంటి విజయాలు ఇతర విద్యార్థుల్లో పరిశోధనపై ఆసక్తి పెంపొందించేలా ఉన్నాయి.

## గ్యాస్ లీకేజీ వలన చికిత్స పొందుతున్న అనిల్ కు మెరుగైన వైద్యం అందించాలి... సిపిఐ




**వెల్దుర్తి అక్టోబర్ 13 (అఖండ భూమి న్యూస్):** వెల్దుర్తి సిపిఐ కార్యాలయంలో సిపిఐ వెల్దుర్తి మండల కార్యదర్శి టి. కృష్ణ. మాట్లాడుతూ గ్యాస్ లీకేజీ వల్ల మృతి చెందిన నాగరాజు సువర్ణ చరణ్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్కరికి 20 లక్షలు ఎక్స్రేషన్ కల్పించాలని ఆ కుటుంబానికి గవర్నమెంట్ జాబ్ నియమించాలని వారి డిమాండ్ చేశారు గ్యాస్ సిలిండర్ లీక్ అయిన అగ్ని ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం చెందిన ఘటన కర్నూలు జిల్లా వెల్దుర్తి మండల పరిధిలోని ఎస్. బోయినిపల్లె గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన బండ నాగరాజు, బండ సువర్ణ బండ చరణ్, గత వారం రోజుల క్రితం అర్ధరాత్రి ఆదివారం సిలిండర్ పేలి ముగ్గురు దుర్మరణం చెందారు అందులో ఒకరు కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. బండ సువర్ణ గర్భిణీగా ఉండడంతో కడుపు లో శిశువు కడుపు లోనే కన్నుమూయడం తో మొత్తం మూడు ప్రాణాలు గ్యాస్ సిలిండర్ లీక్ అయిన ఘటనలో గాలిలో కలిసిపోయాయి.కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలం లో ఈ ఘటన కలకలం రేపుతుంది రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే వీరిని ఆదుకోవాలని చికిత్స పొందుతున్న బాలుడ్ని హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్లో చికిత్స చేయించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం ఇంతవరకు గ్యాస్ సిలిండర్ పేలి వారం రోజులైనా కూడా ఏజెన్సీకి సంబంధించిన వారు కుటుంబాన్ని పరామర్శించకపోవడం గమనించదగ్గ విషయం, తక్షణమే ఇండియన్ గ్యాస్ కంపెనీ ఏజెన్సీ వాళ్లు బాలుని హైదరాబాదులో నిమ్స్ హాస్పిటల్లో మెరుగైన వైద్యం అందించాలని లేదంటే పెద్ద ఎత్తున గ్యాస్ ఏజెన్సీ ముందు ధర్నా చేస్తామని వారు హెచ్చరించారు కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి కోకిల రాజు పట్టణ కార్యదర్శి గిరి సహాయ కార్యదర్శి చిన్నమాదులు. మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## శాలివాహనులు ఆర్థికోన్నతికి సహకరిస్తా.

రాష్ట్ర శాలివాహన ఫెడరేషన్ చైర్మన్ ఈశ్వర్



**శంఖవరం అక్టోబర్ 13 (అఖండ భూమి న్యూస్):** శాలివాహనుల సామాజిక వృత్తిని కొనసాగిస్తూ, ఆర్థికోన్నతి సాధించేందుకు శాలివాహన ఫెడరేషన్ ప్రోత్సాహాన్ని అందిస్తూ సహకరిస్తుందని రాష్ట్ర శాలివాహన ఫెడరేషన్ చైర్మన్ పేరేపి ఈశ్వర్ అన్నారు. రాష్ట్ర పర్యటనలో భాగంగా ఈశ్వర్ మండల కేంద్రం శంఖవరం చేరుకుని శాలివాహన సంఘం ప్రతినిధులు, సభ్యులతో సమావేశమయ్యారు. ఈ సంధర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ శాలివాహనుల సామాజిక వృత్తికి గతం కంటే నేటి పరిస్థితుల్లో ఆదరణ పెరుగుతుందని, శాలివాహన వృత్తిని కొనసాగించేవారిని ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం ప్రోత్సాహిస్తుందన్నారు. కుండల తయారీకి ఉచితంగా మట్టిని సరఫరా చేసేందుకు ప్రభుత్వం జిఓను విడుదల చేసే విధంగా తనవంతు కృషి చేస్తానన్నారు. వృత్తిదారులందరికీ గుర్తింపు కార్డు, 50ఏళ్ళు దాటిన వారందరికీ ఫింఛన్, గ్రామ శివారులో కుండల తయారీకు స్థలం కేటాయింపు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టిలో ఉంచగా, ఆయన సానుకూలంగా స్పందించినట్లు పేర్కొన్నారు. శాలివాహన ఫెడరేషన్ డైరెక్టర్ భీమా బత్తుల సత్యనారాయణ మాట్లాడుతూ, శాలివాహనుల సామాజిక వృత్తికి గతం కంటే నేటి పరిస్థితుల్లో ఆదరణ పెరుగుతుందని అన్నారు,అనంతరం శంఖవరం మండలం శాలివాహనులంతా చైర్మన్ ఈశ్వర్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో శాలివాహన ఫెడరేషన్ డైరెక్టర్, టిడిపి సీనియర్ నేత భీమాబత్తుల సత్యనారాయణ, కొత్తూరు బాబురావు, ఉబ్బిశెట్టి నారాయణరావు. టిల్లపూడి బాలాజీ, శంఖవరం శాలివాహన సంక్షేమ సంఘం ప్రతినిధులు పొట్నూరి నాగేశ్వరరావు, నక్కా శ్రీనివాసరావు, వెంకన్న, శ్రీకాకోళపు రమణ, భూషణం, దాలిపర్తి చిన్నా,సతీష్, నక్కా వీర్రాజు, సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు,

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559